Vol. No. IV
Book No. 5

6th September, 1985
(Friday)
15 Bhadra, 1907 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| 1. | Oral Answers to Questions ... | 347 |
| 2. | Short Notice Question and Answer ... | 391 |
| 3. | Written Answers to Questions ... | 395 |
| 4. | Notice of Question of Privilege against Dr. Y.S. Rajasekhara Reddy, M.L.A ... | 408 |
| 5. | Business of the House ... | 434 |
| 6. | Matter Under Rule 329 re : Alleged Rape of 18 year old girl by Police Constable at Wattepally under Shamsheergunj Police Station, Hyderabad. ... | 435 |
| 7. | Non-Official Resolution re : Rejection of the proposals of the State Government for setting up Heavy Industries such as Railway Coach Factory, Ordinance Factory, Atomic Power Plant etc. ... | 448 |

Printed at Keerthi Art Printers, Himayath Nagar, Hyderabad-500 029
by the Director of Printing, Government of Andhra Pradesh

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker | : | Sri G. Narayana Rao |
| Deputy Speaker | . | Sri A.V. Suryanarayana Raju |
| Panel of Chairmen | 1. | Smt. Y. Sita Devi |
| | 2. | Sri M. Rajaiah |
| | 3. | Sri H. B. Narse Goud |
| | 4. | Sri K. Yerram Naidu |
| | 5. | Sri D. Sripada Rao |
| | 6. | Sri C. Narsi Reddy |
| Secretary | : | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretaries | 1. | Sri A.V.G. Krishna Murthy |
| | 2. | Sri C. Venkatesam |
| Assistant Secretaries : | 1. | Sri P. Bashaiah |
| | 2. | Sri N. Pattabhirama Rao |
| | 3. | Sri P. Satyanarayana Sastry |
| | 4. | Sri P.V.K.L.N.V. Raghava Sarma |
| | 5. | Sri V.V. Subrahmanyam |
| | 6. | Sri K.R. Gopal |
| | 7. | Sri T. Muralidhara Rao |
| | 8. | Sri V.V. Bhaskara Rao |
| | 9. | Sri S. Suryanarayana Murthy |
| Chief Reporter | : | Smt. M.V.S. Jayalakshmi |

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATE
OFFICIAL REPORT

---

Fourteenth Day of the Third Session of th
Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Monday, the 2nd September, 1985
The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### PETRO-CHEMICAL COURSES IN ENGINEERING

131—

*756-Q-Sri R. Chenga Reddy (Nagari):-Will the Minister for Youth Services, Sports and Technical Education be pleased to state :

(a) Whether Government propose to introduce bachelors courses in Petro-chemical Engineering, Marine Engineering, B. Tech. correspondence course and Metalurgy in some of the colleges in the State; and

(b) If so, the names of colleges and the academic year from which these courses would be started ?

సాంకేతిక విద్యాశాఖ మంత్రి (శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు

(ఎ) లేదండీ. రాష్ట్రంలో ప్రభుత్వ ఇంజనీరింగు కళాశాలలు ఏవీ లేవు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఇంజనీరింగు కళాశాలలు ఆయా విశ్వవిద్యాలయాల మేనేజుమెంటు క్రింద గాని, ప్రైవేటు మేనేజిమెంటు క్రిందగాని ఉంటున్నాయి. అందుచేత, పై కోర్సులను ఇంజనీరింగు కళాశాలల్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదించే విషయం ఉత్పన్నం కాదు. ఆ కోర్సులను విశ్వవిద్యాలయం కళాశాలల్లో ఇదివరకే నిర్వహిస్తున్నారు.

---

* An asterisk before the name indicates confirmation by the Member

THE ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

---

Eighteenth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday the 6th September, 1985

The House met at Half-past Eight of the Clock

(MR. SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS

### Drainage System in Rajahmundry

171—

1343-Y-Q.—Sri C. Butchaiah Chowdary (Rajahmundry)-Will the Minister for Municipal Administration be pleased to state ;

a) Whether it is a fact that the drainage system in Rajahmundry is in a deplorable condition ;

b) whether it is also a fact that there are no covering slabs to the drainage canals ; and

c) if so, the steps trken and proposed to be taken by the Government ?

మునిసిపలు పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ కె. కళావెంకట్రావు) :

ఎ) లేదండీ.

బి) కొన్ని ప్రధాన మురుగు కాలువలకు మూత పలకలు లేవు.

---

**An asterisk before the name indicates Confirmation by the member.**

సి) ముఖ్యమైన ప్రదేశాలలో, కొన్ని మురుగు కాలువలకు రాజమండ్రి మునిసిపాలిటీవారు ఇప్పటివరకు 292 కొత్త స్లాబులను ఏర్పాటుచేశారు. ఇంకా 300 కొత్త స్లాబులు క్యూరింగులో వున్నాయి. వాటిని త్వరలోనే ఏర్పాటు చేస్తారు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి డ్రయినేజి వ్యవస్థ బాగానే ఉందని మంత్రి చెపుతున్నారు. రాజమండ్రి గోదావరి ఒడ్డున ఉంది. వరద వచ్చినప్పుడు రాజమండ్రి మేట వేసిపోవడం, ఆరు అడుగులు ఎనిమిది అడుగులు నీరు నిలబడిపోవడం, దానివల్ల ప్రజలు అనేక ఇక్కట్లు పడుతూ ఉండడం జరుగుతున్నది డ్రయినేజి మీద ఎక్కడా రాళ్లు లేవు. జూలై 18న డ్రయినేజి మీద స్లాబ్ లేనందువల్ల రక్షణ చర్యలు చేపట్టనందువల్ల - పాలకోసం వెళ్తున్న ఒక బాలిక - నాలుగు అడుగులు నీళ్ల ఉన్న ప్రాంతంలో - రోడ్డు ఏదో డ్రయినేజి ఏదో తెలియని పరిస్థితిలో - డ్రయినేజిలో పడి చనిపోయింది. మంచినీరు ఎగువ భాగానికి మురికినీరు పోవడంతో ఫైలేరియాసిస్ వ్యాధి వ్యాపిస్తున్నది మొత్తం డ్రయినేజిని చక్కపరచవలసి ఉంది. నన్నయ ఛానెల్ ఇంప్రూవుమెంటు స్కీము ప్రభుత్వ దృష్టికి వచ్చింది - దాని విషయంలో చేపడుతున్న చర్యలు ఏమిటి. డ్రయినేజి మీద స్లాబ్ లేనందువల్లనే బాలిక మరణించిన మాట వాస్తవం పశువులు కూడా పడి చనిపోతున్న విషయం ప్రభుత్వానికి తెలుసునా?

శ్రీ కె. కళావెంకట్రావు : రాజమండ్రిలో ఓపెన్ డ్రయినేజి స్కీము రు.1.5 కోట్లతో తయారు చేయడం జరిగింది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. జూలై 19వ తేదీన ఒక బాలిక చనిపోవడం వాస్తవం. ఆమె పాలకు పోతూ, లారీ వస్తున్నదని ప్రక్కకు పోయినప్పుడు ఈ సంఘటన జరిగింది 18వ తేదీ అధికవర్షం పడినందున సిల్ట్ క్లియరెన్సుకు స్లాబ్ తీసినది కనపడక ఈ ప్రమాదం జరిగింది. మురికి కాల్వలు మంచినీటి పంపింగ్ సిస్టం పైన ఉంది అని చెప్పారు అది వాస్తవమే. ఇంతకు ముందు రెండు ఉండి ఉంటే అందులో ఒకటి పుష్కరం రేవు దగ్గిర మూసివేయడం జరిగింది రెండవది మూసి వేయకుండా, మురికినీరు క్రిందికి వెళ్లడానికి వీలులేకుండా చేస్తాము. అది ఈ స్కీములో ఉంది.

శ్రీ ఏ రాంనారాయణరెడ్డి (రాపూర్) : రాజమండ్రిలో జరిగిన దాని గురించి చెపుతూ సిల్ట్ క్లియరెన్సుకు మూత తీయడంవల్ల చనిపోయిందని చెప్పారు ఆ పట్టణంలో ఎప్పుడు వర్షంపడినా - వాటర్ ప్రెషర్ ఎక్కువైనప్పుడు ఆ మూత పైకి తన్నివేయబడటం జరుగుతున్నది - మనం తీయవలసిన అవసరం లేదు వాటంతట అవే తెర్చుకుంటాయి. వీటికి కారణం డ్రయినేజి పూర్తి కాకుండా - ఫస్టు ఫేజ్ అని సెకండ్ ఫేజ్ అని చాలా పట్టణాలలో పనులు నిలిచిపోయాయి. రాజమండ్రిలో గోదావరి వరద రానవసరం లేదు. పెద్ద వర్షం పడితే చాలు ఇలా

జరుగుతున్నాయి. ఈ రాజమండ్రి మురుగు నీటి పథకం పూర్తి చేసేందుకు ఎక్కువ నిధులు ఇచ్చి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ కె. కళావెంకట్రావు : ఇప్పటికే ప్రభుత్వం చర్య తీసుకుంటోంది. పది లక్షల రూపాయలతో ఒక పధకం తయారు చేయాలని రిపోర్టు తయారు చేయడం జరిగింది. తప్పకుండా చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఎన్. గాధిలింగప్ప (గుత్తి) : మున్సిపాలిటీలలో ఉన్న అధికారులు మురుగు డ్రయినేజి ఎట్లా పడితే అట్లా వేయడంవల్ల వాటర్ స్టోర్ అయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గుంతకల్‌లో అలాగే ఉంది. మంత్రికి తెలిపాము. డ్రయినేజి నీరు ఫ్లో అవడానికి సరైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. కళావెంకట్రావు : సభ్యులు మా దృష్టికి తెచ్చిన విషయానికి ఇది వరకే బాగు చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారు చెప్పిన మిగతా సూచనలు కూడా ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకుంటుంది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) : మంత్రి రు. 1.5 కోట్లతో ఒక స్కీము తయారు చేశారు అన్నారు. అది కాంప్రహెన్సివుగా మొత్తం రాజమండ్రికి చేశారా లేకపోతే కాంప్రహెన్సివుగా తయారు చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఇది మునిసిపాలిటీవారి నెగ్లిజెన్సువల్ల జరిగిన సంఘటన - వారి పైన వైకేరియస్ లయాబిలిటీ ఉంది. అందువల్ల మునిసిపాలిటీ ఆ బాలిక కుటుంబానికి కంపెన్‌సేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆ విధంగా వారిచేత కంపెన్‌సేషన్ ఇప్పించడానికి ఆదేశాలు ఇస్తారా?

శ్రీ కె. కళావెంకట్రావు : చట్ట ప్రకారం ఇలాంటి వాటికి కంపెన్‌సేషన్ ఇవ్వడానికి అవకాశం లేదు. రాజమండ్రి మునిసిపాలిటీ ఒక రిజల్యూషన్ పాస్ చేసి ప్రభుత్వం కంపెన్‌సేషన్ ఇవ్వాలని పంపించారు. అది ప్రభుత్వ పరిశీలనతో ఉంది. అది రాజమండ్రి మొత్తం కవర్ చేసే స్కీము.

Sri Kudupudi Prabhakar Rao ; Because of negligence of the Municipality, this has happened. Vicarious liability is there on the Municipal Ministry side.

మునిసిపాలిటీ మాకు ఏమీ సంబంధం లేదు అంటే ఎలా?

Mr. Speaker : The law of torts and vicarious liability and every thing is there in the law. But it must be applied in the Municipal Act. There should be a statutory authority.

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కారవాన్) ; చాలా మునిసిపాలిటీలలో డ్రయినేజి స్కీము ప్రవేశపెట్టలేదు. వాటిలో డ్రయినేజి స్కీము ప్రవేశపెడతారా? సిటీ

మునిసిపాలిటీలో ఈ డ్రయినేజి కవర్స్ దొంగతనం అవుతున్నాయి - ఆ విషయం మంత్రి దృష్టికి వచ్చిందా? దానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. కళావెంకట్రావు : అధ్యక్షా, సభ్యులు సూచించిన సూచనలను ప్రభుత్వం తప్పకుండా పరిశీలనలోకి తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి : 8 అడుగుల లోతు ఉన్న గోతులలో రాళ్లు వేయడం లేదు, ఫోటోలు కూడా పంపిస్తాను. దురదృష్టం యేమిటంటే కొంతమంది కంట్రాక్టు కౌన్సిలర్సే తీసుకోవడం, మొన్న ప్రమాదం జరిగిన తర్వాత 10 రాళ్లు వేస్తే ఆ తర్వాత రోజునే పగిలిపోయిన పరిస్థితి తమ దృష్టికి తెస్తున్నాను. ఎందు చేతనంటే కౌన్సిలర్సే కాంట్రాక్టు తీసుకోవడం, వారు క్వాలిటీ లేకుండా పని చేయడం, క్వాలిటీ కంట్రోలు లేకుండా ఉన్న పరిస్థితి మీరు గమనించాలి. ఈ క్వాలటీ కంట్రోల్సు చేపట్టడం గురించి అధికారులకు యేమైనా ఆదేశాలు యిస్తారా?

శ్రీ కె. కళావెంకట్రావు : గౌరవ సభ్యులు వ్రాత మూలకంగా యిస్తే ఎంక్వయిరి చేయించి తప్పకుండా చర్య తీసికుంటాము.

శ్రీ కె. సుబ్బారెడ్డి (నెల్లూరు) : ఒక్క రాజమండ్రిలోనే కాదు మొత్తం ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీస్‌లో యిది పీడిస్తున్న సమస్య. 6,7 సంవత్సముల తర్వాత అప్పుడు రూ. 2 కోట్లు, రూ. 3 కోట్లు ఖర్చుపెట్టి ప్రతి మున్సిపాలిటీలో దానిని మొదలు పెట్టినారు. కాని అది పూర్తి కాలేదు. దానివల్ల దోమలు ఎక్కువ అయి ప్రజారోగ్యానికి భంగకరంగా ఉంది. కాని మున్సిపాలిటీలు దానిని చేపట్టే ఆర్థికపరిస్థితిలో లేవు. దానికి యేదైనా ప్రపంచ బ్యాంక్ లాస్ కాని, లేక ఎల్.ఐ.సి లోన్ కాని తీసికొని అన్ని మున్సిపాలిటీలలో యీ డ్రయినేజ్ పని పూర్తి చేస్తారా? రెండవది, దీనిపైన మేన్‌హోల్స్ వేస్తున్నవి. అవి చెత్తకుండీల్లులాగా తయారవుతున్నాయి. అక్కడ లైట్స్ సరిగా లేకపోవడం వల్ల చాలామంది కాళ్లు అందులో పడి ప్రమాదానికి లోనవుతున్నారు. అది ప్రతి మున్సిపాలిటీలో జరుగుతోంది. దానికి ఐరన్ కాకుండా సిమెంట్ పైప్స్ కాని మేన్‌హోల్స్ కాని వేసి ఆ ప్రమాదాన్ని నివారిస్తారా? ఈ మున్సిపాలిటీలలో డ్రయినేజ్ నీరు ముఖ్యంగా నెల్లూరులో పేద ప్రజలు నివసించే చోట వదులుతున్నారు. దానివల్ల ప్రజలు అనారోగ్యానికి లోనవుతున్నారు. కనుక యీ డ్రయినేజ్ పని యెప్పటిలోగా అన్ని మున్సిపాలిటీలలో పూర్తి చేస్తారు?

శ్రీ కె. కళావెంకట్రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు సూచించిన విషయాలను ప్రభుత్వం యిప్పటికి పరిశీలనలోకి తీసుకున్నది. ఈ మధ్యనే ప్రపంచ బ్యాంకు వారు మేయర్స్ కాన్ఫరెన్స్‌లో కలకత్తాల స్మాల్ అండ్ మీడియం టౌన్, డెవలప్‌మెంట్ వాటరు స్కీమ్స్‌కు కాని డ్రయినేజ్ స్కీమ్స్‌కు కాని యితర

స్కీమ్స్‌కు కాని రిపోర్టు సబ్‌మిట్ చేసి అందులో మొత్తం కాస్టులో 50 పర్సెంట్ వరకు వారు లోన్ యిస్తామని అంగీకరించడం జరిగింది. దానికి యింట్రెస్టు ఫ్రీ అని కూడా చెప్పినారు. అది మనకు అంది నెల రోజులయింది దానిమీద మిగతా మున్సిపాలిటీలలోను, కార్పొరేషన్స్ లోసుకూడా యే విధమైనటువంటి ప్రాజెక్టులు తయారు చేసికొని ఆ డబ్బును వినియోగించుకోవాలనే దానిమీద పరిశీలన జరుపు తోంది.

Mr. Speaker : Question No. 172 (1050) is postponed at the request of the Member.

Question No. 173 (211) is postponed at the request of the Member.

Question No. 174 (970) is postponed at the request of the Member.

## Introduction of Detention System

175—

1345-V-Q.-Sarvasri Ch. Rajeshwara Rao (Sircilla) Md Rajab Ali (Sujathanagar) and G. Mallesh (Asifabad)—Will the Minister for education be pleased to state ;

a) whether it is a fact that State Government have come to a decision to introduce detention system at all levels including the High School level and

b) if so, the reasons therefor ?

విద్యా శాఖ మంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు) :

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

డా. కె. వీరయ్య (వేమూరు) : ఎడ్యుకేషన్‌కు సంబంధించి డిటెన్షన్ పద్ధతిని పునరుద్ధరించాలని కన్సల్‌టేటివ్ కమిటీ ఒక తీర్మానాన్ని పాస్ చేసింది. దానిమీద చర్య తీసుకోవడానికి విద్యామంత్రిగారు ఆలోచిస్తారా ?

(జవాబు లేదు)

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ) : మన విద్యామంత్రిగారు ఈ నాడు ఉస్మానియా యూనివర్శిటీలో జరుగుతున్నటువంటి డిటెన్షన్ విధానం అవలంబిస్తు

న్నామా అంటే లేదని చెప్పడం సరియైనదా? అదేకాకుండా 10వ క్లాస్ వరకు డిటె న్షన్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నామని పత్రికలలో చూసినాము. అది వాస్తవమా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : 6-8-1985న కన్సల్టేటివ్ కమిటీ మీట్ అయింది. ఇది పరిశీలించమని వారు సిఫార్సు చేసినారు. ఇది పరిశీలనతో ఉంది. కాని యిప్పుడు ప్రభుత్వం యేమీ నిర్ణయం తీసికోలేదు. ఉస్మానియా యూనివర్శిటీ విషయం అది అటానమస్ బాడీ కాబట్టి, యీ యూనివర్శిటీ వ్యవ హారం యిక్కడ నేను చెప్పలేదు.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) : బ్రహ్మానందరెడ్డిగారి కాలంలో యీ డిటెన్షన్ పద్ధతి లేకుండా చేసి, కేవలం 10వ తరగతికి యీ డిటెన్షన్ పెట్టినారు. చిన్నతనంలోనే చదువు వచ్చేటటువంటి స్టేజ్‌లో యిటువంటి పద్ధతి పెట్టి విద్యా విధానాన్ని రూపొందించుకుంటూ యీ డిటెన్షన్ పద్ధతిని మరల ప్రవేశపెట్టడానికి కనీసం ప్రభుత్వం యిప్పుడయినా ఆలోచన చేయబోతున్నదా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : ఇక్కడ శాసనసభ్యులందరూ కావాలను కుంటే ప్రభుత్వం తప్పకుండా చేస్తుంది. కాని యిది అందరితో కూడిన సమస్య. కనుక యిటు విద్యార్థులతోను, ఉపాధ్యాయులతోను, శాసన సభ్యులతోను అందరి యొక్క ఆమోదం తీసుకున్న తర్వాతనే యీ డిటెన్షన్ విధానం పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి : ఈ విద్యా ప్రమాణాన్ని మనము పెంచాలి. మనము యీ స్థాయిలోనే పిల్లలకు చదువు చెప్పే విద్యలో సరియైన పద్ధతి లేకపోవడం వల్ల విద్యా ప్రమాణాలు పైకి వెళ్ళేకొలది నాసిరకంగా తయారవుతున్నాయి. ఇది జనరల్ ఒపీనియన్. కన్సల్టేటివ్ కమిటీ కూడా ఆ మేరకు మీకు సూచనలు చేసింది. వాటిని దృష్టిలో ఉంచుకొని అటు విద్యార్థులతోను, విద్యార్థుల తల్లిదండ్రులతోను, ఉపాధ్యాయులతోను సంప్రదించి వారి సలహా తీసికొని ఆ డిటెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేస్తే విద్యా ప్రమాణాలు ముందుకుపోయే పరిస్థితి ఉంది. దానిని పునః పరిశీలిస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అదే నేను చెప్పినాను. ఇటు ఉపాధ్యాయులతోను, విద్యార్థులతోను అట్లాగే విద్యార్థుల తల్లిదండ్రులతోను, అటు శాసన సభ్యులతోను అందరితోను సంప్రదించిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : ఈ డిటెన్షన్ విధానం లేకుండా ఉండడంవల్లనే క్రమశిక్షణ లోపించి చదువుమీద శ్రద్ధ తగ్గి, పబ్లిక్ పరీక్షలు వచ్చేప్పటికి పరీక్షా

ఫలితాలు తక్కువగా ఉన్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వస్తే అన్ని కమిటీలను పిలిచి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ముద్దుకృష్ణమనాయుడు : నేను యిప్పుడే చెప్పినాను. మొన్న కన్సల్టేటివ్ కమిటీవారు సిఫార్స్ చేసినారు. అది పరిశీలనలో ఉంది. ఆరోజు నేను స్టేట్‌మెంట్ యివ్వలేదు. కన్సల్టేటివ్ కమిటియొక్క రిజల్యూషన్ పేపరు యిచ్చినాము. దీనికి యెవరయితే సంబంధం ఉన్నారో వారితో చర్చలు జరిపిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

## U.G.C. Aid to Padmavathi Women's University

176—

766-Q.–Sri R. Chenga Reddy (Nagari) Will the Minister for Education be pleased to state :

a) Whether it is a fact that the State Government requested the Central Government for University Grants Commission financial assistance for Padmavati Women's University at Tirupathi and Open University at Hyderabad ;

b) if so, the total amounts of assistance sanctioned by the University Grants Commission for these universities for 1983-84, 1984-85 ; and

c) whether the sanctioned amount have been released and paid to the said universities ?

విద్యాశాఖామంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు)

ఎ) ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 1982లో ఏర్పాటుకాగా, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 1983లో ఏర్పాటు అయింది. కేంద్ర సహాయం పొందటానికి అవి అర్హమైవున్నట్లు (యుజిసి) విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం చట్టంలోని 12(ఎ) విభాగం క్రింద ప్రకటించాలని 30-11-83, 19-4-84 తేదీలలో రాష్ట్రప్రభుత్వం యుజిసిని కోరింది.

బి),సి) రాష్ట్రప్రభుత్వం చేసిన అభ్యర్థనపై, యుజిసి పై రెండు విశ్వవిద్యాలయాల చట్టాలకు/శాసనాలకు కొన్ని సవరణలు సూచిస్తూ రాష్ట్రప్రభుత్వ పరిశీలనకోసం పంపింది. యుజిసితో ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగిన తర్వాత వారు చేసిన సవరణలను కొద్ది మార్పులతో ఆమో

దించేందుకు 10-7-1985న ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆర్డినెన్సు జారీచేశారు. ఆ ఆర్డినెన్సు ప్రతులను పంపుతూ కేంద్ర సహాయం పొందటానికి వీలుగా యుజిసి చట్టంలోని 12 (ఎ) విభాగం క్రింద ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయము, శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయాలను గుర్తించటానికి సత్వరమే చర్యలు తీసుకోవలసిందిగా 22-7-1985న మళ్లీ యుజిసిని కోరటం జరిగింది. ఈ విషయాన్ని యుజిసి పరిశీలిస్తున్నది. కేంద్ర సహాయాన్ని పొందటానికిగాను పై రెండు విశ్వవిద్యాలయాలను యుజిసి త్వరలోనే గుర్తిస్తుందని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నది.

శ్రీ ఆర్. చంగా రెడ్డి : మన రాష్ట్రములో ఓపెన్ యూనివర్సిటీ 1982వ సంవత్సరములో, పద్మావతి మహిళా యూనివర్సిటీ 1983వ సంవత్సరములో ప్రారంభోత్సవము జరిగింది. కాని ఇప్పటివరకు దానికి యుజిసి గ్రాంట్సు రాలేదు. మంత్రిగారి సమాధానములో యు జి సి తో ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని చెప్పారు, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయము తిరుపతిలో అర్ అండ్ బి గెస్టు హౌస్‌లో ఉంది. అక్కడ కోర్సెస్ సరిగా ప్రారంభముకాలేదు. యు జి సి గ్రాంట్సు వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము డబ్బు శాంక్షన్‌చేయదా? ప్రభుత్వము శాంక్షన్ చేస్తే ఎంత శాంక్షను చేసినది?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : పద్మావతి మహిళా యూనివర్శిటీకి 150 యకరాలు దేవస్థానము స్థలము కేటాయించడం జరిగింది. మొదటి సంవత్సరము 1,20,50,000 రూపాయిలు కేటాయించాము. రెండవ సంవత్సరము 75,00,000 రూపాయలు కేటాయించాము. దేవస్థానము వారు 30,00,000 రూపాయలు ఇచ్చారు. ఫండ్సు ఉన్నాయి. బిల్డింగ్సు కడుతున్నారు. అవి పూర్తి కాగానే వాటిలోకి మారుతుంది. దాదాపు రికగ్నిషను వస్తుందని అనుకుంటున్నాము.

శ్రీ ఆర్. చంగా రెడ్డి : యు జి సి రికగ్నిషను యివ్వడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది. దీనిమీద ప్రభుత్వము శ్రద్ధ వహించడం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రచారము కోసము మహిళా యూనివర్శిటీ స్థాపించినట్లు కనపడుతున్నది. త్వరగా రికగ్నిషను తీసుకునివచ్చే ఉద్దేశము ప్రభుత్వానికి ఉందా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : ప్రచారం కోసము కాదు. పద్మావతి మహిళా యూనివర్సిటీ మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్థాపించి రెండు సంవత్సరాలలో రెండు కోట్ల రూపాయలు యిచ్చింది కూడా ఈ ప్రభుత్వమేనని చెబుతున్నాను. లాండు యిచ్చాము. కేంద్ర ఎడ్యుకేషన్ మినిష్టరు శ్రీ కె.సి. పంత్ గారు అక్కడికు వచ్చినపుడు నేను మాట్లాడాను. అక్టోబరులో యు జి సి కమీషను

మీట్ అవుతుంది. వంత్‌గారు డిక్లేర్ చేయమని చెబుతాను అని అన్నారు. తొందరలో రికగ్నిషన్ వస్తుందని ఆశిస్తున్నాము.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి : మహిళా యూనివర్శిటీకి, ఓపెన్ యూనివర్శిటీకి అన్ని సౌకర్యాలు సమకూర్చినా రికగ్నిషను యివ్వడంలో యు జి సి శ్రద్ధ వహించనట్లు కనపడుతున్న మాట వాస్తవమేనా? ఎన్నో యూనివర్శిటీలకు రికగ్నిషను యిచ్చి వీటికి రికగ్నిషను యివ్వకపోవడం అనే విషయం మీ దృష్టికి వచ్చినదా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : యు జి సి వారు ఇప్పుడున్న ఎడ్యుకేషను ఏక్టుకు కొన్ని సవరణలు చేయమని కోరడంతో మేము వారు కోరిన ప్రకారము ఎమెండుమెంట్సు పంపడం జరిగింది. అక్టోబరులో యు జి సి సమావేశము జరిగినది. యు జి సి చైర్మనుతో మాట్లాడాను. ఆంధ్రప్రదేశ్‌లో రెండవ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది అని, భారతదేశములో మొదటి మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతుందని ప్రశంసిస్తు తప్పకుండా రికగ్నిషను యిస్తామని వారు ప్రామిస్ చేశారు. యు జి సి రికగ్నిషను గుర్తించదనే విషయం నా దృష్టికి రాలేదు.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి : రికగ్నిషను పొందడానికి సరియైన డేటా పంపించి కండిషన్సు పుల్‌ఫిల్ చేస్తే బాగుంటుందనే సూచన చేస్తున్నాను. లేకపోతే రికగ్నిషను రావడానికి రెండు మూడు సంవత్సరములు కాలహరణం జరుగుతున్నది. రికగ్నిషను వెంటనే తెప్పించేందుకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : ఏక్టులో కొన్ని సవరణలు కోరుతూ యు జి సి వారు మాకు పంపారు. వారు కోరిన ప్రకారం సవరణలు చేసి పంపాము. వారు కోరిన అన్ని కండిషన్సు పుల్‌ఫిల్ చేశాము.

డా. వీరయ్య : అన్ని పార్టీల వారు రెండు యూనివర్సిటీలను ఏకగ్రీవంగా ఆమోదించారనే విషయాన్ని యు జి సి వారి దృష్టికి తీసుకుని రికగ్నిషను పొందడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అట్లాగే.

శ్రీ యం. బి. చౌహన్ : విశాఖపట్టణంలో మంత్రిగారు మాట్లాడుతూ క్రొత్తగా కాలేజీలు ప్రారంభించమని చెప్పారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : ఇక్కడ ప్రశ్న మహిళా యునివర్సిటీ గురించి ప్రపంచములోని అన్ని సంగతులు గురించి అడిగితే ఎట్లాగు? వారు అడిగిన ప్రశ్నకు ఇక్కడ ఉన్న ప్రశ్నకు సంబంధం లేదు.

శ్రీ కూడిపూడి ప్రభాకరరావు : విద్యాశాఖా మంత్రిగారికి సభ్యులు వేసిన ప్రశ్నకు సమాధానం యిస్తూ దీనికి దానికి సంబంధము లేని ప్రశ్న వేశారు. ఎట్లాగు సమాధానం యిస్తామని అడిగారు. వారి ఉపప్రశ్నకు సంబంధము అని మాట నిజమే. మంత్రిగారు సభకు వచ్చేటప్పుడు ప్రశ్నకు సంబంధించిన ప్రధానమైన సమాచారం సేకరించి కంప్లీటు ఆన్సర్సుతో వస్తే బాగుంటుంది. లేకపోతే ఇక్కడ హెల్ప్‌లెస్ కండిషన్సు ఏర్పడుతాయి.

(సమాధానం లేదు)

శ్రీ వి. శ్రీరాములు : వేద పాఠశాల ప్రారంభిస్తామని అన్నారు, స్టార్టు చేస్తున్నారా?

(సమాధానం లేదు)

## Allocations to Srisailam Right Branch Canal

177—

158-Q -Sri V Rambhupal Choudry (Kurnool)-Will the Minister for Major and Medium Irrigation be pleased to stste

a) the amount allocated and spent on the Srisailam Project right branch canal by the State Government so far ,

b) whether the Government have got loan from the World Bank for the same ,

c) if so, the details thereof , and

d) whether the Government have any time schedule for its completion ?

పెద్ద తరహ మధ్య తరగతి నీటిపారుదల శాఖామాత్యులు
(శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి)

ఎ) శ్రీశైలం కుడి బ్రాంచి కాలువకు కేటాయించిన మొత్తం, ఖర్చుచేసిన మొత్తం వివరాలు ఇలా ఉన్నాయి.

| | | కేటాయించిన మొత్తం (రూ. లక్షలలో) | ఖర్చుచేసిన మొత్తం |
|---|---|---|---|
| (1) | పని ప్రారంభించినప్పటి నుంచి 1983-84 వరకు అయిన వ్యయం | 1,593.35 | 586.437 |
| (2) | 1984-85 అయిన వ్యయం | 500.00 | 114.19 |
| | 1985-86లో | 2000 లక్షలు | 234 లక్షలు |

బి) ప్రపంచ బ్యాంకు ఋణం గురించి సంప్రదింపులు జరపడం జరుగుతున్నది. ఋణ ఒప్పందం ఇంకా ఖరారు కావలసి ఉంది.

సి) కాంపోజిట్-II ప్రాజెక్టు కోసం శ్రీరాం సాగరు ప్రాజెక్టుకు, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువకు సంబంధించిన 225 మిలియను డాలర్లు అంటే రు. 270 కోట్ల మొత్తం లభ్యంగా ఉంది.

డి) ప్రపంచ బ్యాంకు మదింపు బృందం వారికి వివరించినట్లుగా ఈ పథకం ఆరు సంవత్సరాల కాలంలో అంటే 1990-91 నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) : అయిదు కోట్ల రూపాయలు కేటాయింపు జరిగింది. ఖర్చు పెట్టడం మాత్రము 1,14,00,000 రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. కేటాయింపు పేపరు మీద మాత్రమే జరిగిందా? కంట్రాక్టర్స్ బిల్స్ పాసు కావడం లేదు. డబ్బు లేక. రైట్ కెనాల్ కెపాసిటీ పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా? గండికోట ప్రాజెక్టు ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : 1984-85 సంవత్సరమునకు 5 కోట్ల రూపాయలు కేటాయించిన మాట వాస్తవమేనా? దీనిపై 114 లక్షలు రూపాయలు ఖర్చు అయినది. మిగతా ఖర్చు ఆలస్యంగా జరిగింది. దీనికి నాలుగైదు కారణాలు ఉన్నాయి. దీనికి సర్కిలు 1982 సంవత్సరములో ఫారమ్ చేయడం జరిగింది. లాండ్ ఎక్విజషనులో ప్రోబ్లెమ్స్ వచ్చాయి. కె. సి. కెనాల్ క్రింద ఉన్న ఆయకట్టు భూమి కాస్ట్లీ అయిన కారణంగా పొలము యివ్వడానికి రైతులు ఆబ్జక్షన్ చేశారు. లాండు ఎక్విజషను త్వరగా జరుగలేదు. ఆ విధముగా లాండు ఎక్విజషను జరగనప్పుడు 1984 సంవత్సరములో సెంట్రల్ ఏక్టు వచ్చినప్పుడు ఎన్‌ఫోర్స్ చేసి లాండు తీసుకోవడం జరిగింది. ఇది గత రెండు సంవత్సరాలుగా జరిగింది. కొన్ని టెండర్సు హైయస్టు ప్రయస్ ఉన్న కారణంగా కేన్సల్ చేసి మరల టెండర్సు పిలవడం జరిగింది. రిజర్వాయరు కెపాసిటీ 90 టి యం సి గండికోట ప్రాజెక్టు విషయం పరిశీలనలో ఉంది.

Sri P. Siva Reddy (Jammulamadugu) : Sir, is there any possibility for changing the designs of the Canals to carry more water to lower reaches ?

రాయలసీమకు ఏదో జరిగింది. ఎసెంబ్లీలో ప్రశ్నలు అడిగితే ఏదో ప్రచారం కోసము పేపర్లలో వస్తుందని కాదు నేను అడిగేది- రైట్ కెనాల్ ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? మైలవరం వరకు ఎప్పుడు కలుపుతారు? జమ్మలమడుగు ఆయకట్టు ఎంత?

9.00 A.M. శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : జమ్మలమడుగు తాలూకాకు 22,692 ఎకరాలకు నీటిని అందించాలని ఈ ప్రాజెక్టులోనే వుంది. ఆన్సర్‌లో కూడా చదివాను. 1991 లోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలనే సంకల్పం వుంది. వారు లోయర్ రీచెస్‌కు ఎక్కువ వాటరును తీసుకొని పోయేదానికి కెనాల్ డిజైన్ చేంజి చేసే వుద్దేశముందా అని అడిగారు. అది పరిశీలనలో వుంది. బనకచర్ల రెగులేటరు డిజైన్ మార్పు చేయడం జరుగుతున్నది. దీనివల్ల క్రింద రీచెస్‌కు ఎక్కువ వాటరుపోతుంది.

శ్రీ పి. శివా రెడ్డి (జమ్మలమడుగు) : ఎపుడు కడతారు?

(సమాధానం లేదు)

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కోల్లాపూర్) : కుడిబ్రాంచి కాలువకు సెంట్రల్ వాటర్ కమిషన్ నుండి క్లియరెన్స్ వచ్చిన మాట వాస్తవమా? క్లియరెన్సు వచ్చిన తరువాత ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ ఈ కాలువకు ఎందుకు ప్రాధాన్యత యివ్వ లేదు? కుడికాలువ ఎక్స్‌టెన్షన్ మైలవరం డ్యాం వరకు జరుగుతుందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : 1981లో సెంట్రల్ వాటర్ కమిషన్ వారి క్లియరెన్సు వచ్చింది. మైలవరం డ్యాం వరకు తీసుకొని పోవలెనన్నది పరిశీలన అయిపోయింది. మూడు నెలల్లో పరిశీలన రిపోర్టు యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) : 1984-85లో రు. 500 లక్షలు కేటాయించడం జరుగగా, దానిలో రు. 114 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టాలని అన్నారు. డబ్బు 1985-86లో ఎంత వచ్చింది? కుడి కాలువ ఖర్చు ఎంత 1982లో ల్యాండు అక్విజిషన్ విషయంలో కొందరు ఫార్మర్స్ లేటుగా అంగీకరించడం, కొందరు అంగీకరించకపోవడం వల్ల లేటు అయిందని అన్నారు. ల్యాండు అక్విజిషన్ డబ్బులు ఇంకా ఎందరికి యివ్వవలసి వుంది? డబ్బులు ఇంకా యివ్వవలసి వుందని మాకు సమాచారం వచ్చింది.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : 500 లక్షల రూపాయలకు గాను 114 లక్షలు మాత్రమే ఖర్చు చేశాము. మిగతా డబ్బు లాప్స్ అయింది. ఈ సంవత్సరం రు.20 కోట్లు కేటాయించడం జరిగింది. ల్యాండు అక్విజిషన్‌కు సంబంధించి కాంపెన్సేషన్‌కు గాను దాదాపు 150 లక్షల రూపాయలు స్పెషల్ కలెక్టరు దగ్గర వుంచడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర : 500 లక్షల రూపాయలలో రు. 114 లక్షలు మాత్రమే ఖర్చు చేశామన్నట్లు చెప్పారు. మిగతా డబ్బు లాప్స్ అయిపోయిందంటే వర్కు క్యారీఆన్ చేయాలి కదా? మరి లాప్స్ చేస్తూ వుంటే సకాలంలో పూర్తి అవుతుందా ఆ డబ్బు తిరిగి వస్తుందా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : కారణాలు ఇంతకు ముందే చెప్పాను. ల్యాండు అక్విజిషన్ టైంలో కొందరు రైతులు లేటుగా అంగీకరించడం, కొందరు అంగీకరించకపోవడం, మరియు ప్రపంచ బ్యాంకుతో డిస్కస్ చేయవలసిన కొన్ని ప్రాబ్లమ్స్ వుండినవి. వాటి మూలాన ఖర్చు కాలేదు. ఈ సంవత్సరము పని బాగా జరుగుచున్నది. ఖర్చు చేయకపోవడం అనేది జరుగదు.

శ్రీ ఏ. నరేంద్ర : లాప్స్ చేసే బదులుగా, కాంపెన్‌సేషన్ యివ్వవలసిన రైతులకు ఆ డబ్బు యివ్వవచ్చు కదా? ఎందుకు యివ్వలేదు?

డా. ఎం. వి మైసూరారెడ్డి (కమలాపురం) : ప్రపంచం బ్యాంకు సహాయార్థం ఒక శ్రీశైలం కుడి కాలువ పథకాన్ని పంపారా? లేక రెండింటికి కలిపి రెండు పథకాలుగా పంపారా? రెండు పథకాలను కలిపి ఖర్చు చేస్తారా? లేక ఏ పథకానికి ఆ పథకానికి సెపరేట్‌గా ఖర్చు చేస్తారా? రు. 225 కోట్లు ఖర్చు అయ్యే ఈ ప్రాజెక్టులో 3 సంవత్సరములు అయిన తరువాత, 5 కోట్ల 6 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. ఏ పనుల మీద ఎంత ఖర్చు చేశారు? సిబ్బంది మీద ఎంత ఖర్చు అయింది? ల్యాండు అక్విజిషన్‌లో యిబ్బంది కలుగుతున్నదని అన్నారు. 1984లో కేంద్రం యిచ్చిన ఆర్డరు ప్రకారం ల్యాండు అక్విజిషన్‌లో ఎవరు అబ్జెక్షను చేసినా అక్వయిర్ చేయటానికి వీలుంది. ఇది ప్రభుత్వ దృష్టిలో వుందా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : ల్యాండు అక్విజిషన్ విషయంలో 1984లో సెంట్రల్ గవర్నమెంటు ఒక యాక్టు ఇస్యూ చేయడం జరిగింది. దాని ప్రకారం రీయిన్‌ఫోర్స్ చేసి ల్యాండు అక్వయిర్ చేయడం జరుగుతుంది. ఇపుడు ల్యాండు ప్రాబ్లం ఏమీ లేదు. సభ్యులు ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జిలు ఎంతని అన్నారు. సిబ్బంది ఖర్చుల క్రింద కోటి 59 లక్షల రూపాయలు ఖర్చు చేశాము. మొత్తం ఖర్చు ఈ రోజు వరకు రు. 7 కోట్ల చిల్లర ఈ కాలువపై ఖర్చు చేశాము.

డా. ఎం. వి. మైసూరారెడ్డి . ఏ ఏ పనులకు ఎంత ఖర్చు చేశారో వివరించాలి? ప్రపంచ బ్యాంకు రుణం విషయం చెప్పాలి?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : రెండింటికి కలిపి ప్రపంచ బ్యాంకునకు ప్రతిపాదనలు పంపాము. వారిచ్చే రుణాలు, తరువాత, ఒక్కొక్క పథకానికి విడివిడిగా ఖర్చు చేస్తాము.

శ్రీ వి. రామభూపాల చౌదరి : గత రెండు సంవత్సరాల నుండి శ్రీశైలం కుడికాలువకు కేటాయించిన డబ్బులు ఖర్చు కాలేదన్న విషయం వాస్తవమా? ప్రపంచ రుణ సహాయం ఎంత అందింది? ఎపుడు అందింది?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : వారికి ఇంతకు ముందే మనవి చేశాను. స్పీడ్‌గా జరుగలేదు పనులు వాస్తవమే. ప్రపంచ బ్యాంకు మనకు 225 మిలియన్స్ త్వరలో అందిస్తుంది. ఈ 225 మిలియన్స్ రెండు పథకాలకు కలిపి వుంది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి : సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్సు వచ్చినా ఈ ప్రాజెక్టు ఇంత నత్తనడకగా ఎందుకు నడుస్తున్నది? ఏ క్లియరెన్సు అందని తెలుగు గంగ ప్రాజెక్టుకు అంత ప్రాధాన్యతను ఎందుకు ఇస్తున్నారు? అదే ప్రాధాన్యతను కుడికాలువకు ఇస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : తప్పనిసరిగా ఇస్తాము. ఇదివరకే కష్టాలను గురించి చెప్పాను. జీరో టు 9 కె.ఎం.ల వరకు పర్కృ లెటవుట్ చేశాము. దాదాపు రెండు క్రొక్లైన్స్, రెండు బుల్‌డోజర్స్, రెండు టిప్పర్స్, 500 మంది లేబరర్స్ పని చేస్తున్నారు. 10 నుండి 19 కి.మీ. వరకు టెండరు నోటీసులు ఇచ్చాము. ప్రభుత్వము ప్రపంచ బ్యాంకుతో సంప్రతించి వీటిని కూడా త్వరలో టేకప్ చేస్తుంది. అదేవిధంగా 20-45 కి.మీ. వరకు డిసెంబరులోగా గ్రవుండు చేయడానికి అవకాశముంది. 45 నుండి 50 కి.మీ వరకు పర్కృ లెటవుట్ అయినాయి. 48-49 కి.మీ. వరకు పనులు జరుగుతున్నాయి. గోరుకల్లు రిజర్వాయరు పరిశీలన జరుగుచున్నది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : శ్రీశైలం ప్రాజెక్టు రైట్ కెనాల్‌కు 1977లో యూరప్ కంట్రీస్ నుండి ఆర్థిక సహాయం పొందడానికి ఆనాటి ప్రభుత్వము ప్రయత్నం చేసిందా? చేస్తే ఏమైంది? ఏదయినా పని కొనసాగే అవకాశముందా? ఆ మధ్య సౌత్ అరేబియన్ ఎంబాసిడర్‌ను ఇన్వయిట్ చేయడం జరిగింది. వారికి ఈ విషయం చెప్పాము. దానిని గురించి వివరాలు చెబుతారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అరేబియన్ కంట్రీస్ నుండి ఏ మాత్రం అసిస్టెన్స్ రాలేదు. వారడిగిన సమాచారము పూర్తిగా నా దగ్గర లేదు. సభ్యులకు తరువాత అందిస్తాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : సౌత్ అరేబియన్ కంట్రీస్ కాకపోయినా ఇతర మిడిల్ ఈస్ట్ కంట్రీసుతో మనం సంప్రతించడం జరిగింది. అది మీ దృష్టికి వచ్చిందా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : ప్రపంచ బ్యాంకు తప్ప ఏదీ ఈ సంస్థకు సహాయం అందించలేదు. 1978లో పనులు మొదలయినాయి.

శ్రీ పి. శివా రెడ్డి:- మైలవరం రిజర్వాయర్ కన్‌స్ట్రక్టు చేసినపుడే తుంగభద్ర నుండి 4 టి. ఎం. సి. లు వాటరు ప్రతి సంవత్సరంయివ్వాలి అని ఒక నిబంధన వుంది.

అది ఇంతవరకు జరుగలేదు, పోయిన సంవత్సరం ఆఫీసర్లను కలిసినపుడు కెనాల్ బ్రీచ్ అయిందని, ఎం. పి ఆర్. లో పూర్తిగా నీరు లేకపోవడంవల్ల అందించలేదని అన్నారు, ఈ సంవత్సరమయినా ఎలాగైనా అందిస్తారా? ఇది బర్నింగ్ ప్రాబ్లం పోయిన సంవత్సరం విత్తనం కూడా వేయడానికి అవకాశం లేకపోయింది. ఈ సంవత్సరమయినా నీరు యిచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:- ఈ ప్రశ్న సంబంధము లేకపోయినా సమాధానము చెబుతున్నాను. సభ్యులు చెప్పిన విషయం తప్పనిసరిగా పరిశీలనచేసి, తగిన చర్య తీసుకొంటాను.

శ్రీ పి. శివారెడ్డి: తగిన చర్య కాదు. ప్రాజెక్టు రిపోర్టులోనే ప్రొవిజన్ ఉంది. నీరు 4 టి.ఎం.సి.లు ఎపుడు ఇస్తారు?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : ఈ సంవత్సరం యివ్వడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తాను.

## Srisailam Left Canal

178—

711-Q-Sarvasri C. Narsi Reddy (Makthal) Ch. Vidyasagar Rao (Metpally) A. Narendra (Himayath Nagar) and R. Srinavasa Reddy (Ramayanpet) Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

a) the extent of area covered under the left canal of Srisailam Project for irrigation ; and

b) the extent of area actually planned to be covered under this scheme ?

పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖామాత్యులు శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి :

ఎ) శ్రీశైలం ప్రాజెక్టు ఎడమకాల్వ క్రింద సాగయ్యే విస్తీర్ణం 3,33,618 ఎకరాలు.

బి) ఈ పధకంక్రింద సాగు చేయాలని వాస్తవంగా నిర్ణయించిన విస్తీర్ణం 3 లక్షల ఎకరాలు.

శ్రీ సి. నర్సిరెడ్డి: అధ్యక్షా ఇందులో జాప్యము జరగడానికి కారణము ఏమిటి? అసలు సెంట్రలు వాటర్ అండ్ పవరు కమిషన్ శాంక్షన్‌కోసము దీనిని పంపించారా? ఈ ప్రాజెక్టువల్ల 3. 300 ఎకరాలకు నీరు అందుతుంది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: ఈ ప్రాజెక్టు క్లియరెన్సు కొరకు పంపించడం జరిగింది ఈ ప్రాజెక్టు కట్టడంవల్ల 3 లక్షల 25 వేల ఎకరాలకు నీరు అంది సాగులోకి వస్తుందని తెలియజేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : యిపుడు సభ్యులు యీ ప్రాజెక్టువల్ల ఎంత ఏరియా సాగులోకి వస్తుందని అడుగుతున్నారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : మూడు లక్షల 25 వేల ఎకరాలు నీరు అంది సాగులోకి వస్తుందని చెప్పడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి : అది యీ రాష్ట్రప్రభుత్వం అనుకొని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్‌వారికి తెలియపరిచిన ఏరియా మాత్రమే.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అసలు యీ ప్రాజెక్టు వర్క్ స్టార్టు చేయలేదు కదా?

శ్రీ సి. నర్సిరెడ్డి : అది నేను అడగలేదు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన తరువాత ఎన్ని ఎకరాలు సాగులోకి వస్తుంది? దానికి ఎంత డబ్బు ఖర్చు అవుతుందనేది నేను అడిగాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : 1983 సంవత్సరంలో 3 కోట్లు, 1984 సంవత్సరంలో 3 కోట్ల రూపాయలు యీ సంవత్సరం 15 కోట్ల రూపాయలు కేటాయించాము. ఇప్పటివరకూ దీనిపైన అయిన ఖర్చు 332 లక్షలు రూపాయలు, సభ్యులు జాప్యము జరుగుతోందని అన్నారు. జాప్యము ఎందువల్ల జరుగుతున్నదంటె యీ ప్రాజెక్టు పెట్టడానికి అనేక ప్రతిపాదనలు వచ్చాయి. టన్నెల్ ద్వారా నీటిని పొలాలకు అందివ్వాలా, లేక లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారానే అనేది పరిశీలించడానికి యీ ఆలస్యం జరిగింది. కాబట్టి పైనల్‌గా వర్క్ టేకప్ చేసి తొందరలోనే యీ ప్రాజెక్టు పనులు మొదలుపెట్టడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు : ఈ శ్రీశైలం డాము పనిని పూర్తిచేయడానికి రెగ్యులేటర్ కొరకు ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ స్టోన్ వేసినపుడు రెగ్యులేటర్ నిర్మాణము వెంటనే పూర్తి చేయాలనే అనుకున్నారు. ఇపుడు యీ శ్రీశైలం కాలవల ద్వారా ఎన్ని జిల్లాలకు బెనిఫిట్ వస్తుందో మంత్రిగారు తెలియజేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా. యీ రెగ్యులేటర్ ఫౌండేషన్ స్టోన్ వేసినపుడు రెండుమూడు సంవత్సరాలలోనే యీ రెగ్యులేటర్‌ను కంప్లీటు చేయాలనే ప్రతిపాదన అపుడు ఉంది. అపుడు వాటర్ ఉంది కాబట్టి సబ్‌మెర్జ్ అయ్యే ఏరియాలు ఎక్కువ ఉంటాయి కాబట్టి రెగ్యులేటర్ పని కాస్త ఆగింది. ఈ

శ్రీశైలం రెగ్యులేటర్ పూర్తి అయితే కాలవల ద్వారా ముఖ్యంగా నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీరు అందుతుంది. అంతేకాకుండా యీ కాలువలను కదిరి, వరకూ కూడా తీసుకువెళ్లాలని ఉంది. ఆ డిటైల్స్ తరువాత తెలుస్తాయి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు : ఆ రెగ్యులేటర్ కట్టడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో మంత్రిగారు చెబుతారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఇప్పుడు వాటర్ ఉంది కాబట్టి ఆ వాటర్ ఎప్పుడు ఎండిపోతుందో అప్పుడు కాలవలమీద పనులు రెగ్యులేటరు పనులు ప్రారంభించవచ్చును. ఈ రెగ్యులేటర్ పనిని రెండుమూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని చూస్తున్నాము.

శ్రీ ఏ. నరేంద్ర : 1983-84, 1984-85 యీ రెండు సంవత్సరాలకు రు. 6 కోట్లు కేటాయించినట్లు మంత్రిగారు అన్నారు. కాని యింతవరకూ 3 కోట్ల రూపాయిలు మాత్రమే ఖర్చు అయింది. అంటే మిగతా డబ్బు 3 కోట్ల రూపాయలు ఖర్చు కాకపోవడానికి గల కారణాలు ఏమిటి? అసలు యీ శ్రీశైలం రెగ్యులేటర్‌గాని, టన్నెల్ గాని యీ పనులు ఎప్పటికి యీ ప్రభుత్వం పూర్తిచేయదలచుకుంది?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : ఈ శ్రీశైలం పథకాన్ని చేపట్టాలనే ఉద్దేశ్యంతోనే టెండర్లను పిలవడం జరిగింది. లోకల్, ఫారిన్ ఏజెన్సీల వారు యీ వర్కును టేకప్ చేయడానికి వీలు కల్పిస్తూ టెండర్లు పిలిచాము. టన్నల్స్ ద్వారా నీరును సప్లయి చేయాలుసుంటే కొన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ విషయంలో కొన్ని రిప్రజెంటేషన్స్ కూడా వచ్చాయి.

శ్రీ ఏ. నరేంద్ర : టన్నెల్స్ ఉండాలా, కాల్వల ద్వారా నీరు సప్లయి చేయాలా అనేది యిపుడు మనముందున్న సమస్య. అందువల్ల దేనికోసము మీరు డబ్బు ఖర్చుపెట్టదలచుకున్నారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : రెగ్యులేటర్ పైన, కెనాల్స్ పైన ఖర్చు చేయడానికి అయింది. అంతేకాకుండా యీ ప్రోజెక్టు ఎస్టాబ్లిష్‌మెంటు మీద కూడా ఖర్చు చేసాము. ఈ సంవత్సరం కూడా పని ప్రారంభించడానికి లోకల్, ఫారిన్ ఏజెన్సీల నుంచి టెండర్లు పిలువబడినవి. తొందరగా పనులు పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. టెండర్లు వచ్చిన తరువాత అన్ని కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నర్కెకల్) : ఈ టన్నెల్స్ త్రవ్వాలంటే 200 కోట్లు ఎస్టిమేటు వేసి, రు. 15 కోట్లకు టెండరు పిలిసే ఏమి పనులు జరుగుతాయి?

రెండవది సెంట్రల్ వాటర్ మరియు పవర్ కమిషన్‌వారికి పర్మిషన్ కొరకు పంపించారా? పంపిస్తే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు కొరకా లేక టన్నెల్స్ ద్వారా నీరు కాలువలకు అందించడానికి ప్రపోజల్స్ సెంట్రల్ వాటర్ కమిషన్ వారికి పంపారా? మరి టన్నెల్స్ త్రవ్వడలచుకుంటే రు. 200 కోట్లకు టన్నెల్స్ త్రవ్వడానికి టెండర్లు పిలుస్తారా? ఇపుడు 15 కోట్ల రూపాయల చొప్పున టెండర్లు పిలిస్తే యిది 15 సంవత్సరాలు పట్టి ఖర్చు ఎస్టిమేటు రు. 400 కోట్లకు పోతుంది. అట్లాగయినా 30 సంవత్సరాలు అయినా యీ ప్రోజెక్టు పనులు పూర్తి కావు. కాబట్టి యీ ప్రభుత్వం ఏ రూపంలో ధన సహాయం పైనుండిగాని యితర చోట్లకాని తెచ్చి యీ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తారో మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఇపుడు టన్నెల్స్ త్రవ్వడానికి రు. 200 కోట్లు కాలువలు త్రవ్వడానికి ప్రోజెక్టు కంప్లీటుకావడానికి మరొక 250 కోట్లు రూపాయలు కావాలి. మొత్తం ఎట్లాగ చూసుకున్నా 480 కోట్ల రూపాయలవరకూ అంచనాలు పెరగవచ్చు. టన్నెల్స్ ద్వారా కాలువనీరు పొలాలకు అందించడానికి ఎస్టిమేటు వేసి పర్మిషన్‌కొరకు 23-1-1985 నాడు సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారికి పంపడం జరిగింది. టన్నెల్స్ త్రవ్వడానికి పూర్తి ఇన్‌వెస్టిగేషన్ కొరకు సర్వే రీసెర్చి ఇనిస్టిట్యూట్‌వారు రిపోర్టుకొరకు పంపడం జరిగింది. దాని పైనల్ రిపోర్టుకొరకు కూడా చూస్తున్నాము. ఆ రిపోర్టు వచ్చిన తరువాత ఎక్కువనిధులు కేటాయిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : సెంట్రల్ వాటర్ అండ్ పవర్ వారితో సంప్రదించారా? బెనిఫిట్ అయ్యే విలేజెస్ ఏమిటి? ఆ వివరాలు ఇస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఆ వివరాలు సభవారికి తరువాత అందజేస్తాను.

మిష్టర్ స్పీకర్ : ఆ వివరాలు సభ్యునికి తరువాత అందజేయండి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అందజేస్తాను.

శ్రీ ఎమ్. ఓంకార్ : ఇపుడు యీ శ్రీశైలం డాము కట్టడం, పనులు వెంటనే పూర్తి చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారు. శ్రీశైలం రైట్ బ్యాంకు కెనాల్, లెఫ్టు బ్యాంకు కెనాల్ రెంటికి ఒకేసారి సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్‌నుంచి అనుమతి పొందడానికి ప్రయత్నం చేస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసారు. కాని దానికి భిన్నంగా యిపుడు పనులు జరుగుతున్నవి. దాని మూలంగా తెలంగాణా ప్రాంతంవారు తీవ్ర ఆందోళన పడుతున్నారు. కాబట్టి మంత్రిగారు యిప్పుడైనా జాప్యానికి కారణాలు ఏమిటని పరిశీలన చేయించి వెంటనే పనులు ప్రారంభింపజేస్తారా? ఒక టైములోపల యీ ప్రాజెక్టుపని పూర్తి చేస్తామని

మంత్రిగారు హామీ యివ్వాలి. 1983-84 సంవత్సరంలో పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ చైర్‌మెన్ అయ్యపురెడ్డిగారు యీ లెఫ్ట్ బ్యాంకు కెనాల్ బాన్సింగు రిజర్వాయరు కట్టడానికి ప్లాను ఆలోచించినారు. ఆ ప్రకారంగా నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు యీ లెఫ్ట్ బ్యాంకు కేనాల్ కెపాసిటీ పెంచి సర్‌ప్లస్ వాటర్‌ను రిజర్వ్ చేసుకోవడానికి వీలు ఉంటుందని అపుడు అనుకోవడం జరిగింది. ఆ పనులు విషయం ఏమి చేస్తారో మంత్రిగారు చెబుతారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : జాప్యానికి కారణాలు సభ్యులకు బాగా తెలుసు. ఎందుకంటే కొన్ని రిప్రజెంటేషన్స్ ఎస్టిమేట్సు చెంజికి రావడం లిఫ్టు ఇరిగేషనా? లేక టన్నెల్ ద్వారా నీరు సరఫరా చేయడమా అనేది పరిశీలించవలసి వచ్చింది. తరువాత టన్నెల్ ద్వారా నీరు సప్లయి చేయుడానికి ఫైనల్‌గా నిర్ణయం తీసుకున్నాము. వాటితోబాటు కాలువల కూడా జరుగుతుంది. మిగతా వివరాలు ఏమైనా సభ్యులకు కావాలంటే తరువాత అందజేస్తాను.

శ్రీ ఎం. బాగ రెడ్డి (జహీరాబాద్) : మన రాష్ట్రంలో చాలా ప్రోజెక్టులు డబ్బు లేక ప్రోగ్రెసు ఎఫెక్టు అవుతున్నవి. కాని యీ ప్రోజెక్టులకు కేటాయించిన డబ్బును కూడా ఖర్చు పెట్టలేని స్థితిలో ఉన్నాము. గౌరవనీయులైన మంత్రిగారు యిపుడు చెప్పినది ఏమిటంటే టన్నెల్ ద్వారా నీటిని సప్లయి చేయాలా, లేక లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు సప్లయి చేయాలా అనే విషయం మీద జాప్యం జరుగుతున్నదని అన్నారు. కాని అపుడు మేము డెసిషన్ తీసుకున్నది ఏమిటంటే టన్నెల్‌ను త్రవ్వాలని నిర్ణయించింది. కాని లిఫ్టు ఇరిగేషన్ విషయం యీ ప్రభుత్వం తీసుకువచ్చిన యిస్యూ మాత్రమే. ఇపుడు మంత్రిగారు చెప్పవలసింది ఏమిటంటే టెండర్సు వేటి గురించి పిలిచారు? సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారు ఆ ఎస్టిమేట్లకు పర్మిషన్ యిచ్చారా అనేది కావాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ముందుగా టన్నెల్స్ ద్వారా శ్రీశైలం దగ్గర కృష్ణనీటిని ప్రజలకు అందించాలని నిర్ణయించిన మాట వాస్తవమే. తరువాత నల్లగొండ జిల్లాలో కొంతమంది రిప్రజెంటేషన్స్ చేస్తూ టన్నెల్స్ ద్వారా అయితే స్కీము ఆలస్యం జరగవచ్చని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తక్షణం నీటిని అందించాలని రిప్రజెంట్ చేయడం జరిగింది. దానిమీద మరల ప్రభుత్వం ఆలోచన చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అఖిలపక్ష సమావేశంలో టన్నెల్స్‌కు కాలువలకు కలిపి 450 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని ప్రభుత్వం వారు అన్నారు. కాని తక్షణం నీరు అందించడానికి వీలుగా లిఫ్టు ఇరిగేషన్ కూడా తీసుకోండి అన్నాము.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : సభ్యులు తెలిపిన కొన్ని సూచనలు ప్రకారం అఖిలపక్ష సమావేశములో యిది చాలా పెద్ద కార్యక్రమం కాబట్టి వీలైనంత తొందరలో యీ పని ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది.

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి (రామాయంపేట) : శ్రీశైలం ఎడమ కాల్వ నీరు ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధి కొరకు కేటాయించడం జరిగింది. కాని యిపుడు తెలంగాణా ప్రాంతం వారికి కొంత అనుమానం వస్తున్నది. 7వ ప్రణాళికలో దీనికొరకు ఎంత కేటాయించారు? ప్రపంచ బ్యాంకునుంచి ఎంతవరకూ సహాయం అందుతున్నది యీ విషయాలు స్పష్టంగా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఈ శ్రీశయిలం ప్రాజెక్టు వర్కు చేపట్టంలో ఏ విధంగానూ జాప్యం జరగదని మనవిచేస్తున్నాను. ఇప్పటికే చాలావరకు కేటాయించిన డబ్బును ఖర్చు చేసాము. దీనికి 7వ పంచవర్ష ప్రణాళికలో ప్రొవిజన్ ఉందా అని సభ్యులు అడిగారు. దానిని 7వ పంచవర్ష ప్రణాళికలో పెట్టాలి. దానికి ముందు సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారి క్లియరెన్సు కావాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) : ఎడమ కాలువ ఏర్పాటు కావాలంటే రెగ్యులేటర్ పని పూర్తికావాలి. రెగ్యులేటర్ కట్టడానికి ప్రతి సంవత్సరం డబ్బు కేటాయిస్తున్నారు. కాని అది ఖర్చుకాక మురిగిపోతున్నది. ఇంకా డిలే చేస్తే అక్కడ భూములు, డబ్బు కూడా మురిగిపోతాయి. కాలువలలో నీరును తీసి అయినా యీ రెగ్యులేటర్ పని పూర్తి చేస్తారా? అందుకుగాను టెండర్లు పిలుస్తారా? ఎడమకాలువ కుడికాలువ రెండూ కూడా ఒకేసారి తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, శ్రీశైలం ప్రాజెక్టుపై రెగ్యులేటర్ పని యిప్పటికే దాదాపు 15 లక్షలు రూపాయలు ఖర్చుపెట్టి, పనులు ప్రారంభించాము. రెగ్యులేటర్ నిర్మాణ కార్యక్రమం జరుగుతోంది. రెగ్యులేటర్ పని మొదలు అయింది .ఇపుడు కృష్ణానదిలో ఎక్కువ ప్రవాహం ఉన్నందువల్లపనులు ఆపవలసి వచ్చింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఇపుడు ఏ పనులు ప్రభుత్వం చేపట్టింది. లిఫ్టు ఇరిగేషన్ స్కీము వర్కున్నా, లేక టన్నెల్ వర్కున్న చేపట్టిందా? ఈ పనులకు స్టాఫ్‌ను ఏమైనా ఎప్పాయింటు చేసారా?

.30 A.M. శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఒకే విధమైన పని జరగడానికి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నది. అందుకు రీసెంట్‌గా ఒక సర్కిల్ 4 డివిజన్స్

ఫారమ్ చేసి, నల్లగొండ హెడ్‌క్వార్టర్స్ పెట్టడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, నేను అడిగిన దానికి సమాధానం రాలేదు. టెండర్స్ పిలిచారు. టెండర్స్ కేటాయించారు. లెఫ్టు బ్యాంకు కెనాల్ రెగ్యులేటర్‌కు 15 లక్షలు పైనల్‌గా పెట్టి వుంటారు. లెఫ్టు బ్యాంకు వర్కు-టెండర్సు పిలిచి పని ఆపు చేయాలని, లేనట్లయితే ఎందుకు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : టెండర్సు కార్యక్రమం యింతకు ముందే పిలవడం జరిగింది. కొద్దిగా పని మొదలు అయిందని మనవిచేశాను. మిగతా కార్యక్రమం కూడా తెరపి వస్తేనే కొనసాగించడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ నర్సిరెడ్డి : అధ్యక్షా, యిపుడు మంత్రిగారు గత మూడు సంవత్సరాలలో దాదాపు 21 కోట్ల రూపాయలు యీ ప్రాజెక్టుకు ఎలాట్ చేసినట్లుగా చెప్పారు. దానికి గాను 8 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని చెపుతున్నారు. దీన్నిబట్టి ఏమి కనిపిస్తున్నదంటే యీ తక్కిన డబ్బు అంతా కూడా యీ ప్రాజెక్టు నుంచి యింకో ప్రాజెక్టుకు డైవర్టు చేయడం జరిగింది. ఏ ప్రాజెక్టుకు డైవర్టు చేశారు? ఎందుకు యీ ప్రభుత్వం డ్రాట్‌ప్రోన్ ఏరియాకు యిచ్చే నీరు ఆపవలసిన అవసరం వుంది? దీనికి ప్రయారిటీ ఎందుకు యివ్వలేదు. దీనివల్ల ప్రజలలో, దురభిప్రాయం ఏర్పడడానికి తావు వుంటుంది అని గమనించారా? ఇప్పటికైనా ఈ డబ్బు మొత్తం ఖర్చుపెట్టి అధికంగా డబ్బు కేటాయించి దీనికి ప్రాధాన్యతనిచ్చి అతి త్వరలో పూర్తి చేయడానికి పూనుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, జాప్యానికి గల కారణాలు మూడు వివరించడం జరిగింది. యికపోతే ఈ ప్రాజెక్టుకు కేటాయించిన -ఏ ప్రాజెక్టుకు డైవర్టు చేసింది వివరాలు లేవు. ఇంకొకటి మనవి చేశాను -ఈ సంవత్సరం నుంచి ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం శాయశక్తులా త్వరితగతిన...

శ్రీ సి. నర్సిరెడ్డి : ఈ డబ్బును ఏ ప్రాజెక్టుకు డైవర్టు చేశారు? యిక్కడ పని ఎందుకు ఆపవలసిన అవసరం వుంది? అది ముఖ్యమైన ప్రశ్న.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, డబ్బు ఏ ప్రాజెక్టుకు డైవర్టు చేసిన సంగతి తెలియదు. ఎందుకంటే, గత ప్రభుత్వంలో కేటాయించిన డబ్బులు అప్పటి ప్రభుత్వం దేనికి ఎడ్జస్టు చేసిందో వివరాలు లేవు.

శ్రీ ఎ. నరేంద్ర : అధ్యక్షా, డైవర్టు చేసిన మాట వాస్తవమేనా? వివరాలు లేకపోవచ్చు కాని డైవర్టు చేసిన విషయం వాస్తవమా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : బడ్జెటు ఎలకేషన్‌లో ఏ ప్రాజెక్టుకు ఎలాట్

చేసిన డబ్బులు అక్కడ ఖర్చు కాకపోతే లాప్స్ అయ్యే పరిస్థితి వుంది. వేరే ప్రాజెక్టుకు కేటాయించడం జరుగుతుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి : అధ్యక్షా, ఈ డబ్బు, ఏదైతే ప్రాజెక్టుకు కేటాయించారో యిక్కడ ఖర్చు పెట్టకుండా, ఎక్కడో దాన్ని డైవర్టు చేశారు. అంటే లేదు అంటారు, అక్కడ ఖర్చు కాకపోతే కనీసం ఈ జూరాల, భీమా వంటి వాటికి, బ్యాక్‌వర్డు ఏరియాలో వున్నవి, వాటర్ ఎలకేషన్ వున్నా, అక్కడ డబ్బులేదని ఆపి వేశారు. వేరే ప్రాజెక్టుకు డైవర్టు చేస్తారు మరి డ్రాట్‌ప్రోన్ ఏరియా, బ్యాకు వార్డు ఏరియాను నెగ్లెక్టు చేయడం ఎంతవరకు న్యాయం? దాన్ని ప్రయారిటీపై ఆలోచించడం లేదు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, ఇంతకు ముందు జూరాల ప్రాజెక్టు ప్రశ్న వేసినపుడు సభ్యులకు సూచన చేసింది. ఒకవేళ యిటువంటి నిధులు కేటాయించినపుడు, ఖర్చు కాకపోతే మా ప్రభుత్వం మాత్రం ఎక్కడ అయితే పనులు బాగా జరుగుతున్నాయో అక్కడ కేటాయించడం జరుగుతుందని - ఆ ఏరియాలో యింతకు ముందు సూచన చేశాను. మరి యిక్కడ పనులు త్వరితగతిన జరగ డానికి కారణాలు మనవిచేశాను. కాని మా ప్రభుత్వం యీ సంవత్సరం నుంచి యీ పనులు త్వరితగతిన జరగడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నదనే మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర: అధ్యక్షా, యిది చాలా ఇంపార్టెంటు అయిన కాలువ ఈ తెలంగాణా ప్రాంతం వారి మనసుల్లో అనేకమైన అనుమానాలు వారి జవాబుల వల్ల వస్తున్నాయి. మీతో మనవి చేసేదేమిటంటే మంత్రిగారిని ఆదేశించాలని – ఆల్ పార్టీ ప్రతినిధులతో తెలుగు గంగ కోసం ఏవిధంగా మీటింగు పెట్టారో అదే విధంగా పెట్టి అనుమానాలు పూర్తి చేయాలని కోరుతున్నాను. డిస్కషన్ అవుతుంటే, యింకా గంటకు అయినా కాదు. చాలా ముఖ్యమైనది. అనుమానాలకు తావు లేకుండా వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను

శ్రీ కె వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) : శ్రీశైలం ప్రాజెక్టు లెఫ్టు బ్యాంకు కెనాల్ విషయం రాష్ట్రప్రభుత్వం కమిట్‌మెంటు చేసిన తరువాత కామన్‌పాయింటు నుంచి కెనాల్ త్రవ్వడం, అందులో కొంత భాగం త్రేశారు. యిది లెఫ్టు ద్వారానో లేక, టన్నెల్ ద్వారా అనే విషయం తగాదాలో వుండి, యిన్నాళ్ళు జాప్యం చేయడం జరిగిందని చెప్పారు. వాస్తవంలో లిఫ్టు లేక టన్నెల్‌తో నిమిత్తం లేకుండా, రెగ్యులేటర్ పూర్తి చేస్తామని ఆరోజు ప్రభుత్వం హామీ యిచ్చింది. రెగ్యులేటర్ కోసం టెండర్స్ పిలిచింది. టెండర్సులో లెట్ ఔట్ చేసిన తరువాత వర్కు కొంత భాగాన్ని పూర్తి అయినాక రాష్ట్రప్రభుత్వం ఏ కారణం చేత రెగ్యులేటర్

వర్కు స్లోడౌన్ చేయమని ఆర్డరు యిచ్చింది? స్లోడౌన్ ఆర్డరు యిచ్చిన తరువాత మళ్లీ దాన్ని యిపుడు కంటిన్యూ చేయడానికి ప్రభుత్వం యిమ్మీడియేట్‌గా తీసుకున్న చర్యలు ఏమిటి? రెండవది : టన్నెల్ విషయం, ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత లోపల టెండర్సు పిలవడానికి ఉద్దేశించి ప్రభుత్వం ఇతర దేశాలలో వున్నటువంటి ఇంజనీర్స్ అభిప్రాయం కూడా తీసుకున్న విషయం వాస్తవమే అయినా టెండర్సు పిలవడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారు? తెలుగు గంగ ప్రాజెక్టు మీద 75 కోట్ల రూపాయలు మరియు కుడి ప్రాజెక్టు క్రింద 20 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి నిర్ణయం తీసుకున్నటువంటి ఈ ప్రభుత్వం యీ రోజు తెలంగాణా ప్రాంతంలో నల్లగొండ జిల్లాకు 3 లక్షల ఎకరాలు నీరు యిచ్చే లెఫ్టు బ్యాంకు కెనాల్ విషయంలో ఎందుకు అశ్రద్ధ వహిస్తున్నది. ఎందుకు నిర్లక్ష్యం చేసింది? సిడబ్లుసి ఎప్రూవల్‌తో నిమిత్తం లేకుండా తెలుగుగంగ ప్రాజెక్టు మీద యింత ఖర్చు చేస్తున్నది. లెఫ్టు బ్యాంకు కోసం ఖర్చు చేయడానికి అభ్యంతరం, అవాంతరం ఏమిటో తెలియజేయాలి?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, ఈ స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయలేదనడానికి రుజువు ఏమిటంటె, గత సంవత్సరంలో కేవలం రు 3 కోట్లు కేటాయించగా, ఈనాడు దీన్ని రు. 15 కోట్లు చేసినది ప్రభుత్వం. టెండర్సు పిలవడం జరిగిందని తెలుపుతున్నాను. రెగ్యులేటర్ కట్టడానికి పని ప్రారంభించింది. మరి సబ్‌మెర్షన్ వున్నది కాబట్టి, తెరిపి యిచ్చిన వెంటనే కార్యక్రమం మొదలు అవుతుందని మరి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ ఈ ప్రాంతంలో తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి : రెగ్యులేటర్ యొక్క కాంట్రాక్టర్సు ఎవరు? వర్కు ఆర్డరు యిచ్చారా లేదా అది చెప్పమనండి? కేవలం టెండర్సు పిలిచారు, అప్రూవ్ చేయలేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : రెగ్యులేటర్‌పై ప్రాధమిక పనులు జరుగుచున్నాయి కాంట్రాక్టర్సును పిలవడం జరుగుతుందని చెపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : నరేంద్రగారు అడిగారు, మీరు ఏదైనా ఆల్ పార్టీ మీటింగు కాల్‌వర్ చేస్తారా?

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. నరేంద్ర : మూడు కోట్లు ఖర్చు పెట్టారు. మిగతా డబ్బు అంతా ఖర్చుపెట్టకుండా టెండర్సు పిలవకపోతే తెలంగాణాకు అన్యాయం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : సభ్యులకు తెలుగు గంగ ప్రాజెక్టుపై మీటింగు పెట్టారు కాబట్టి యీ ప్రాంతం వారు మీటింగు పెట్టాలని అడుగుతున్నారు. నాకు అభ్యంతరం లేదు. పెట్టడానికి మేము ఎప్పుడూ సిద్ధమే. వారికి కావలసిన వివరాలు అప్పుడే తప్పకసరిగా యిస్తానని తెలుపుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : రెగ్యులేటర్ విషయంలో కాంట్రాక్టర్స్‌కు యిచ్చారా లేదా? కాంట్రాక్టర్స్ ఎవరు స్పష్టం చేయండి?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : యివ్వలేదు. డిపార్టుమెంటు ప్రాథమిక పనులు చేసిందని చెప్పాను. అధ్యక్షా, డిపార్టుమెంటల్ ప్రాథమిక పనులు అన్నీ చేయడం జరిగింది. రు. 15 లక్షలు ఖర్చు అయ్యాయి. మీటింగు పెట్టండి కావలసి సమాచారం అందజేస్తాను.

(అంతరాయము)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : లెఫ్టు బాంక్ కెనాల్ రెగ్యులేటర్‌కు సంబంధించి టెండర్స్ ఎన్ని రోజులలోగా ఫైనలైజ్ చేసి కాంట్రాక్టు ఇస్తారు? ఎందుకంటే టెండర్స్ ఫైనలైజ్ చేయడానికి ఎక్కువ టైం పట్టదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : రెగ్యులేటర్ వర్క్స్ మూడు కోట్ల రూపాయలు విలువైన వాటికి మే 1984లో టెండర్స్ పిలవడం జరిగింది. టెండర్స్ వేయడానికి ఎక్కువ మంది ముందుకు రాలేదు. వస్తే వెంటనే సెటిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి : ఒక సంవత్సరం ఐదు నెలలైనా టెండర్స్ ఫైనలైజ్ చేయకపోతే ఇక ఎప్పుడు ఖర్చు చేసేది?

(No answer)

Mr. Speaker : I cannot just compel him to give further answer.

Sri N. Indrasena Reddy ; Let him answer Sir. (No answer)

(అంతరాయము)

శ్రీ యం. బాగా రెడ్డి : ఈ ప్రాజెక్టు తొందరగా పూర్తి కావాలనేది గౌరవ సభ్యుల ఉద్దేశం. వర్షాకాలంలో నీరు వచ్చి పని జరగదు. అందువల్ల నీళ్లు తగ్గిపోయినప్పుడే టెండర్స్ ఫైనలైజ్ చేసి కాంట్రాక్టు ఇవ్వకుండా వర్షాకాలంలో టెండర్స్ ఫైనలైజ్ చేసినట్లయితే వర్షాకాలం కాబట్టి నీరు రావడం వల్ల పనులు జరగవు. ఒకసారి టెండర్స్ ఫైనలైజ్ కాలేదనీ, మరొకసారి వర్షాకాలమనీ పనులు ప్రారంభం కాకుండా డిలే అయ్యే అవకాశంవుంది కాబట్టి ఎన్ని రోజులలో టెండర్స్

ఫైనలైజ్ చేసి పని ప్రారంభిస్తారు? ఎందుకంటే గవర్నమెంట్ ఆఫీసర్లే పని చేయాలంటే స్లో ప్రోగ్రెస్ వుంటుంది. తమ మీదికి ఏమి వస్తుందో అని వారు తొందరగా పనులు చేయరు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటుంది, వర్క్ ప్రోగ్రెస్ కాదు. అందువల్ల ఎన్ని రోజులలో టెండర్స్ ఫైనలైజ్ చేసి కాంట్రాక్టర్లకు ఇస్తారో చెప్పాలి. ఎందుకంటే కాంట్రాక్టర్లు కూడా అరేంజ్‌మెంట్స్ చేసుకొని నీరు లేనప్పుడే పనిచేసే ఉద్దేశంతో ఉండాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఇంతవరకు ఎవరైనా టెండర్స్ ఇచ్చారా? టెండర్స్ ఇవ్వకపోతే ఫైనలైజ్ ఎట్లా చేస్తారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : మే, 1984లో టెండర్స్ పిలవడం జరిగింది. వీలైనంత త్వరలో అంటే రెండు, మూడు నెలల్లోనే టెండర్స్‌ను సెటిల్ చేయడం జరుగుతుంది. వర్క్స్ మాత్రం ఏప్రిల్ నుంచి జూన్ వరకు చేయవలసి వుంటుంది. ఇదివరకు కొన్ని టెండర్స్ వచ్చాయి.

We are awaiting for more Tenders.

శ్రీ యం. బాగారెడ్డి : 1984 మేలో టెండర్స్ వస్తే ఫైనలైజ్ చేయడానికి ఇంత జాప్యం ఎందుకు జరిగింది? డిలే అయినా కొద్ది షెడ్యూల్ ఆఫ్ రేట్స్ చేంజ్ అవుతూ ఉంటాయి కాబట్టి మళ్లీ టెండర్స్ పిలవవలసి వస్తుంది. దానివల్ల మరింత జాప్యం జరుగుతుంది కదా?

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి : టెక్నికల్ యాస్పెక్ట్సు అన్నీ ఫైనలైజ్ అయ్యాకే టెండర్స్ ఫైనలైజ్ చేయడం జరుగుతుంది.

(అంతరాయము)

శ్రీ ఎ. నరేంద్ర : ఇది సీరియస్ ఇష్యూ అని తమరే సెలవిచ్చారు. ఇంత సీరియస్ ఇష్యూకు ఇంత సింపుల్‌గా సమాధానం చెపితే ఎలా? తెలంగాణాలోని మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు అత్యవసరమైన ప్రాజెక్టు ఇది, అలాంటప్పుడు పూర్తి సమాచారంతో వచ్చి సమాధానం చెపితే సంతృప్తికరంగా ఉంటుంది. తమరు అన్నట్టు ఒక మీటింగ్ పెట్టుకొని వివరాలు మాట్లాడుకొందాం.

Mr. Speaker ; He has already agreed for the Meeting.

తొందరలో పెట్టుకోవాలి.

శ్రీ ఎ. నరేంద్ర : 1984 మేలో టెండర్స్ పిలిచినా ఇంతవరకూ ఫైనలైజ్ చేయలేదంటున్నారు. ఇక 13 లక్షల రూపాయలు వర్క్స్ కోసం ఖర్చుపెట్టా

మన్నారు. 1984-85లో కేవలం 15 లక్షల రూపాయలు ఖర్చు పెడితే ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు లయ్యే ప్రాజెక్టు ఎప్పటికి అవుతుంది?

(శ్రీ ఎం. పి. మైసూరా రెడ్డి : తదితర గౌరవ సభ్యులు తమ స్థానాల్లో నిలబడి తమకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు)

(Interruptions)

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, తమకు తెలుసు, లెఫ్టు కెనాల్ తెలంగాణాకు ఎంత ప్రాముఖ్యమైందో రైట్ కెనాల్ రాయలసీమకు అంత ప్రాముఖ్యమైంది. రాయలసీమకు జరగవలసినంత అన్యాయం జరుగుతూనే ఉంది. అదే అన్యాయం ఈ సభలో కూడా జరిగితే ఇక మీకు కాకపోతే ఎవరికి చెప్పుకోవాలి? అనుబంధ ప్రశ్నలకు మాకు ఐదు నిముషాలే టైము ఇచ్చారు : తెలంగాణా సోదరులకు అరగంట టైం ఇచ్చారు.

(ఈ సందర్భంలో శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి, శ్రీ ఎ. నరేంద్ర ప్రభృతులు నిలబడి తీవ్రమైన అభ్యంతరాన్ని తెలియజేసారు)

Sri N. Indrasena Reddy ; Sir, we are objecting to such a comment. There should not be regional feelings.

శ్రీ ఎ. నరేంద్ర : ఈ విధమైన ఆరోపణ మంచిది కాదు.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట్) : బాగా రెడ్డిగారికి మనవిచేస్తున్నాను, వారి సభ్యులకు చెప్పి ఇది ఉపసంహరించుకోవాలి.

(Interruptions)

శ్రీ ఎ. నరేంద్ర : ఇది చాలా అభ్యంతరకరమైంది.

(Interruptions)

Mr. Speaker : I request all the Members to take their seats.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు : అవసరమైతే రైట్ కెనాల్‌కు సంబంధించి కూడా మీటింగ్ పెట్టించండి.

మిష్టర్ స్పీకర్ : యస్.

(అంతరాయము)

Mr. Speaker : In fact, if I am correct, I have been giving opportunity impartially to all the Members. Today also I have allowed several supplementaries at the cost of other questions. If

you do not have patience. I cannot do any thing. Whenever the State's interests come up for discussion, I am allowing more time. The discretion of allowing a Member to speak is with me. A Member just standing and demanding that he should be given a chance to speak is against the Parliamentary system. You can only raise your hand to catch the eye of the Speaker. It is left to the discretion of the Speaker to allow reasonable time to the Members on the subject. Now, that the Hon'ble Minister has agreed for a meeting, I am not allowing any further discussion on this subject.

(Interruptions)

I have given sufficient opportunity.

(Interruptions)

You cannot compel me to give an opportunity to speak. Whenever, I feel necessary, I will give an opportunity.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : నేను ఒక్క విషయం చెప్పదలచుకొన్నాను. ఇందులో కొందరు తెలంగాణాకోసం ఉన్నారు, కొందరు రాయలసీమకు ఉన్నారు. మరి కొందరు ఇతర ప్రాంతాలకు ఉన్నారని కాదు. అసలు ఇక్కడ వెనకబడిన ప్రాంతాలు ఎక్కడ వున్నా అందరం వాటిగురించి మాట్లాడాలే కాని ఈ విధంగా రీజనల్ ఫీలింగ్స్ తెచ్చేట్టు శాసన సభలో మాట్లాడడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఇవ్వాళ తెలంగాణాకు అన్యాయం జరిగింది. రాయల సీమకు అన్యాయం జరిగింది అని ప్రాంతాలగురించి మాట్లాడితే రేపు మా జిల్లాకు అన్యాయం జరిగింది, మా తాలూకాకు అన్యాయం జరిగింది, మా గ్రామానికి అన్యాయం జరిగింది అంటే ఎట్లా? అందువల్ల మొత్తం రాష్ట్రం గురించి ఆలో చించండి. కుడి కాలువగానీ, ఎడమ కాలువగానీ, పోలవరం గానీ దేనిగురించి అయినా అన్యాయం జరిగితే దానిగురించి పోరాడాలి తప్ప తెలంగాణా, రాయల సీమ అంటే న్యాయం కాదు.

(అంతరాయము)

డా. యం. వి. మైసూరా రెడ్డి (కమలాపురం) : వైట్ పేపర్ పబ్లిష్ చేయ మనండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : ఈ హౌజ్ మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు సంబం ధించింది. ఇక్కడ ఉండే సభ్యులు కూడా మొత్తం రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడతారు తప్ప ఇక్కడ వుండే తెలంగాణా సోదరులు అనే పదాలు వాడడం It is not good and it is not in the interest of the Members.

ఇలా అంటే ఆయన మిగతా సభ్యులయొక్క ఇంటిగ్రిటీని దెబ్బతీసినవారవుతారు కనుక మీరు వారిని కోరి ఈ పదాలను రికార్డ్సు నుంచి తొలగించాలని కోరుతున్నాను. ఫలానా వ్యక్తి వెస్టెడ్ ఇంటెరెస్టుతో రీజినల్ ఫీలింగ్స్ రెచ్చగొడుతున్నాడని చెప్పడం బాగుండదని మనవిచేస్తున్నాను.

శ్రీ. ఎ. నరేంద్ర : అధ్యక్షా, ఇది మన స్టేట్ ఇంటెగ్రిటీకి సంబంధించిన విషయం. ఇప్పుడు తెలంగాణా రీజియన్ అనీ, ఆంధ్ర రీజియన్ అనీ, రాయలసీమ రీజియన్ అనీ ఒకే స్టేట్‌లో మనం అనుకుంటున్నాము. శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పినట్లు మనం రీజియన్స్ క్రింద మాట్లాడుతున్నాము. మనం రీజియన్స్‌ను సెపరేట్‌గా అనడమే కాకుండా స్టేట్ అడ్మినిస్ట్రేషన్‌లో ఆ పదాలను వుచ్ఛరిస్తున్నాము. అప్పుడు తెలంగాణా రీజియన్‌కు సంబంధించిన ఎడమ కాల్వకు అన్యాయం జరుగుతోందని అనడం పొరబాటని రాఘవరెడ్డిగారు భావిస్తే అది పొరబాటే. కొందరు గౌరవ సభ్యులు సెలవిచ్చినట్లు తెలంగాణా సోదరులకు ఎక్కువ అవకాశం యిస్తున్నారు. రాయలసీమకు అసలు ఎక్కువ అవకాశం యివ్వడం లేదు. తెలుగు గంగను ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రీజియన్స్ సమర్థిస్తున్నాయి. దానికి సంబంధించి పోరాటానికి కూడా సిద్ధంగా వున్నారు. ఏదయినా త్వరగా పూర్తి చేయాలని అనుకుంటున్నారు. అలాగే రాయలసీమ సోదరులు ఎడమ కాల్వను త్వరితగతిన పూర్తి చేయడం లేదని, తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతోందని బాధను, భావాన్ని వ్యక్తం చేస్తున్నారు. దాన్ని సమర్థించవలసిందే. ఇలాంటి ఫీలింగ్స్ తెచ్చి తెలంగాణాకు సమయం యిస్తున్నారు, అనడం సభ్యులకు ఉచితం కాదు. అధ్యక్షా, మీకు మనవి చేసేది ఏమంటే దీనికి సంబంధించి ఏదయినా రికార్డులలో వచ్చినట్లయితే తొలగించాలి.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి : మేము రాయలసీమ అని గానీ, తెలంగాణా అని గానీ అనడం లేదు. ఇంతకు ముందు కొందరు సభ్యులు కుడికాల్వకు లంకె పెట్టడంతో మాట్లాడడం జరిగింది. ప్రాంతీయ అసమానతలు వున్నప్పుడు వాటిని తొలగించడానికి ప్రభుత్వం సత్వర చర్యలను చేకొపాలనేది మా వాదన. ప్రభుత్వం ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ మీద ఏ ప్రాంతంలో ఎంత ఖర్చు చేశారు అనేది, ఒక వైట్ పేపర్ సబ్‌మిట్ చేయాలనీ, ఎక్కడయితే తక్కువ ఖర్చు చేస్తారో అక్కడ ఖర్చు చేయాలనీ, మనవిచేస్తున్నాను. వైట్ పేపర్‌ను ప్రకటించే వుద్దేశం ప్రభుత్వం దృష్టిలో వుందా? లేదా? మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, మా బడ్జెటు పాలసీలోనే దీన్ని పొందుపరచడం జరిగింది. మా బడ్జెటు పాలసీలోనే ఏ ప్రాజెక్టుకు ఎంత కేటాయించింది, ఏంత ఖర్చు చేసింది పొందుపరచడం జరిగింది. కేవలం కొన్ని ప్రాంతాలను మాత్రమే దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ఆలోచన చేయడం లేదు. ఫైనాంతవరకు

ముఖ్యమైన ప్రాజెక్టులను, వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో వుంచుకొని త్వరిత గతిన పూర్తి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. ఇట్ ఈజ్ ది డిసైడెడ్ పాలసీ ఆఫ్ ది గవర్నమెంట్. దాని గురించి వేరే విధంగా ఆలోచన చేయవద్దని మనవిచేస్తున్నాను.

## Dimond Crown To Lord Venkateswar

179—

791-Q.-Sri Gangineni Venkateswara Rao (Vinukonda)—Will the Misister for Endowments and Housing be pleased to state :

a) whether the T T.D. Management decided to make a second daimond crown at a cost of Six crore rupees to Lord Venkateswara ;

b) whether the Government advised the T.T.D. Management to utilise such huge amounts to public welfare activities in the drought affected areas instead of idle investment on second diamond crown ; and

c) if so, whether the T.T.D. Management agreed to the Govrenment proposal ?

దేవాదాయి గృహనిర్మాణ శాఖామంత్రి (శ్రీ యస్ యతిరాజారావు) :

ఎ) అవునండి. ఆ కిరీటానికి సుమారు రూ. 4.52 కోట్లు ఖర్చు కాగలదని అంచనా.

బి) లేదండి.

సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

మిష్టర్ స్పీకర్ : సమాధానం టేబుల్ మీద వుంచబడింది. నో సప్లిమెంటరీస్ ప్లీజ్.

ఒక గౌరవ సభ్యుడు : ప్రజల అనుమానాలను గురించి అడగడానికి కూడా సమయం యివ్వదలచుకోలేదా, అధ్యక్షా?

మిష్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్ ప్లీజ్.

శ్రీ సి హెచ్. విద్యాసాగర్‌రావు : అధ్యక్షా, దయచేసి 180వ ప్రశ్నను పోస్టుపోన్ చేయండి. నేను ఈ విషయంలో ఆల్‌రెడీ అప్లికేషన్ యిచ్చాను.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ 180 పోస్టుపోన్.

L.A.Q. Postponed from 5-9-1985

129—

Ramachandra Reddy Commission

197-Q-Sarvasri N. Fargava Reddy, A. Lakshminarayana (Miryalaguda) and P. Venkatapathi (Sathenapalli) : Will the Minister for Home be pleased to state :

a) Whether the Report of the Ramachandra Reddy's One Man Man Police Commission be placed on the table of the House ; and

b) the details of the recommendations that were accepted and implemented and the recommendations that were accepted but not implemented and those that were rejected ?

(Ramachandra Reddy Commission Report already circulated to Members on 30-8-1985)

హోం శాఖమంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) : అధ్యక్షా, నిన్న నేను సభ వారికి హామీ యిచ్చినట్లుగా ఈ రోజున మొత్తం రికమండేషన్స్‌ను ఏవయితే మేము ఆర్డర్ చేశామో వాటిని సభ టేబుల్ మీద పెట్టడం జరిగింది. ఆ 60 రికమండేషన్స్ మాత్రమే కాకుండా యింకా నిన్న, ఈ రోజు కూడా ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకున్నది. రామచంద్రా రెడ్డిగారి కమిషన్ రిపోర్టుకు సంబంధించి రికాన్‌స్టిట్యూషన్ ఆఫ్ స్టేట్ సెక్యూరిటీ బోర్డు అని ఒక దానిని ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నది. స్టేట్ సెక్యూరిటీ బోర్డులో రిటైర్డు హైకోర్టు జడ్జి, అదే విధంగా అపోజిషన్ లీడర్, ఇతర పెద్దలతో ఒక సెక్యూరిటీ బోర్డును వేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా స్టేట్ లెవెల్‌లో యస్.ఐ. ఉద్యోగాల కొరకు ఒక రిక్రూట్‌మెంటు బోర్డును వేయా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ రిక్రూట్‌మెంటు బోర్డులో ఐ.జి. పర్సనల్, డి.ఐ.జి. రేంజ్, డి.ఐ.జి. ట్రెయినీ ఈ ముగ్గురూ వుంటారు. అదే రకంగా పోలీస్ కానిస్టేబుల్స్ విషయంలో ఐ.జి. పర్సనల్, డి.ఐ.జి. రేంజ్, డి.ఐ.జి ట్రెయినీలతో బాటు ఆ సంబంధిత జిల్లాకు చెందిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కమాండెంట్ ఆఫ్ బెటాలియన్ కూడా వుంటారు. యస్.ఐ. ఉద్యోగాలకు 21 నుండి 25 సంవత్సరాల వయసు వుండి, గ్రాడ్యుయేషన్ చేసి వుండాలి. అదే రకంగా పోలీస్ కానిస్టేబుల్స్‌కు సంబంధించి 18 నుండి 22 సంవత్సరాలవరకు వయసు వుండి, యస్‌యస్‌సి పాస్ కావలసి ఉంటుంది. రిజర్వ్ కానిస్టేబుల్స్ విషయంలో 8వ తరగతి పాస్ కావలసి వుంటుంది. 10 శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్స్ మినిస్టిరియల్ స్టాఫ్‌లో వున్న వారికి, అందులో రెండు శాతం ఔట్‌స్టాండింగ్ స్పోర్ట్స్‌మెన్‌కు నేషనల్ అండ్ ఇన్‌టర్‌నేషనల్ టోర్నమెంట్స్‌లో పార్టిసిపేటు చేసే వారికి

అవకాశం వుంటుంది. ప్రతి సంవత్సరం జనవరి మరియు జూలైలో రిక్రూట్‌మెంటు జరపడానికి నిర్ణయం తీసుకోబడింది. అబ్జెక్టివ్ టైప్‌లో రిటెన్ ఎగ్జామినేషన్ జరపడం, ఈ రకంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. రామచంద్రా రెడ్డి నివేదిక ఆధారంగా అదే విధంగా మంచి ఎఫిషియెంట్ పర్సన్‌ని ట్రయినింగ్ కాలేజికి పోస్టు చేయాలనే నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. ఈ విధంగా రామచంద్రా రెడ్డి కమిషన్ యిచ్చిన రికమండేషన్స్‌లో సుమారు 100 రికమండేషన్స్‌ను ప్రభుత్వం యాక్సెప్ట్ చేయడం జరిగింది. మిగతా ఆర్థికపరమైన వాటిని తీసుకోవడానికి పరిశీలన జరుగుతున్నది. త్రీమెన్ కమిటీ ఒకటి వుంది. దానికి హోం సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ, జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ ఈ ముగ్గురు సభ్యులు. ఈ ముగ్గురు ఆర్థికపరమైన చిక్కులను సమస్యలను పరిశీలింతారు. కనుక తప్పకుండా రామచంద్రా రెడ్డి కమీషన్ యిచ్చిన యీ యొక్క రిపోర్టు ఆధారంగా పోలీస్ అడ్మినిస్ట్రేషన్‌ను అభివృద్ధి పరచడానికి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తమ ద్వారా సభకు, గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

## RECOMMENDATIONS OF ONE MAN POLICE COMMISSION AND ITS IMPLEMENTATION

Statement to be Placed on the Table of the House Showing The Recommendations of the one man Police Commission Accepted and in Respect of which orders have been Issued.

| S.No. | Recommendation No. | Number of the G.O. and date | Brief title of the Recommendation |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | 2 | G.O.Ms.57 / 29-1-1985 | Enquiry into petitions of non-cognizable nature constitutes important unrecorded service done by the police to the community. Therefore, the Commission recommends proper recording of the petitions and the time spent by the police on each petition. |
| 2. | 3 | -do- | Community Relations Training to the Police Officers is considered as a basic input and the Commission recommends inclusion of this subject as part of training. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 3. | 4 | -do- | Organisation of 'Open House Show' by each Police station at least one in a year, when some sections of public are encouraged to visit and see for themselves the conditions under which a Police station functions. |
| 4. | 7 | -do- | The Commission recommends orgainisation of 'know Your Police Week, every year during which displays, Pectures. and special campaigns are organised to bring the police and public together This can be synchronised with the annual police sports. |
| 5. | 9 | -do- | Young people may be encourged to play in the police grounds. The Superintendent of Police who is Ex-Officio Vice-President of the District Sports Council should play a more dynamic and effective role. |
| 6. | 11 | -do- | To improve police-public relations senior level officers shonld reach citizens over radio and television under "Know Your Police". Items of interest like crime prevention etc. may be planned and presented. |
| 7. | 18 | G.O.Ms.58 / 29-1-1985 | Formal inspections by the Inspectors should be dispensed with while their monthly visits to police stations contiune and be effective. |
| 8. | 19 | -do- | The Supervisory officers must bestow more attention to visit police stations at far off places while generally they should visit all police stations by surprise frequently. |
| 9. | 20 | -do- | To the district crime meetings the station House Officers of one or two circles should be invited on a rotation basis. |
| 10. | 21 | -do- | To evaluate police performance to ensure their accountability six determinants as recommended by national Police Commission viz., prevention of |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | | | Crime, investigation of crime. law and order, traffic management, service orientation and reputation of integrity and courtesy of police, should be adopted. |
| 11. | 14 | G.O.Ms.59 / 29-1-1985 | Complaints relating to discipline, irregularities in investigation, routine commissions and commissions in the performance of duty may be enquired into by the Commanding Officers. |
| 12. | 25 | G.O.Ms.60 / 29-1-1985 | The Intalligence Branch and District Special branches should maintain basic data about the industries. |
| 13. | 26 | -do- | Police should conduct themselves with strict impartiality and deal with a variety of situations like strikes, lock-outs, gheroes, fast unto-death, etc., with strict adherence to the procedures of law amaginatively applied to a given situation. |
| 14. | 27 | G.O.Ms.60 / 29-1-1985 | Withdrawal of cases after the trouble is over should be avoided. |
| 15. | 30 | -do- | The existing provisions under IPC., Cr.P.C., District Police Act, City Police Act and A P. Prevention of Anti Social and Hazardous Activities Act, and A.P. Prevention of Dangerous Communal Offenders Ordinance/Act should be fully utilised to contain the activities of persons responsible for communal disturbances. |
| 16. | 32 | -do- | Attempts to stop music on public roads near religious places which often lead to friction should be discouraged firmly." |
| 17. | 33 | -do- | A separate cell should be created in State intelligence Branch to Collect and interpret significant data and disseminate information, on communal situation. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 18. | 34 | -do- | Competent and experienced officers should be posted to communally sensitive areas. |
| 19. | 35 | -do- | Pre-censorship of news related to communal matters should be ensured. |
| 20. | 36 | -do- | A Special investigation Cell under Crime Banch CID/CCS should be created to investigate cases arising out communal disturbances. |
| 21. | 37 | -do- | The Internal Security Scheme should be brought upto date and rehearsed periodically as already prescribed. |
| 22. | 38 | -do- | Proseution of cases against communal elements should not be withdrawn. |
| 23. | 39 | -do- | Political Executive C.M. and H.M. should hold press conference after consulting law enforcing agencies whenever a policy is to be announced regarding handling of disturbances. |
| 24. | 43 | G.O.Ms.60 / 29-1-8985 | Officers of proven ability and integrity and impartiality should be posted to communally sensitive areas. |
| 25. | 45 | -do- | Police should not hesitate to search places of worship if credible information is secured regarding storing of lethal and offensive weapons or harbouring of offenders. |
| 26. | 55 | -do- | Collection of intelligence at the District and State level on the activities of extremists thould improve. |
| 27. | 56 | -do- | Provision of National Security Act should be judiciously applied. |
| 28. | 57 | -do- | Rural masses to be enlightened by propaganda to defend themselves from extremists. Rural Home Guards should be used in the affected areas. |
| 29. | 58 | -do- | Special investigation teams should be formed for vigorous investigation of cases. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 30. | 71 | -do- | There should be an embargo on the withdrawal of criminal cases filed against students. |
| 31. | 73 | -do- | Police should sift truth from falsehood and not preceed merely on the basis of F.I.R. |
| 32. | 74 | G.O.Ms.60 / 29-1-1985 | Whenever a rioting case is reported the police investigation should clearly establish the aggressor and prosecution launched. |
| 33. | 75 | -do- | Even in initiating Security action under section 107 Cr.PC. this principle should be borne in mind. |
| 34. | 76 | -do- | History Sheets should be opened for hired assasins, with photograph, finger prints and other particulars about the individuals. |
| 35. | 77 | -do- | Continuous raids to be conducted to seize illicit fire arms and bombs. |
| 36. | 81 | -do- | Action may be taken under National Security Act and A.P. Prevention of Anti-Social and Hazardous Activities Act against factionists including externment of rabid elements. |
| 37. | 82 | -do- | A faction cell of the CB CID should be located either at Kurnool or Cuddapah to take up investigation of all important factious cases. |
| 38. | 340 | G.O.Ms.72 / 31-1-1985 | Clear instructions must be issued to all the police units to treat the Home Guards with consideration and due respect. |
| 39. | 341 | -do- | Care has to be taken to provide basic facilities including accommodation, where-ever Home Guards are on duty for more than a day. |
| 40. | 342 | -do- | One significant criticism against the present Home Guards Organisation is that all sorts of people, including anti-social elements have been admitted |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | | | without verification or check. It is necessary that people with good conduct are enrolled as Home Guards only after due verification |
| 41. | 344 | -do- | In a few instances there are complaints of high-handed behaviour and corrupt practices, against Home Guards posted on duty. Whenever such instances come to notice, the supervisory officers have to promptly remove such Home Guards from the rolls. |
| 42. | 345 | -do- | Home Guards particularly in charge of companies platoons and sections may be sent regularly to Civil Defence Training. |
| 43. | 349 | -do- | The Superintendents of Railway Police are given powers of recruiting their own constables. The strength of Police constables from each district is already specified and the recruitment to the vacancies arising from time to time, man be made accordingly. |
| 44. | 353 | -do- | The Railway authorities have to be addressed to make provision for construction of buildings for location of Police stations and out-posts wherever necessary. |
| 45. | 355 | G.O.Ms.72 / 31-1-1985 | For welfare activities, the Railway Police district must be treated on par-with any other local district. |
| 46. | 361 | -do- | The women police for the present need not be posted on night beat duties as their services can be utilised for other better purposes than beat duties. |
| 47. | 374 | -do- | The three year tenure rule must be strictly adhered to keeping the practical difficulties and the morale and motivation of police officers in mind. This ensures continuity in police administration and contributes to efficient policing in the district. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 48. | 376 | -do- | The Director General of Police and the Government should bestow greater attention on posting right men to right jobs. |
| 49. | 373 | G.O.Ms.211<br>———<br>11-4-1985 | The Superintendents of Police should not ordinarily be trasferred out of their districts within a period of three years and it is the responsibility of the Government and the Director General of Police to plan this and post suitable officers to suitable posts so as to avoid frequent transfers |
| 50. | 350 | G.O.Ms.360<br>———<br>28-6-1985 | Since the posts of Railway Sub Inspectors and Circle Inspectors are filled on transfer from local police, the D.I.G. Railways must have some choice of selecting right S.Is. and C.Is. from the panel of names sent by the Range Deputy Inspectors General of Police. It is possible only when a panel consisting of atleast double the number of existing vacancies is sent to Deputy Inspector General of Police, Railways to pick up the required number of officers. |
| 51. | 8 | G.O.Rt. 1884<br>———<br>19-7-1985 | Special Police Battalions may be encouraged to adopt a nearby village and help the community in small projects like laying roads or raising of small tank bunds etc. |
| 52. | 253 | G.O.Ms.423<br>———<br>5-8-1985 | The Armed Reserve personnel should not be deployed in 'twos' and 'threes' by splitting the section. |
| 53. | 42 | G.O.Rt. 2057<br>———<br>13-8-1985 | Special courts to be constituted to try cases arising out of communal disturbances. |
| 54. | 50 | G.O.Rt.2080<br>———<br>16-8-1985 | Personnel belonging to Government departments employed in tribal belt should be motivated by offering adequate incentives. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 55. | 144 | G.O.Rt.2095<br>20-8-1985 | Adequate supply of printed forms, registers and stationery to police station should be ensured. |
| 56. | 276 | G.O.Rt.2127<br>22-8-1985 | The special Police should not be split on operational duty into less than 1 section strength. |
| 57. | 10 | G.O.Rt 2131<br>22-8-1965 | Under section 7 of the Police Act, 1961 Special Police Officers are appointed under riot of conditions. The recommends such appoinments may be made at other times also to supplement the police force whenever necessary. |
| 58. | 275 | G.O.Rt.2143<br>23-8-1985 | Needless requisition and prolonged deployment of Special Police should be avoided. |
| 59. | 379 | G.O.Rt.2148<br>26-8-1985 | The present arrangement of compensating for working on Gazetted holidays by grant of 15 days additional surrender leave may continue. |
| 60. | 285 | G.O.Rt.2156<br>26-8-1985 | A standing Board consisting of Inspector General of Police/Deputy Inspector General of Police (Admn.), Director, Police Transport Organisation and one or two technical members from organisations like Road Transport Corporation should be constituted for condemnation of vehicles. The Board should meet once in 3 months. |
| 61. | 269 | G.O.Rt.2157<br>26-8-1985 | Sports activity should receive immediate attention in every District Armed Reseive under the proposed Police Sports Board. |

శ్రీ నాయని నరసింహా రెడ్డి (ముషిరాబాద్) : మేము ఈ రిపోర్టు కాపీలు తెలుగులో కావాలని రిక్వెస్టు చేస్తే, రెండు పేజీల రిపోర్టును కూడా తెలుగులో సప్లయ్ చేయకుండా వుంచడం అన్యాయం. తెలుగుదేశం ప్రభుత్వం తెలుగుమీద ఏ విధం అయిన అభిమానం లేకుండా వుంటోంది. పబ్లిక్ మీటింగ్స్‌లో ప్రజలలోకి వెళ్లి తెలుగుప్రజల ఆత్మగౌరవం నిలపడానికి వచ్చామంటూ చెబుతున్నారు.

తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ఏవిధంగా అసెంబ్లీలో నిలుపుతున్నారు? ఇంగ్లీష్ ద్వారానా?

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, తమరు నిన్న ఆదేశించిన విధంగా ఈ రోజు హౌస్‌లో పెట్టాలని త్వరగా టైప్ చేయించి పెట్టడం జరిగింది. అధ్యక్షా. ఈసారి నుండి తెలుగులో పెట్టిస్తాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, పేపర్లను ఇంగ్లీష్‌లో యివ్వడం జరిగింది. అలాగే పేర్లను కూడా తెలుగుగంగ, ఇంగ్లీష్ గంగ యిలా పెడితే బాగుంటుందని మనవి. అంతే కాకుండా రామచంద్రారెడ్డి కమిషన్ రిపోర్టులో హోంగార్డులకు రూ. 15/- యివ్వాలని రికమెండ్ చేశారు. అది చాలా చిన్న విషయం. హోం గార్డులుగా సుమారు 15 నుండి 20 వేల మంది దాకా పనిచేస్తున్నారు. హోం గార్డులకు రూ. 15/- యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, గౌరవసభ్యులు జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లుగా దాన్ని పరిశీలిస్తాను.

(Sri H. B. Narasagoud in the chair)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : పోలీసు కానిస్టేబుల్స్ కాని లేకపోతే ఎన్ జిస్ రిక్రూట్‌మెంట్‌లో సర్టెన్ ఫెర్సంటేజెస్ ఇస్తాము అన్నారు ; డిపార్టుమెంటల్ స్టాఫ్‌కి. ఔట్ స్టాండింగ్ స్పోర్ట్సు మెన్ కాకుండా ఎన్‌సిసి కేడెట్స్‌లో వెల్ డిసిప్లిన్డు ట్రెయిన్డు ఆఫీసర్స్ ఉన్నారు. వారి మీద ట్రెయినింగుకు ఇబ్బంది పెట్టవలసిన అవసరం లేదు. వీరికి కూడా యిస్తారు? హోంగార్డ్సులో ఏబుల్ బాడిడ్ పెరసన్స్ ఉన్నారు. వీరికి స్పెసిఫిక్‌గా రిజర్వేషన్స్ మెన్షన్ చేస్తారా? 10.00 A.M

శ్రీ వసంత నాగేశ్వరరావు : మొత్తం మినిస్టీరియల్ స్టాప్‌కి 10 శాతం రిజర్వేషన్ ఉంది. అ 10 శాతం రిజర్వేషన్‌లోనుంచి గౌరవసభ్యులు ప్రభాకరరావు చెప్పినట్లుగా 2 శాతం రిజర్వేషన్ ఔట్ స్టాండింగ్ స్పోర్ట్సుమెన్, ఎన్‌సిసి వీరందరూ వస్తారు. కానిస్టేబుల్స్ సెలక్షన్‌లో హోంగార్డ్సుకి ఇచ్చిన తరువాత తతిమా వారిని సెలక్టు చేస్తారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : రామచంద్రారెడ్డిగారి కమిషన్ సూచించిన సూచనలలో ఇప్పటికి కేసుల ఇన్‌వెస్టిగేషన్ సందర్భములో మొరటు పద్ధతులు అనుసరించబడుతున్నాయని, వీటిని మానుకోవాలని చెప్పిన సూచన ఉంది. ఇప్పటికి బుర్రకన్నా కర్రే ఉపయోగిస్తున్నారని రఆయన కర్రను ఉపయోగించకండి అనే దానిని మొరటు పద్ధతులు చూసుకోవన్నారు. దీకిని ప్రభుత్వం ఏమి ఆలోచించింది. ఈ మొరటు పద్ధతులు మారుకోవాలన్నా సూచనకు ప్రభుత్వం ఏమి చేసింది. దీనిని ఏ రూపములో అమలు జరువుతున్నారో దయచేసి చెప్పండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఇప్పుడు ఆ విషయములు లా డిపార్టుమెంట్ కన్సల్టేషన్‌లో ఉన్నాయి లా డిపార్టుమెంటుకి ప్రొసెసింగ్‌లో పంపాము. వారి నుంచి వచ్చిన తరువాత గవర్నమెంటు ఆర్డర్స్ ఇస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : కర్ర కన్నా బుర్ర ఉపయోగించండి అనే దానికి లా డిపార్టుమెంట్‌కు దేనికి? పంపినది కర్రనా, బుర్రనా?

శ్రీ వసంత నాగేశ్వరరావు : రికమండేషన్స్ అన్నిటిని లా డిపార్టుమెంట్‌కి ప్రొసెసింగ్‌కి పంపాము. వారు అడిగిన ఈ విషయములో ఇంతకు ముందే ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. పోలీసు లాకప్‌లో చిత్రహింసలు పెట్టవద్దని, ఎక్కువ కాలం డిటెయిన్ చేయవద్దని, కర్రను కాదు బుర్రనే ఉపయోగించండని చెప్పడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి : కొట్టడమా కొట్టకపోవడమా అనే దానికి లా డిపార్టుమెంటును సంప్రదించవలసి ఉందా? లా డిపార్టుమెంటును సంప్రదిస్తాము అంటున్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఆదేశాలు ఇచ్చాము. కర్ర కాదు బుర్రనే ఉపయోగించమన్నాము ఎక్కువ కాలం డిటెయిన్ చేయవద్దన్నాము.

శ్రీ ఎమ్. బాగారెడ్డి : సీరియస్ విషయాలకు హోమ్ మినిష్టరు గారు లయిటర్ వెయిన్‌లో సమాధానాలు చెపుతున్నారు. నిన్న బడ్జెట్ మీద అలాగే చెప్పారు. పోలీసులు దారుణంగా వారిష్టము వచ్చినట్లు ఆ స్టేషన్ నుంచి ఈ స్టేషన్‌కు త్రిప్పుతున్నారు. లాయర్స్ కమిషనర్స్‌గా వచ్చి సెర్చి వారంట్ తీసుకు వచ్చినా వారిని తన్ని పంపిస్తున్నారు. అటువంటి సంగతులు ప్రస్తావించాము. అప్పుడూ సమాధానం రాలేదు. వారు సమాధానం చెప్పే పద్ధతికి నేను అభ్యంతరం తెలియజేస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు : ప్రభుత్వం తరపున నేను ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా, సీరియస్‌గా పరిశీలించిన తరువాతనే ఏ విషయమైనా సమాధానంగా వస్తుంది. ఏదో తమాషాకు కాని నవ్వులాటకు గాని చెప్పే ప్రశ్న ఉత్పన్నము కాదు. ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించిన తరువాతనే ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుంది. గౌరవసభ్యుల యొక్క ఆవేదన వారు చేసేటటువంటి సూచనలు స్వీకరిస్తున్నాము. అయితే దీనికి ఇంకా ఏ రకంగా చెపితే వారు సంతృప్తి పడతారో నాకు అర్థం కావడం లేదు. నేను చెప్పే విధానము ఇదే. ఈ విషయం నేను స్పష్టముగా చెపుతున్నాను. పోలీసు లాకప్‌లో ఎక్కువ కాలం ఎవరిని నిర్బంధించవద్దని చిత్రహింసలు పెట్టవద్దని కర్ర బదులు బుర్రనే ఉపయోగించమని, జాగ్రత్తగా వ్యవహరించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీసులపై ఏ రకమైన మచ్చా

రాకుండా చూడవలసిన బాధ్యత ఉందని మా అధికారుల సమావేశములో తీవ్రంగా హెచ్చరించడం జరిగింది.

శ్రీ ఎం. బాగా రెడ్డి : రోజులు మారిపోతున్నాయి. రోజులు మారడంతో పాటు పోలీసుల బిహేవియర్, ఏటిట్యూడ్ కూడా మారవలసిన అవసరం ఉంది. పోలీసుల యొక్క రేష్ బిహేవియర్‌వల్ల పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ మున్సిపాలిటీ, పంచాయతీలకు ఎలక్టు అయిన వారు, ఎంఎల్‌ఏలు నుంచి పబ్లిక్ రిలేషన్స్ ఎట్లా పెట్టుకోవాలి అనేది కొందరు ఇంకా నేర్చుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా వారికి అన్ని ఇన్‌స్ట్రక్షన్స్ పోవలసిన అవసరం చాలా ఉందని నేను మనవి చేస్తు న్నాను. హోమ్‌గార్డ్స్ సాలరీస్ పెంచుతున్నామని శెలవిచ్చారు. సేలరీస్ పెంచి వారి సంఖ్య తగ్గించకూడదు. నాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ ఎంతవరకు కరక్టో కాని కొంతమందిని తగ్గిస్తున్నారని వచ్చింది. వారు చాలా యూజ్‌ఫుల్‌గా పని చేస్తు న్నారు. వారి సంఖ్య తగ్గించకుండా వారి సేలరీస్ పెంచేటందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు : గౌరవప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా కర్టసీ వీక్ ఒకటి పెట్టి పబ్లిక్ రిలేషన్స్ ఎట్లా ఉండాలి అనే దాని మీద ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రికమండేషన్ 7లో మేము ఇచ్చిన దానిలో సీరియల్ నెం. 4లో ఉంది. నో యువర్ పోలీస్ అని గెట్‌టుగెదర్ పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ పోలీసు అధికారులు కూర్చొని సమస్యలు అర్థం చేసుకొనే దానికి సదవగాహన కోసం ఏర్పాటు చేయ మని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. హోమ్‌గార్డ్స్ విషయం బాగా రెడ్డిగారు చెప్పారు. వారికి రు. 8 నుంచి రు. 15 లు హెచ్చించే విషయం పరిశీలనలో ఉంది, వారి సంఖ్య 11 వేల నుంచి తగ్గించమని హామీ ఇస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) : రామచంద్రా రెడ్డిగారి కమిషన్ రిపోర్టులో అత్యధిక భాగం పోలీసు వ్యవస్థకు ఉపకరించి ఉండడంతోపాటు అసలు ఈనాడు సమాజములో పోలీసు వ్యవస్థ ఎందుకు నిర్వీర్యమైపోతూ ఉన్నదో, ఎందుకు సమస్యలు పరిష్కరించలేకపోతున్నదో దానికి వారి రికమండేషన్ ఎక్కడా కనపడడం లేదు. ఇప్పుడు ప్రభుత్వం పరిశీలిస్తోంది, చేయబోతున్నారు అన్నారు. పోలీసులు ప్రధానంగా కర్రనే ఉపయోగిస్తున్నారు. మంత్రిగారు బుర్రనే ఉపయోగించమని చెప్పాము కర్రకు బదులు అన్నారు. మేము అసలు బుర్రనే ఉపయోగించమంటున్నాము. కేవలం దండనపైనే ఆధారపడే పద్ధతులు ప్రధానంగా చలామణి అవుతున్నాయి. కాబట్టి ఏదో ఒక స్థాయిలో ముఖ్యముగా జిల్లా స్థాయిలో ప్రజల చేత ఎన్నుకోబడిన జిల్లా ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీలు, జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీలలో పోలీసు కార్యక్రమాలను కూడా పర్యవేక్షించడానికి చట్టబద్ధమైన అధికారం ఎన్నుకోబడిన కమిటీలకు ఇస్తారా? అది కూడా వారిపైన

అజమాయిషీ చేయడానికి, చెకప్ చేయడానికి, వారు చేసిన తప్పులను విమర్శించ డానికి ఒక విధానముగా ఉంటుంది. ఆ మాత్రం మీరు ప్రయోగాత్మకంగా చేస్తే ప్రజాస్వామ్యాన్ని పోలీసు వ్యవస్థలో చొప్పించడానికి ప్రయత్నించడానికి మాలాంటి వారికి అవకాశం ఉంటుంది ఇది ఆలోచిస్తారా?

Sri Md. Mukarramuddin (Chairman): There is no such body in Hyderabad as District Planning Board etc. Similar arrangement should be made, so that it could be checked.

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఇక్కడ సున్నితమైన విషయం ఉంది. నిష్పక్షపాతముగా వ్యవహరించవలసిన పరిస్థితులతో పోలీసులు జిల్లా పరిషత్తులలోను ప్లానింగ్ బోర్డులలోకి వచ్చి అక్కడ ఉన్నటువంటి రెండు పార్టీల వ్యవహారాలు భిన్నాభిప్రాయాల మధ్యలో దానిని చర్చించడానికి శాంతిభద్రతల విషయాలకు ఆటంకము వస్తుందనే ఒక అభిప్రాయం ఉంది. దీనిపైన కొందరు సభ్యులు చేసిన సూచనల దృష్ట్యా దీనిని పరిశీలించడం జరిగింది. కొంత డిసిప్లిన్ ఫోర్స్‌గా లేదా మెరిట్స్ మీద పని చేయవలసిన ఈ డిపార్టుమెంట్ ఇంతకుముందు జిల్లాపరిషత్తు, ప్లానింగు బోర్డులలో ఉండాలా. లేకపోవడమా అనేది ఆలోచించినప్పుడు ఉండ కూడదనే ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది అయితే నేను రాజేశ్వరరావుగారికి ముకరముద్దీన్‌గారికి ఒక హామీ ఇస్తున్నాను. ఎస్‌పి లెవెల్ జిల్లాలో, అదేరకంగా డిఎస్‌పి లెవెల్, ఇక్కడ కమిషనర్, డిసిపి లెవెల్లో అడ్వయిజరీ కమిటీలు ఫారమ్ చేయించి అడ్వయిజరీ కమిటీలు చేసిన సూచనలు, అక్కడ జరిగే అట్రాసిటీస్, అక్కడి ప్రజలకు ఆటంకాలు, ఇబ్బందులు కలుగుతే ఆ అడ్వయిజరీ కమిటీలలో సూచించుకొనే రీతిగా ఆ సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వమునకు అభ్యంతరం ఉండదు, ఆక్షేపణ ఉండదు. కాని ఈ జిల్లా పరిషత్తు, ప్లానింగు కమిటీ లలో పోలీసు ఆఫీసర్స్‌ను తీసుకువచ్చి అక్కడ చర్చించే దానికి ఉన్న కేసుల దర్యాప్తు దృష్ట్యా అది మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి ఆల్ పార్టీస్‌తో కూరుకున్న ఎడ్వైజరి కమిటీని ఫారమ్ చేస్తారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు : అన్ని పార్టీలలో కూడిన ఎడ్వైజరి కమిటీ ఫారమ్ చేస్తాము.

Sir Mohd. Mukerramuddin : Sir, in the State and city there are various branches of Police. For all branches a Committee should be constituted.

Chairman : About this, all the Members had discussed yesterday at length. Again we are discussing here at length now, Only

on Ramachandra Reddy's Report there are some clarifications. So, I am going to the next question. Again, it is a postponed question Please don't waste time. I am going to the next question.

L.A.Q. Postponed from 29-8-1985

Constitution of Water Boards

113—

295-Q.-Sri K. Nageswar Rao (Kothagudem): Will the Minister for Municipal Administration be pleased to state .

a) whether there is any proposal to constitute Water Boards for major cities in the State as in Uttar Pradesh and Tamil Nadu States so that financial assistanc could be secured from the World Bank and other funding Organisations for implementation of water supply schemes ; and

b) if so, the names of the cities for which the said water boards will be constituted ?

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ కె. కళా వెంకట్రావు) :

ఎ) అవునండి.

బి) హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలు.

శ్రీ కె. నాగేశ్వరరావు : అయితే ఈ బోర్డులు పని చేస్తున్నాయా ఎప్పటి నుండి చేస్తున్నాయి? ఈ మధ్య కలకత్తాలో మేయర్ల కాన్ఫరెన్స్ జరిగినప్పుడు పెద్ద పెద్ద పట్టణాలలో కాకుండా చిన్న చిన్న పట్టణాలలో కూడా ఈ డబ్బును ఉపయోగించటానికి తీర్మానించినట్లు వార్తలు వచ్చాయి. అది నిజమా?

శ్రీ కె. కళావెంకటరావు : కలకత్తాలో మేయర్స్ కాన్ఫరెన్స్ జరిగిన మాట, వరల్డు బ్యాంక్ అసిస్టెన్స్ గురించి చెప్పింది నిజమే. జంటనగరాలలో ఈ బోర్డు కాన్‌స్టిట్యూషన్ గురించి కౌన్సిల్ ఆవ్ మినిష్టర్స్ ముందు పెట్టటం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. బాల్ రెడ్డి (కారవాన్) : నగరానికి గంగాజలాలను తరలిస్తామని హైదరాబాదు బోర్డు ఒక పథకం తయారుచేసిందని తెలుస్తున్నది. ఆ పథకానికి అయ్యే ఖర్చు ఎస్టిమేషన్ ఎంత?

శ్రీ కె. కళా వెంకటరావు : అధ్యక్షా, హైదరాబాదు సిస్టం గురించి తమరు అరగంట చర్చ ఎలౌ చేశారు. అది ఈ రోజు వస్తుంది. దానిలో వివరాలు అందచేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి : ఈ వాటర్ బోర్డు ఏర్పాటు చేయడం మేజర్ పట్టణాలకే కాకుండా పంచాయితీలకు, మునిసిపాలిటీలకు వర్తింపచేసి వరల్డు బ్యాంక్ సహాయం పొందేటట్లు చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. కళా వెంకటరావు : వరల్డు బ్యాంక్‌వారు ఇచ్చిన హామీని పురస్కరించుకొని చిన్న మునిసిపాలిటీలకు కూడా వర్తింపచేయాలనే కుతూహలం ప్రభుత్వానికి వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి : రాయలసీమలో కాని, నెల్లూరు జిల్లాలో కాని వర్షాలు లేక మంచినీరు దొరకని పరిస్థితులు వున్నాయి కనుక వాటర్‌బోర్డ్సు ఏర్పాటు చేసి వరల్డు బ్యాంక్ సహాయం స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీలకు ప్రధానంగా వర్తింప చేయటానికి వెంటనే చర్యలు తీసుకొంటారా?

శ్రీ కె. కళా వెంకటరావు : గౌరవసభ్యుల సూచన పరిశీలిస్తాము.

శ్రీ ఎన్. గాదిలింగప్ప (గుత్తి) : గుంతకల్లులో వాటర్ రిజర్వాయర్ ట్యాంక్ నాలుగు సంవత్సరాల క్రితం మొదలుపెట్టారు. ల్యాండ్ ఎక్విజిషన్ జరిపి పబ్లిక్ హెల్త్ వారికి ఇచ్చామన్నారు. పని ఇంతవరకూ చేపట్టలేదు. భూమి యజమానులకు ఇంతవరకు డబ్బు ఇవ్వకపోవడం వల్ల వారు కోర్టుకు వెళ్ళే అవకాశం వుంది. రైతులు మాకు రిప్రజెంటేషన్సు ఇచ్చారు. వారు కోర్టుకు వెడితే ఇంకా ఆటంకం కలుగుతుంది కనుక త్వరగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. కళా వెంకటరావు : సభ్యులు చేసిన సూచన పరిశీలించి చర్యలు తీసుకుంటాము.

శ్రీ వి. శ్రీరాములు : తెలంగాణాలో వరంగల్లు ప్రధాన పట్టణం, అక్కడ నీటి ఎద్దడి ఎక్కువగా వుంది. వరంగల్లును కార్పొరేషన్‌గా చేస్తారని తెలుగుదేశ ప్రభుత్వం వచ్చిన తరువాత పత్రికలలో వచ్చింది. అటువంటి వరంగల్ పట్టణంలో నీటి ఇబ్బందిని తీర్చటానికి అక్కడ వాటర్ బోర్డును ఏర్పాటు చేయటానికి ప్రయత్నిస్తారా?

శ్రీ కె. కళా వెంకటరావు : సభ్యులు చెప్పిన దానిని తప్పక పరిశీలిస్తాము.

శ్రీమతి ఎ. భానుమతి (విశాఖపట్టణం) : ప్రపంచంలోనే అతి ముఖ్యమయిన విశాఖపట్టణానికి వాటర్ బోర్డు ఏర్పాటు చేసే ఉద్దేశ్యం వున్నదా?

శ్రీ కె. కళా వెంకటరావు : ప్రస్తుతం అలాటి ఆలోచన లేదు, పరిశీలిస్తాము.

శ్రీ కె. వెంకటరావు (మల్లేశ్వరం) : బందరు మునిసిపాలిటికి మంచి నీటి పథకం గురించి ఏదైనా ప్రతిపాదన వున్నదా?

శ్రీ కె. కళా వెంకటరావు : బందరు మునిసిపాలిటి వాటర్ వర్క్స్ గురించి స్థానిక శాసనసభ్యులు ఒక ప్రశ్న అడిగారు. వారు లేకపోవడం వల్ల ఆ ప్రశ్న పోస్టుపోన్ అయింది. అది వచ్చినప్పుడు దానిని గురించి వివరిస్తాను.

## SHORT NOTICE QUESTION AND ANSWER

180–A

### Soda ash Factory at Masulipatnam

SNQ. 1358-K : Sri Vadde Ranga Rao (Barvar) : Will the Minister for Small Scale Industries be pleased to state :

a) Whether it is a fact that there is a proposal of the Government to construct a soda ash factory at a cost of rupees 160 crores at Masulipatnam, Krishna Dt ;

b) If so, the particulars thereof ;

c) When will it be taken up ?

చిన్న తరహా పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి) :

ఎ) అవునండీ.

బి) ఇది ఆంధ్రప్రదేశ్ పరిశ్రమాభివృద్ధి కార్పొరేషనుకు చెందిన ఉమ్మడి రంగ సంస్థ. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమాభివృద్ధి కార్పొరేషను మెస్సర్సు దంకన్స్ అగ్రో ఇండస్ట్రీస్‌ను కో-ప్రమోటరుగా ఎంపిక చేసింది. మెస్సర్సు దయల్ ఆంధ్రా కెమికల్సు లిమిటెడు అనే కొత్త కంపెనీని నమోదు చేసింది. బల్గేరియన్ కంపెనీతో సాంకేతిక సహకారం 1985, నవంబరు నాటికి పూర్తి అవుతుందని ఆశించడమయింది.

సి) 1988, డిసెంబరు నాటికి ఈ యూనిటు ఉత్పత్తిని ప్రారంభించగలదని ఆశించడమయింది.

శ్రీ ఐ. శ్రీరాములు : ఈ ఫ్యాక్టరి పెట్టడానికి లైసెన్స్, మిగిలిన వివరాలు ఎప్పుడు ఫైనలైజ్ అవుతాయి?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి : 1985 ఫిబ్రవరిన అనుమతి పత్రాన్ని పొందింది మెసర్స్ దంకన్స్ అగ్రో ఇండస్ట్రీస్‌ను కోప్రమోటరుగా ఎంపిక చేసింది. దీనికి ఈక్విటి క్యాపిటల్ రు. 13 కోట్లు ఐ.డి.సి ద్వారా శాంక్షన్ చేయించడం జరిగింది. దీనికి 3.2 లక్షల టన్నుల సున్నపురాయి, 3.2 లక్షల టన్నుల ఉప్పు, 1.2 లక్షల టన్నుల బొగ్గు కావలసివుంది. వాటికి కావలసిన కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగింది.

శ్రీ వి. శ్రీరాములు : దీనిని శాంక్షన్ చేసే ముందు ఆదిలాబాద్‌లో రామ గుండం ఏరియా సున్నపురాయి, బొగ్గు దొరుకుతాయని సర్వేలో తేలిందా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : ఇందుకు కావలసిన సున్నపురాయికి కార్పొ రేషన్ గుంటూరు జిల్లాలో గనిని గొలుకు తీసుకోవడం జరిగింది. మచిలీపట్నం ప్రాంతంలో 20 వేల ఎకరాలలో తీసుకోవాలనుకోవడం జరిగింది.

శ్రీ. డి. నారాయణరావు (పాతపట్నం) : ఇదేవిధంగా నౌపాడలో కూడా ఒక ప్రపోజల్ వుందా? వుంటే దానిని కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : ప్రశ్న మచిలీపట్నం గురించి అడిగారు. గౌరవ సభ్యులు చెప్పిన ప్రతిపాదన వుంటే ఆలోచిస్తాము.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి : గుంటూరు జిల్లాలో దొరికే సున్నపురాయి హై గ్రేడ్ లైమ్ కాదు. అనంతపురం, కర్నూలు జిల్లాలో మంచి రా మెటీరియల్ దొరుకు తుంది కనుక ఆ ప్రాంతాలలో ఏర్పాటు చేసే ప్రతిపాదన వున్నదా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : ఫారిన్ టెక్నాలజి, టెక్నోక్రాట్ వారు పరిశీ లించిన తరువాతనే నిర్ణయించడం జరిగింది. అనంతపురం, కర్నూలుకు సంబం ధించినది ఇందులో లేదు,

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : కర్నూలులో రాయలసీమ పేపర్ మిల్ పెట్టే ఆలోచన వున్నదా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : లేదు.

డా ఎన్. చంద్రమౌళి (చీరాల) : ఇది చాలా పెద్ద ప్రాజెక్టు కదా, దీనికి బై ప్రోడక్ట్సు ఏమైనా వున్నాయా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : ఆ వివరాలు నా వద్ద లేవు.

శ్రీ యం. ఓంకార్ : ప్రొడక్షన్ కెపాసిటి ఎంత? ఎంప్లాయ్‌మెంట్ పొటెన్షి యాలిటీ ఎంత?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : 900 మందికి ఉపాధి కల్పిస్తుంది. ప్రొడక్షన్ కెపాసిటి వివరాలు తరువాత ఇస్తాను.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి : ఇది మేజర్ ప్రాజెక్టు కనుక దీనికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెబితే బాగుంటుంది.

చైర్మన్ : మీకు సంతృప్తి కలుగకపోతే తప్పకుండా ముఖ్యమంత్రిగారు చెబుతారు.

When the Members are satisfied, it is not good always to ask the Chief Minister to give answer. Please sit down.

Chairman: Qnestion 180-B is postponed as the Minister wants some more information.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాదు) : అధ్యక్షా, మేము ఈ ప్రశ్న ఇచ్చి వారం రోజులు అయినది. ఇప్పుడు ఎందుకు పోస్టుపోన్ చేయవలసి వచ్చింది?

ఛైర్‌మన్ : మంత్రిగారు ఒక లెటర్ ఇచ్చారు.

I will tell you one thing. It may be pertaining to anybody, but the Minister wants some more information. I am asking the Minister to get the information early and place the information before the House. How many days the Minister wants time ?

మంత్రుగారూ, ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఇవ్వాండి.

శ్రీ పి జనార్ధన్ రెడ్డి : ఎప్పుడు సమాధానం ఇస్తారు?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : తొందరలో ఇన్ఫర్మేషన్ రాగానే ఇస్తాను

డా వై.ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందల) : మంత్రిగారి వద్ద ఇన్ఫర్మేషను వుంది కాని పోస్టుపోన్ చేసుకోవాలనే ఉద్దేశ్యం వుంటే అది మాకు చెప్పమనండి లేదా ఎప్పుడు వస్తుందో చెప్పమనండి.

Chairman : Please hear me. You please adhere to the discipline in the House. You please sit down.

శ్రీ వి. రామభూపాలచౌదరి : మింత్రి రాజేశంగౌట్ డిక్లరేషన్ ఇచ్చారు. క్రిమినల్ కేసుగా మంత్రిగారిపై కేసు బుక్ చేసి అరెస్టు చేయవలసి వుంది. ఇది చాలా ప్రధానమైన ప్రశ్న. దీనిని పోస్టుపోన్ చేసి మరుగు పరచాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఎప్పుడు వస్తుందో ఖచ్చితంగా ఒక డేట్ చెప్పాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, తాము ఎడ్యుకేషన్ మంత్రిగారి రిక్వెస్టుపై పోస్టుపోన్ చేశారు. ఇక దాని మెరిట్స్, డిమెరిట్స్‌పై ఇక్కడ ఇప్పుడు చర్చ అవసరం లేదు.

Chairman : I am not going in to the details.

డా వై. ఎస్. రాజశేఖర రెడ్డి : ఒక తేదీ చెప్పండి. ఈ సెషన్స్‌లోపల ఫలానా తేదీనాడు వస్తుందని స్పెసిఫిక్‌గా ఒక తేదీ చెప్పండి.

We want a specific date when it will come up please ?

శ్రీ నాయని నర్సింహారెడ్డి : అధ్యక్షా, అది హౌస్‌లోకి వచ్చిన తరువాత హౌస్ ప్రాపర్టీ ఎట్లా పోస్టుపోన్ చేస్తారు? మీ అంతట మీరు పోస్టుపోన్ చేస్తారా?

0.30 A.M.

Chairman. Yes, I have postponed. I have full discretion I will fix a date.

శ్రీ యం. బాగారెడ్డి : అధ్యక్షా, పోస్టుపోన్ చేస్తామని మీరు నిర్ణయానికి వచ్చారు. దానికి ఏమైనా కారణాలు వుంటే మాకు సంతృప్తిగా వుంటుంది. లేకపోతే పోస్ట్‌పోన్ చేస్తే ఏడేట్‌కు తీసుకుంటారో చెబితే బాగుంటుంది.

Chairman: There is a letter from the Minister that he wanted some more information. I have allowed.

శ్రీ యం. బాగారెడ్డి : ఎప్రాక్సిమేట్‌గా డేట్ చెప్పమనండి.

Chairman: I asked the Minister as to when he could get the information.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : డేట్ ఎప్పుడో చెప్పమనండి.

చైర్మన్ : నేను అడుగుతున్నాను, వారిని-అడిగేవరకు మర్యాదగా వుండలేరా ?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : మర్యాద మాకు తెలుసు. మీరు చెప్పవలసిన అవసరం లేదు.

చైర్మన్ : అది మీరు కాపాడుకోండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఈ సమస్య కొంచెం చిక్కు సమస్య. దానిని మీరు ఏ డేట్ లేకుండా వాయిదావేస్తే చాలా అనుమానాలు వస్తాయి. ఏదో ఒక డేట్ పెట్టమనండి. ఎజండాలోకి వచ్చిన తరువాత మంత్రిగారు వాయిదా వేయించిన సాంప్రదాయం యీ హౌస్‌లో లేదు. ఒకటి రెండు రోజుల ముందు తమకు చెప్పి చేయించుకుంటే వేరే విషయం. కాని ఎజండాకు వచ్చిన తరువాత సమాచారం లేదని వాయిదా వేయడం యింతవరకు జరుగలేదు. ఎజండాకు వచ్చిన తరువాత సమాచారం ఎందుకు రాలేదు ? దానికి కారణాలు వివరించాలి. వారు ఏ తేదీనాడు చెబుతారో చెబితే బాగుంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఒకవేళ ఏదైనా ప్రశ్న హౌస్‌లో వచ్చిన తరువాత అది హౌస్ ప్రాపర్టీ అవుతుంది మినిష్టరుగారు పోస్ట్‌పోన్ చేయమని అడగడానికి లేదు. మినిష్టరుగారికి యిబ్బంది వుంటే యీ ప్రశ్నకు ఆన్సరు రాలేదు అని లెటరు వ్రాసి తమను రిక్వెస్టు చేసుకొని పోస్టుపోన్ చేయించుకోవాలి. అది చేయలేదు. కేవలం యిన్ఫర్మేషను రాలేదు గాబట్టి నేను పోస్టుపోన్ చేస్తున్నాను

మీ కన్వీనియంట్ కొరకు అని అంటే ఏట్లా? మా యిన్ఫర్మేషను-ఆల్రెడీ యిన్ఫర్మేషను వచ్చింది, కావాలని పోస్టుపోన్ చేస్తున్నారనే అభిప్రాయంవుంది. ఇన్ఫర్మేషను రాలేదు గాబట్టి ఫర్దర్ రెండు మూడు రోజుల్లో - ఆయన క్వశ్చన్స్ ఎప్పుడైతే వున్నవో ఆ రోజు-చెబుతాను అని చెప్పాలి. ఇది అల్రెడీషార్ట్ నోటీస్ క్వశ్చన్- ఏడు రోజుల్లో రిప్లయి యివ్వాలి.

**Chairman** : As the question is postponed at the request of the Minister, discussion will not be

మినిష్టరు గారు: చెప్పండి, ఎప్పుడు చెబుతారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : సరైన సమాచారం మాకు రాలేదు- పూర్తి సమాచారం మాకు రాలేదు గాబట్టి పోస్ట్‌పోన్ చేయుమని అడిగాము. తమరు తిరిగి ఎప్పుడు పోస్ట్ చెస్తే అప్పుడు చెబుతాను- సమాచారం తెప్పించుకోడానికి ప్రయత్నం చేస్తాను.

**Chairman** : Whenever it comes on the list, please be ready with all the information and giue proper reply.

శ్రీ యం బాగా రెడ్డి : మంత్రిగారు ఎప్పుడు అంటే అప్పుడు చెబుతాము అని చెబుతున్నారు. వారి టర్న్ ఎప్పుడు వస్తుందో తమకు తెలుసు-వారు అప్పుడు చెబితే బాగుంటుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు: ఇది ఆర్డినరీ క్వశ్చన్ అయితే వేరే విషయము. ఇది మంత్రిగారి సమస్య అని క్లియరుగా వచ్చింది. మంత్రిగారి సమస్య గనుక ప్రభుత్వ సమస్య. చాలామంది సభ్యులు అడుగుతున్నారు. సరైన డేట్ఎ ఫిక్స్ చేసి దానిలోపల రికార్డ్సు తెప్పించుకుంటారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : ఇన్ఫర్మేషను తెప్పించుకుంటాము. ఒక వారం రోజుల తరువాత పోస్ట్ చేయండి.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### Expenditure on Advertisements

91—

10 Q.-Sarvasri V. Ramabhoopal Choudary, R. Chenga Reddy, **Kudipudi Prabhakara Rao and K. Venkateswara Rao : Will the Chief Minister be pleased to state :**

a) the amount spent by Director, Information and Public Relations Department on advertisements of State Government Welfare scheme from November, 1983 to October, 1984; and

b) the amount spent on the said schemes from November, 1984 to March, 1985 ?

A—

a) Rs. 25,54,732.15.

b) Rs. 10,53,292.85.

## Computer Centre at Hyderabad

92—

550 Q.—Sri G. Venkateswara Rao : Will the Chief Minister be pleased to state :

a) whether the Government have decided to establish a main frame computer centre in Hyderabad city :

b) if so, the estimated expenditure for such a centre.

c) whether any aid from foreign agencies is available for its construction ; and

d) if so, the details of such aid ?

A—

a) i) No. Sir. There is no proposal to establish a Main Frame Computer Centre in Hyderabad city to serve the State

ii) But a Multi-Terminal time sharing Mini Computer is being set up in the Secretariat with terminals to certain important user departments. The project for the establishment of the above Mini Computure in the Secretariat is entrusted to Institute of Public Enterprise on a turn-key basis who are consultants for the Government on Computer Technology.

iii) The Government of India, Department of Electronics are Separately contemplating the establishment of a Super Computer in Hyderabad City for the All India Computer network.

b) i) Since there is no proposal to set up a Main Frame Computer centre by the State Government in Hyderabad City, the question of expenditure on it does not arise.

ii) Regarding the establishment of a Mini Computer in the Secretariat, the expenditure is estimated at Rs. 36.55 lakhs,

c) No, Sir.

d) Does not arise.

## A.P. Minorities Finance Corporation

93—

959 Q.-Sri Mohd Jani : Will the Chief Minister be pleased to state :

a) whether representation has been given to all the regions to serve on the Andhra Pradesh Minorities Finance Corporation ; and

b) if not, the reasons therefor ?

A—

a) Yes, Sir.

b) Does not arise.

## Motor Vehicles in the State

94—

903 Q.-Sri V. Narayana Rao : Will the Minister for Transport, Roads and Buildings be pleased to state :

a) the total number of motor vehicles in the year 1975 in our state ;

b) the number of vehicles at present ;

c) whether the steength of the staff of the State Transport Authority has been increased in proportion to the increase of the vehicles ,

d) if not, the reasons therefor ;

e) whether it is a fact that the Government are sustaining crores of rupees loss on account of inadequate staff ; and

f) if so, the steps taken by the Government to appoint adequate staff.

A—

a) The total number of Motor Vehicles in the State as on 31-3-1975 was 1,51.185.

b) The number of vehicles as on 31-3-84 is 5,17,842,

c) Though not proportionate to the increase in the vehicles, the strength of staff of Transport Department has been increased

now and then. During the years 1983 and 1984 as many as 121 posts of Motor Vehicles Inspectors/Assistant Motor Vehicles Inspectors have been sanctioned in order to strengthen the Transport Department.

d) Does not airse. However due to the economy measures adopted by the Government, some more additional posts could not be sanctioned.

e) No. Sir. However there is a scope for realisation of some more revenue to the State if additional staff is sanctioned.

f) The proposals received from the Transport Commissioner for sanction of additional staff to the Transport Department are under examination of the Government.

### Transfer of Panchayati Raj Roads to Roads and Buildings Department

95—

312 Q.—Sri R. Chenga Reddy : Will the Minister for Panchayati Raj be pleased to state :

a) whether there is any proposal with the Government to transfer Zilla Parishad Roads to Roads and Buildings in Nagari and Puttur taluks ; and

b) if so, the roads so far taken up during the last two years ?

A--

a) No. Sir. There is ban on transfer of Panchayati Raj Roads to Roads and Buildings Department till the end of 1985.

b) Does not arise.

### Irrigation Wells Under D.P.A.P

96—

727 Q.-Sri C. Narsi Reddy : Will the Minister for Panchayati Raj and Rural Development be pleased to state :

a) the district-wise number of irrigation wells taken up under Drought Prone Areas Programme (DPAP) in the State in the the year 1984-85 ; and

b) the expenditure incurred therefor and what is the probable cost of each well ?

A—

a) The District wise-number of Irrigation wells taken up under Drought Prone Areas Programme (DPAP) in the State are as indicated below :

| Sl.No. | Name of District | | Bore wells | Development of Old wells | Dug wells | Inwell Bores | Infiltration Wells |
|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | | (3) | (4) | (5) | (6) | (7) |
| 1. | Ananthapur | ... | 77 | ... | ... | 21 | ... |
| 2. | Kurnool | ... | 48 | 172 | 309 | ... | ... |
| 3. | Prakasam | ... | 26 | ... | ... | ... | ... |
| 4. | Cuddapah | ... | 25 | ... | ... | ... | ... |
| 5. | Chittoor | ... | ... | ... | ... | ... | 1 |
| 6. | Mahbubnagar | ... | 15 | ... | ... | ... | ... |
| 7. | Ranreddy | ... | 12 | ... | ... | ... | ... |
| | Total | ... | 203 | 172 | 309 | 21 | 1 |

b) An expenditure of Rs. 70.13 lakhs has been incurred. The probable costs are as follows :

| | | Rupees. |
|---|---|---|
| Bore Wells | ... | 35,000 |
| Infiltration Wells | ... | 19.000 |
| In-well Bores | ... | 3,700 |
| Dug Wells | ... | 1,200 |
| Development of Old Wells | ... | 3,000 |

### Tirumala, Separate Panchayat

97—

906 Q.-Sir M. Rami Reddy : will the Minister for Panchayati Raj be pleased to state :

a) whether it is a fact that Tirumala area is a separate panchayat;

b) if so when the Panchayat Elections were held for Tirumala Panchayat ; and

c) if not the reasons therefor ?

A—

a) No Sir,

The Tirumala Hills area is not a Gram Panchayat constituted under the provisions of the Andhra Pradesh Gram Panchayat Act, 1964. The Civic Administration of Tirumala Hills area is governed under Sec. 90 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act. 1966. As per the said section the Tirumala Hills area shall be deemed to be a "Village" for the purposes of the Andhra Pradesh Gram Panchayat Act, 1964

and a "Local area" for the purpose of the Andhra Pradesh Public Health Act, 1939, and that all references to a Gram Panchayat, the Sarpanch Executive Officer or Executive authority or local authority shall be construed as references to the Executive Officer in Tirumala Hills area

According to Section 90 (1) of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1966, the Government may from time to time notify the limits of Tirumala Hills area for the purpose of Civic Administration and orders were issued accordingly in.G.O.Ms. No.1605, Revenue (Endts), dated 2-12-75.

According to Section 90 (2) (a) of the said Act, 1966, the Government may declare that any of the provisions of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 shall be extended, to be in force in Tirumala Hills area. Accordingly in G O.Ms No. 406, Panchayati Raj (Panchayats-I) Department, dated 20-4-76, certain provisions of the Andhra Pradesh Gram panchayat Act, 1964 were extended to be in force in Tirumala Hills area. This G.O. was superceded and fresh orders were issued in G.O. Ms. No. 592., Panchayati Raj (Panchayats-IV) Department, dated 25-5-78 extending certain provisions of the Andhra Pradesh Gram Panchayat Act, 1964 to Tirumala Hills area.

b) & c) Sections 3 to 53 of the Andhra Pradesh Gram Panchayat Act, 1964 relating to constitution. administration and control of Gram Panchayats have dot been extended to Tirumala Hills area. Therefore the question of conducting elections to Tirumala Hills area, does not arise.

### Stipends to Students of Fisheries Training Institutes

98—

495 Q -Sri T.S.L. Nayakar : will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

a) the monthly stipends being paid to the students of Fisheries Training Institutes in Andhra Pradesh : and

b) whether there is any proposal to enhance the said stipends :

A—

a) Rs. 75/-p.m. is being paid as stipend to the student of Fisheries Training Institutes in Andhra Pradesh.

b) Yes, Sir, a proposal is under examination.

## Milk Chilling Centre at Pathikonda

99—

1047 Q.-Sri V. Rambhupal Choudary : will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state ;

a) whether the Government are aware that the Milk Chilling centre at Pathikonda in Kurnool District is not functioning: and

b) if so the steps contemplated to make it function effectively.

A—

a) Yes Sir.

b) Due to very low milk procurement, the operation of the Mini Milk Chilling Centre at Pathikonda is uneconomical. Unless the centre because viable, it is not possible to reopen the centre The Milk procurement at the time of closure of the centre was 60 litres per day as against the installed capacity of 6,000 litres per day.

## Port Utilisation Charges

100—

614 Q.—Sri Mootha Gopolakrishna : will the Minister for Small Scale Industries, Textiles, Commerce and Marketing be pleased to state :

a) whether it is a fact that the authorities of Kakinada Port are charging Rs. 50/- per month from the small mechanised fiishing vessels ;

b) whether it is also a fact that cent percent penalty is charged for the failure to pay the amount in time ;

c) whether it is a fact that the department is forcing the poor fishermen to pay 100% penalty. for the delay in payment of dues, due to Court dispute ; and

d) if so, whether the Government consider to waive the penalty?

a) Yes Sir. As per the orders issued in G.O.Ms. No. 487, Transport, Roads & Buildings dated 29-5-79 the port authorities of Kakinada is levying Rs. 150 per quarter from the Mechanised fishing vessels owners towards port utilisation charges.

b) Yes Sir. As per condition 2 of G.O.Ms. No. 487, T.R. & B Department, dated 29-5-79 cent%penalty is being charged for failure to pay the amount in the first month of each quarter.

c) No Sir. The Port Department is not forcing the mechanised fishing boat owners to pay 100% penalty for the delay in payment of due to Court dispute.

d) In Government Memo No. 796/PI/84-2, dt. 12-6-84 orders were issued to the effect that the collection of penal amount is deferred pending a final decision in the matter from the High Court.

Encroachment of the Peemises Land of Kulsimpura High School Karwan

101—

28Q.— Sri Baddam Bal Reddy : will the Minister for Education be pleased to state :

a) whether it is a fact that some persons have encroached upon the vacant land in the primises of Kulsimpura High School in the Karwan Assembly Constituency in Hyderabad district and constructing huts ; and

b) if so, the action taken by the Government against them ?

A—

a) No, Sir.

b) Does not arise.

Krishnapuram P8oject up to K.M. Puram

102—

322 Q.-Sri R. Chenga Reddy : will the Minister for Major and Medium Irrigation be pleased to state :

a) whether there is any proposal before the Government to extend the canal of Krishnapuram Project up to K.M. Puram and D. M. Puram in Puttoor taluk of Chittoor District : and

b) if not, whether the Government will consider the proposal now ?

A—

a & b) No, Sir, As the water stored in the reservoir is just sufficient to feed the ayacut of 6,125 acres localised under the project, new ayacut can not be included under Krishnapuram Project.

## Compensation to Villagers Whose Lands Submerged Under Lower Manair Dam

103—

360 Q.–Sri Desini Chinna Mallaiah : will the Minister for Major and Medium Itrigation be pleased to state :

a) whether compensation has been paid to the people in all the villages submerged under the Lower Manair Dam in Karimnagar District ;

b) if so, the number ot villagewise persons to whom compensation has been paid and the total amount paid to all villages: and

c) if not, the reasons therefor ?

A—

a) The compensation has been paid to the lands in 20 villages coming under submergence of Lower Manair Dam Reservoir in Karimnagar District,

b) The particulars in respect of the number of persons to whom compensation has been paid and the total amount paid in the villages are detailed below village-wise :

| S.No. | Name of the Village | | Extent acquired | No of persons to whom compensation paid | Total amonnt of compensation paid |
|---|---|---|---|---|---|
| (1) | (2) | | (3) | (4) | (5) |
| 1. | Alugunur | ... | 22–20 | 83 | 26,910–80 |
| 2. | Thimmapur | ... | 33-36 | 105 | 46,455–40 |
| 3. | Hasnapur | ... | 1,632–33 | 1,157 | 91,59,342–66 |
| 4. | Karimnagar | ... | 116–26 | 250 | 48,49,888-01 |
| 5. | Yaswada | ... | 1,846–09<br>409 structures | 1,735 | 1,52,99,755-46 |
| 6. | Nustulapur | ... | 1,540–34<br>243 structures | 2,352 | 2,61,11,050-95 |

| (1) | (2) | | (3) | (4) | (5) |
|---|---|---|---|---|---|
| 7. | Nadunoor | ... | 863-13 | 2,165 | 2,18,11,614-57 |
| | | | 63 structures | | |
| 8. | Lakshmidevipally H/o Nednooor | ... | 171 structures | | |
| 9. | Sangam | ... | 2,232-05 | 3,610 | 1,74,33,532-72 |
| 10. | Panthulkondapur | ... | 1,341-03 | 3,141 | 1,00,12,336-80 |
| 11. | Canneruvaram | ... | 221-35 | 840 | 21,68,961-56 |
| 12. | Gopalpur | ... | 354-17 | 949 | 64,49,868-96 |
| 13. | Vachnoor | .. | 953-17 | 3,520 | 2,72,98,538-33 |
| 14. | Kamanpur | ... | 139-09 | 759 | 37,97,861-02 |
| 15. | Kothapally | ... | 61-04 | 74 | 4,43.546-61 |
| 16 | Kazipur | ... | 46-39 | 138 | 13,79,752-66 |
| 17. | Pothur | ... | 32-08 | 170 | 5,18,008-50 |
| 18. | Cherlapoor | ... | 4,686-04 | 914 | 79,87,315-45 |
| 19. | Elgandal | ... | 657-12 | 2,080 | 1,82,20,879-90 |
| | | | 463 structures | | |
| 20. | Chintakunta | ... | 472-15 | 497 | 59,03,118-86 |
| | TOTAL | | 16,182-04 | 24,539 | 17,89,20,739-22 |
| | | | 1376 Structures | | |

c) The reasons for non-payment of compensation to the lands are :

i) Non-completion of formalities of Land Acquisition Proceedings ;

ii) Overall resource constraints ; and

iii) Stay orders by the Courts.

Irrigated Land Under Thammileru Reservoir

104—

2-D-Q.—Sarvasri P. Venkataratnam and D. Rajasekhar ; will the Minister for Major and Medium Irrigation be pleased to state :

a) the extent of ayacut land being irrigated under Thammileru Reservoir in Krishna District ;

b) whether lands of Marlapalem village have been included in this ; and

c) if so, whether water is being supplied to the said lands ?

A—

a) 4,925 Acres.

b & c) Yes, Sir.

Separate Force for Collection on Commercial Taxes

105—

229 Q.—Sri Koneru Nageswara Rao : Will the Minister for Commercial Taxes be Pleased to state :

a) whether it is a fact that Government propose to set up a separate force for collecting Commercial Taxes during the present financial year, 1985-86 ; and

b) if so, the targeted amount proposed to be collected during the present financial year ?

A—

a) No Sir.

b) Does not arise.

Tappers Welfare Fund

106—

750 Q.—Sri R. Chenga Reddy : will the minister for Excise be pleased to state :

a) whether there are any proposals with the Government for the upliftment and Welfare of the Toddy Tappers in our State :

b) if so, the time by which these welfare measures will be implemented ; and

c) whether the details of the proposed welfare measures be placed on the Table of the House.

A—

a b & c) Yes, Sir. A proposal for creation of 'Tappers Welfare Fund' for toddy tappers, is under consideration of the Government. The Government are also considering to set up 'Plan Project' for development of plam products and for providing employment to toddy tappers and others. Wide publicity will be given as soon as the schemes are finalised.

As a measure, to help the family members of those tappers who lost their bread-earner, due to an accident on account of fall from a numbered excise tree while actually engaged in tapping, the Government have been sanctioning monetary relief. The scale of relief has been enhanced recently in G.O.Ms. Na. 145, Social welfare Department, dated 4-7-1985. The monetary relief has been raised from ms 5000, to Rs 10,000 in case of death or permanent incapaciation and from Rs, 1,000 to Rs. 2,000 in case of temporary disabilty of a tapper.

Death of a boy in Vijayawada Hospital

107—

205 Q.—Sarvasri N. Raghava Reddy and A. Lakshminarayana: will the Minister for Medical and Health be pleased to state :

a) whether the Government are aware of the death of a boy (Vasu) in the Government Hospital, Vijayawada on 7-4-1985 due to the negligence of the doctors ; and

b) if so, the action taken on the concerned ?

A—

a) No Sir. The boy died of shock and haemorrhage due to severe crush injury of the right thigh have been run over by a lorry.

b) Does not arise. The patient was well attended to by the doctors and all other avaialable para-medical staff. There was no lapse or negligence on the part of the Doctors.

Burning of Red Sanders at Rajampet

108—

142 Q.—V. Rambhupal Choudary ; will the Minister for Forests be pleased to state :

a) whether is was a fact that huge quantity of red sanders were burnt at Rajampet, Cuddapah District during the agitation in the month of August, 1984 ; and

b) if so, what is its cost ?

A—

a) Yes, Sir

b) Rs. 133.00 lakhs.

Vacant Posts of Judicial Officers

109—

1094 Q.—Sri p. Chandra Sekhar ; will the Minister for Law and Courts be pleased to state :

a) the number of judicial officers posts that are vacant now in the State ;

b) the time by which they are going to be filled ?

A—

a) 87 District Munsif Courts are vacant as on 9-8-1985.

b) Very shortly.

Recruitment of N.M. Rs. & N.T.Ms. by Municipalities ;

110—

968Q.—Sri Mootha Gopala Krishna : will the Minister for Municipal Administration be pleased to state ;

a) whether it is a fact that many Municipalities are recruiting N.M. Rs. and N.T. Ms. without obtaining permission from the Government ;

b) whether the Municipalities observing the regular procedure of recruiting them on merit basis ;

c) whether it is a fact that the Municipalities are wasting huge public funds on N.M. Rs. and N.T. Ms.: and

d) the steps proposed to be taked by the Government to prevent the same ?

A—

a) Yes, Sir. But the permission of Government is not necessary.

b) There is no prescribed procedure or rules for recruiting N.M. Rs. The question of merit does not arise, as they are only casual labour paid from contingencies and the Municipalities will engage them depending on the need and the work load.

c & d) No, Sir.

The N.M.R. Labour is engaged against the contingencies provided in the estimates for works and also against the estimates

prepared and technically sanctioned for carrying out works which are not susceptible for check measurement. They are also engaged for short periods to attend to such urgent works which are susceptible for check measurement, such as removal of silt, desilting the wells and tanks, removal of water hycinth, filling up of pot holes on the roads etc. while reviewing the staff position in the year 1983. instructions have been issued to all the Municipalities in the State to restrict the number of N.M.Rs. to the number of employed by 1-9-81 and in some cases the number of N.M.Rs. to be engaged was also fixed. The Municipal Commissioners and the Chairman, Municipal Councils in the State have already been informed in D.M.As. Office Circular Roc. No. 23365/83-2, dt. 28-4-83 that in case where engagement of N M.R. labour is a must, they shall report the matter to the Director of Municipal Administration for instructions duly explaining the reasons therefore and also explaining the nature of work and the period for which the N.M.R. labour should be engaged.

## Notice of Question of Privilege against Dr. Y.S.Rajasekhara Reddy, M.L.A.

శ్రీ ఎ. నరేంద్ర : అధ్యక్షా, మన సభలో నేను యీ రోజు బ్రిచ్ ఆఫ్ ప్రివిలేజ్ గురించి యిచ్చాను. నిన్న మొన్న సభలో జరిగినటువంటి సంఘటనలు ఏవైతే వున్నవో కాంగ్రెస్ (ఐ) నాయకులు అయిన రాజశేఖరరెడ్డిగారు లేకపోతే మిగతా కాంగ్రెస్ (ఐ) నాయకులు చేసినటువంటి ప్రవర్తన సభలో అందరి హృదయాలకు గాయం తగిలింది. లోపల గాని బయట సమాజములో గాని ఆ విధంగా ఏర్పడింది. వారు చేసినటువంటి ఆరోపణలు స్పీకరు గురించి గాని వారు మాట్లాడినటువంటి పదజాలం గాని డెమొక్రటిక్ వ్యాల్యూస్‌ను దెబ్బ తీసే విధంగా హౌస్ సాంప్రదాయాన్ని కాలదన్నే విధంగా వుంది. నేను ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేశాను. వారు హౌస్‌లోనే గాదు బయట ప్రెస్ కాన్ఫరెన్సులో స్పీకరుగారి యొక్క ప్రవర్తన గురించి స్పీకరు రూలింగు గురించి మాట్లాడడం సమంజసమా? దాని గురించి చర్చించాలని నేను మూవ్ చేశాను. దానిని సోమోటోగా తీసుకోవాలని కోరుతున్నాను.

Chairman: I received a notice of breach of privilege from Sri K. Vidhyadhara Rao, Sri A. Narendra and others.

శ్రీ యం. ఓంకార్ : అదర్స్ అంటే అందరి పేర్లు చదవండి.

చైర్మన్ : 40 మంది వున్నారు.

శ్రీ యం. ఓంకార్ : అందరి పేర్లు చదవండి

Chairman : Sarvasri K. Vidhyadhara Rao, Yerram Naidu, Buchaiah Chowdary, A. Narendra, K. Veeraiah, K, Appala Naidu, K, Ramamohan Rao, Venkat Reddy, Y. Venkat Rao, Ramnarayana Reddy, Veeraiah Chowdary, Ramani, Rajasekhar, Siva Reddy, Omkar, N. Raghava Reddy, Venkatapathi, Venkateshwar Rao, Ch. Rajeshwar Rao Rajab Ali, Ramachandra Raju, Vittal Reddy, Chinna Mallaiah, Yadagiri Reddy, M. V.Krishna Rao and others.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి . 50 మంది సభ్యులు నోటీసు యిచ్చారని చెప్పారు. సగం మంది పేర్లు చదివి సగం మందివి చదవకుంటే ఎట్లా?

చైర్మన్ : కొన్ని పేర్లు చదివానుగదా.

Chairman : "Notice under Rule 148 to raise a Question involing the Breach of Privilege of the House : An article in the evening edition of Andhra Patrika dt. 6-9-1985 reported that Dr. Y.S. Rajasekhara Reddy, Congress-I, made a specific allegation against the Speaker of the Andhra Pradesh Legislative Assembly outside the House addressing a Press Conference casting aspersions that the Speaker is one-sided, suppressing the legislative and democratic rights in the House of the Members and that the Speaker is acting like a dictator. This is clearly insulting the office of the Speaker. Any insult made to the office of the Speaker is an insult to the House and a breach of privilege of the House. We request that this notice of privilege under Rule 168 against Dr. Y.S. Rajasekhar Reddy be allowed. If not allowed, the Hon'ble Speaker may refer it to the Privileges Committee under Rule 151 (2). We are enclosing a copy of Andhra Patrika dt. 6-9-1985."

As per the procedure mentioned in the Practice and Procedure of Parliament by Sri Kaul and Shakder, when a Member seeks to raise a question of privilege against another Member, the Speaker, before giving his concent to the raising of the matter, always gives an opportunity to the Members complained against, to place before the Speaker or the House such facts as may be pertinent to the matter. Now I call Mr. Rajasekhara Reddy to speak.

శ్రీ ఎమ్. ఓంకార్ : మీరు ప్రొసీజరు చెప్పారు, బాగానే ఉంది. మూవ్ చేసినవారు ఏమి చెబుతారో చెప్పనీయండి.

Chairman : The rule says, if the allegation is against any Member, if he is present, he has got the right to express his views.

Sri M. Omker : I am not denying the right of the Member.

Chairman : First I will give opportunity to the Members who have given the notice. I will select some people and give.

శ్రీ ఎస్. అమరనాథ రెడ్డి (వాయల్పాడు) : అన్ని పార్టీలవారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి.

శ్రీ ఎమ్. ఓంకార్ : ఎవరైతే నోటీసు ఇచ్చారో వారందరూ మాట్లాడడానికి అవకాశం ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : నోటీసులో ఇచ్చిన ఆర్డరు ప్రకారంగానే మాట్లాడడానికి అవకాశం ఇస్తారా?

చైర్మన్ : ఆ ఆర్డరులో వస్తుంది.

శ్రీ ఎమ్. బాగా రెడ్డి : అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు. ఈ సబ్జక్టు ఈ రోజు ఎజెండాలో లేదు. తమరు ఇప్పుడే సెలవు ఇచ్చారు, నోటీసు ఇచ్చినవారిని ఆర్డరు ప్రకారంగా మాట్లాడడానికి అవకాశం ఇస్తానని అన్నారు. ఏ సభ్యునికి వ్యతిరేకంగా ప్రివిలేజి మోషను ఇచ్చారో ఆ సభ్యునికి కూడా ముందు చెప్పడానికి అవకాశం కల్పించాలి. దీనిమీద రూలింగు ఇవ్వాలని కోరుతున్నాను.

Chairman : The Speaker, before deciding whether the matter proposed to be raised is a question of privilege, requires the intervention of the House and whether he should give his consent to the matter in the House, may give an opportunity to the preson incriminated to express his views to the Speaker. When a Member seeks to raise a question of privilege against another Member, the Speaker, before giving his consent to the raising of the matter in the House, always gives an opportunity to the Member complained against, to place before the Speaker or the House such facts as may be pertinent to the matter. The rule is clear.

Sri K. Vidhyadhara Rao : Sir, you are quoting Practice and Procedure of Parliament by Kaul and Shakder. Rule 171 of the Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly clearly said that the Speaker, if he gives consent under Rule 168 and holds that the matter proposed to be discussed is in order, shall after the questions and before the list of business is entered upon, call the member concerned, who shall rise in his place and, while asking for leave to raise the question of privilege, make a short statement relevant thereto.

Chairman : Now the matter is against a Member of the House. I know the rules. Please take your seat.

Sri K. Vidhyadhara Rao : Under what Rule...

Chairman : My word is final

(Interruptions)

Chairman : Now I ask Mr. Rajasekhara Reddy to make a speech.

Dr. Y.S. Rajasekhara Reddy : Sir, the entire question arose when we, i.e. myself and other colleagues of mine, have given a notice of breach of privilige against the Chief Minister and requested the Speaker to allow it.

ప్రొసీజరల్ ఇరెగ్యులారిటీస్ ఉన్నాయని ఇక్కడ ప్రివిలేజ్ మోషను ఇచ్చినప్పుడు అది ప్రివిలేజ్‌కి ఎమౌంట్ అవుతుందా లేదా అని ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి నాకు ఏ విధమైన అవకాశం ఇచ్చారో అదే విధంగా మేము ముఖ్యమంత్రిగారిమీద ప్రివిలేజ్ మోషను ఇచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారిని పిలిచి ఆయన ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలి. కాని ఆ విధంగా చేయలేదు.

There is a procedural irregularity committed. దానిని గురించి జీరో అవర్‌లో మాట్లాడుతూ నేను ఏమి చెప్పానంటే Speaker cannot be a dictator. అని అన్నాను.

You con go through the past records of the Assembly for so many years. This sort of remarks were made by many great predecessors of mine in this august House and it is always found parliamentary. I never made an allegation in the House to the effect that the Speaker is a dictator. I only said and I only mentioned that the Speaker cannot be a dictator. What I mean to say is that the responsibility of the Speaker would be to protect the rights and interests of the Members and to provide the necessary safeguards for us.

అధ్యక్షా. నేను కేవలం The Speaker cannot be a dictator.

అన్న వెంటనే The Speaker said, these remarks should be expunged or have been expunged.

ఇటువంటి కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమ్ - ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీస్ మేము చెప్పినప్పుడు ప్రభుత్వం ఎప్పుడైనా ఇలా చేస్తున్నప్పుడు మేము గడచిన రెండు, మూడు వారాలలో విమర్శలు చాలా నిర్మాణాత్మకంగా - ప్రభుత్వానికి, ప్రజలకు

చాలా ఉపయోగకరంగా ఉండేటట్లు ఎన్నోసార్లు చేసినప్పుడు-అది అన్ పార్లమెంటరీ పార్లమెంటరీ అని అనుకోకుండా చాలా సార్లు మేము అన్న రిమార్క్సు ఎక్స్‌పంజ్ చేయడం జరిగింది. ఒక చిన్న ఉదాహరణ – మా లీడర్ బాగారెడ్డిగారు పది రోజుల క్రితం, ఇది దౌర్భాగ్యం అని అంటే లేకపోతే అది చాలా దౌర్భాగ్యం అని అంటే - ఇట్ ఈజ్ వెరీ అన్‌ఫార్చ్యునేట్ అని దానికి అర్థం వస్తుంది – పొలిష్డ్‌గా. దౌర్భాగ్యం ఒక కలోక్వియల్ భాష కావచ్చు. మేము కోస్తా ఆంధ్ర ప్రాంతంలో పుట్టిపోయినా – మేము మాట్లాడే భాష, మేము గర్వంగానే మాట్లాడుతాము. దౌర్భాగ్యం అనే దాన్ని మేము అన్‌పార్లమెంటరీగా తీసుకోము. అటువంటి రిమార్కు కూడా - బాగారెడ్డిగారికి ఉన్న పార్లమెంటరీ అనుభవం కూడా గుర్తించక ఎక్స్‌పంజ్ చేయడం జరిగింది. ప్రతిరోజూ లేదా ప్రతి రెండు రోజులకు ఒకసారో, మేము మాట్లాడిన మామూలు పదజాలం పార్లమెంటరీ అయిన పదజాలాన్ని కూడా అన్ పార్లమెంటరీ అని ఎక్స్‌పంజ్ చేస్తే People at large and general public of the State మరీ ముఖ్యంగా – నేను ఎవరిని రిప్రజంట్ చేస్తున్నానో, నా నియోజకవర్గం ప్రజలు నేను ఇక్కడ అసెంబ్లీలో స్పీకరునో ప్రభుత్వాన్నో చాలా అన్యాయం అయిన పదజాలంతో ప్రసంగాల్లో అస్పర్షన్ చేస్తూ తిడుతున్నానని పొరపాటుపడే అవకాశం ఉంది. నేను మనవి చేసేది టు దిస్ ఆగస్టు హౌస్ అండ్ చైర్ ఎప్పుడైనా ఒక మాట ఎక్స్‌పంజ్ చేయవలసి వచ్చినప్పుడు – అన్ పార్లమెంటరీనా పార్లమెంటరీనా అని పరిశీలించవలసి వచ్చినప్పుడు ఇంతకు ముందు రికార్డ్సు పరిశీలించండి - పర్సనల్ అస్పర్షన్స్ చేశారా అని ఆలోచించండి ఇదేమీ చూడకుండా మాట మాటకు ఎక్స్‌పంజ్ చెయడం

You cannot become a 'dictator' here. You have got a solemn responsibility to protect our rights.

అన్నాను. దాంట్లో ఏమి అన్‌పార్లమెంటరీ ఉంది, కానీ అది ఎక్స్‌పంజ్ చేయబడింది, మాట మాటకు ఇలా ఎక్స్‌పంజ్ చేస్తుంటే – ప్రజలు నన్ను పొరపాటుగా అర్థం చేసుకునే అవకాశం ఉంది కాబట్టి నేను నేరుగా నా ప్రజల దగ్గరకు వెళ్ళి – నేను ఆరుకోట్ల ఆంధ్రుల గురించి మాట్లాడలేను - కానీ నేను నా నియోజకవర్గం ప్రజలకు ఆన్సరబుల్ కాబట్టి - అల్టిమేట్ జడ్జస్ వారే కాబట్టి - వారి దగ్గిరకు వెళ్లాను తప్ప, మరొకటి ఏమీ లేదు. మీరు రికార్డ్సు నుంచి ఎక్స్‌పంజ్ చేస్తారు అది ఎక్కడా రావడానికి వీలులేదు. అందుకని మన హౌసు బయట, ఇదే ప్రెమిసెస్‌లో చెప్పడం జరిగింది – నా ప్రజల దగ్గరకు తీసుకువెళ్లడం జరిగింది. ఇది నేరమే అయితే శిక్ష వేయండి అని వారి నుంచే శిక్ష కోరుతాను గానీ ఎవరి నుంచి కాదు. నాకు ఈ ఆగస్టు హౌస్ పైన గానీ స్పీకర్ పైన గానీ చైర్‌ను గాని డిగ్రేడ్ చేయాలనే ఉద్దేశంగానీ కించపరచాలనే ఉద్దేశం గానీ లేదు.

I do give respect and always try to give all and proper respect to the Chair here.

ఎప్పుడు కూడా పొరబాటుగానన్నా అనవలసిన అవసరం లేదు అన్‌పార్ల మెంటరీ పదజాలం కానీ గత మూడు వారాలలో ఈవిధంగా ఎక్స్‌పంజ్ చేయడం జరిగింది. కానీ ప్రజలు నన్ను అపార్థం చేసుకోకూడదని - వారి దగ్గరకు వెళ్లి, వారి తీర్పు కోరడానికి వారి దగ్గరకు వెళ్లాను తప్ప నాకు వేరే దురుద్దేశం లేదు ఆపాదించవలసిన అవసరం లేదు. నేను ఎవర్నీ కించపర్చాలని చేయలేదు. ఈ ఆగస్టు హౌసును, చైర్‌ను ఎస్పర్షన్స్ గానీ అపవాదులు గానీ ఎలిజ్ చేయాలని కాదు. సందర్భం వచ్చింది కాబట్టి నేను చైర్‌ను కోరేది – ఇటువంటి పరిస్థితులు రాకుండా ఉండాలని – మాకూ బాధ్యత ఉంది – చైర్‌కు బాధ్యత ఉంది - అన్‌పార్లమెంటరీ అనాలంటే, ఏది పార్లమెంటరీ ఏది అన్‌పార్లమెంటరీ చూసి చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker : I have gone through the motion given notice of Under Rule 171, and the matter proposed to be discussed is in order. Now, I call Sri Rajeshwara Rao to speak.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, ఈ నోటీసుపైన సంతకం చేసిన వాడిగా తోటి ప్రతిపక్ష గౌరవసభ్యుడికి సంబంధించిన విషయంపైన మాట్లాడవలసిన దురదృష్టకరమైన ప్రస్తావన వచ్చినందుకు బాధపడుతూ శాసనసభలో అధికార పక్షమైనా ప్రతిపక్షమైనా పాటించవలసిన మామూలు సాంప్రదాయాలు, బాధ్యతలు అందరికి తెలుసునని నమ్ముతున్నాను. అయినప్పటికి కొన్ని సందర్భాలలో ప్రజల సమస్యలకు మనం ఆందోళన చెందుతున్న సందర్భంలో మనకు కూడా ఆందోళన, అసంతృప్తి కలుగవచ్చు. స్పీకర్ దాదాపు 300 మంది సభ్యుల సమస్యలు, ఆవేదనలు దృష్టిలో పెట్టుకొని చర్చలు నిర్వహిస్తున్న సందర్భంలో–మీకు ఉన్న విధులను, మీకు ఉన్న బాధ్యతలను నిర్వహించడంలో సునిశితంగా వ్యవహరిస్తున్నారో మాకు ఊహించడం కష్టం. చాలా మెలకువతో వ్యవహరించవలసిన పదవి అది

ప్రతిపక్షండో ఉన్నా అధికార పక్షంలో ఉన్నా అనుభవం కల్గిన వారు. 11.00 A.M.
ప్రజా ఉద్యమాలలో అనేక అనుభవాలు కల్గిన వారు ప్రజల సమస్యలు పరిష్కారం గురించి తీవ్రంగా చర్చించి అనుభవం కల్గిన వారు యింతమందిని అదుపులో పెట్టుకుంటూ వారికి అవకాశాలు యిస్తూ యెవరికీ సంతృప్తి కాకుండా ఉన్న చర్చలను సాఫీగా నిర్వహించవలసిన బాధ్యతగల అధ్యక్ష స్థానాన్ని గౌరవించి మనము దీని నిర్ణయాలు శిరసావహించితే తప్ప యీ శాసన సభ యొక్క కార్యక్రమాలు జరగజాలవు. ప్రజాస్వామ్యంలో శాసన సభకు నిర్దేశించిన. బాధ్యతలు

ప్రజాస్వామ్యం యొక్క ప్రాణం ప్రాణప్రదమైన యీ శాసన సభ యొక్క కార్యకలాపాలు నిర్వహణ మనందరికి ప్రధానమైన కర్తవ్యం. ఇటువంటి సందర్భాలలో ప్రతిపక్షంలో ఉండి చాలా బాధ్యతగా చర్చలలో దూకుతూ, తన అభిప్రాయాలు బల్లగుద్ది వాదించ కలిగే సోదరుడు, మిత్రుడు, గౌరవ సభ్యుడు రాజశేఖర రెడ్డి గారు యీ సందర్భంగా శాసనబద్ధంగా మన నిబంధనలరీత్యా, మన సాంప్రదాయాలరీత్యా నిర్ణయించబడిన కొన్ని హద్దులు గుర్తించకుండా ఆ హద్దులను అతిక్రమించి గౌరవ అధ్యక్షులు తనకు అవకాశం యివ్వలేదు కాబట్టి, తాను చెబుతున్నది వినిపించుకోలేదు కాబట్టి నియంత అని, పక్షపాత ధోరణి అని రెండే రెండుమాటలు లోపల మాట్లాడినారు. బయటకు వెళ్లి పత్రికా విలేఖరులకు చెప్పినారు. వారు యిప్పుడు చెబుతున్న సమాధానం నేను చాలా బాధ్యతగా ఆలోచించాను. సింహావలోకనం కూడా చేసినాను. "ప్రజలపట్ల నాకు బాధ్యత ఉంది, శాసనసభలో చెప్పింది యేమిటో ప్రజలకు కూడా నేను చెప్పాలి" అని పునశ్చరణ చేసినారు. ప్రజలు అంటే శాసనసభలో మనము మాట్లాడేటప్పుడు ఒక నియోజకవర్గం ప్రజల గురించే కాదు యావత్తు ఆంధ్రదేశంలో ఉన్నటువంటి ప్రజల గురించి బాధ్యత తీసికోవాలి. ప్రజలకు చెప్పవలసిన బాధ్యత తనమీద ఉందని చెప్పి, చెప్పిన మాటనే చెప్పడంవల్ల యింకా యాడింగ్ యిన్సల్టు యిన్‌జరీ జరిగిందని మరల చెప్పవలసి వస్తున్నది. ఈ పద్ధతిలో పశ్చాత్తాపం లేకుండా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అనే వైఖరితో మన వాదన కొనసాగిస్తూ ఉంటే ప్రజాస్వామ్య మనుగడ నిలబడదు. నేను కూడా మిత్రులు బాగా రెడ్డిగారితో యీ శాసనసభ ప్రాంగణంలో అడుగుపెట్టినాను. అనేక సందర్భాలలో ఆనేక అనుభవశాలురయిన స్పీకర్లతో, మంత్రులతో ముఖ్యమంత్రులతో తలపడినాను. ఢీకొన్నాను. అవిశ్వాస తీర్మానాలు ప్రతిపాదించినాను. ప్రివిలేజ్ మోషన్స్ ప్రతిపాదించినాను. దురదృష్టవశాత్తు తోటి శాసన సభ్యునిపై యీనాడు ప్రివిలేజ్ మోషన్ మువ్ చేయవలసిన దుర్గతి పట్టింది. అందుకు చాలా బాధపడుతున్నాను. అధ్యక్షస్థానంలో ఉన్న వారిని నియంత అని, పక్షపాత వైఖరి అని యీ విధంగా అధ్యక్షపీఠాన్ని కించపరచడం యింతకంటే యీనాడు ప్రజాస్వామ్యంలో పార్లమెంటు సాంప్రదాయానికి వ్యతిరేకంగా మరొకటి లేదు. అట్లాగే అయితే అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానాన్ని పెట్టే అధికారం ఉంది. అప్పుడు ఆయన అధ్యక్షునిగా ఉండేందుకు వీలులేదు. యేదో మాటలు ఎక్స్‌పంజ్ చేసినారు కదా అంటే మాటలు ఎక్స్‌పంజ్ చేయడం పార్లమెంటరీ, అన్‌పార్లమెంటరీ అది ఒక దశలో కొన్ని ఒప్పుకోవచ్చును. కాని ఎక్స్‌పంజ్ కావచ్చును, కొన్ని అన్యాయంగా ఎక్సుపంజు కావచ్చును. మనము ఒప్పుకుంటాము. కాని అధ్యక్ష పీఠాన్ని అగౌరవపరచే ఉద్దేశ్యం లేదని ఆయన అన్నారు. ఇక లోతుపాటులోకి పోవడానికి సందర్భము కాదు. ప్రివిలేజి కమిటీ ఉంది. ప్రివిలేజి కమిటీ తర్వాత

క్షుణ్ణంగా పరిశీలిస్తారు. దానికి కేసు లా ఉంది. అనుభవాలు ఉన్నాయి. అక్కడ చర్చిద్దాము. ఈవిషయం అంతా విన్నాము. పత్రికలలో చదివినాము. ఈనాడు గౌరవ శాసనసభ్యులు రాజశేఖర రెడ్డిగారు అధ్యక్షపీఠాన్ని పేరుపెట్టి పక్షపాత వైఖరిఅని, నియంత అని, డిక్టేటర్ అని చెప్పిన తర్వాత వారు యీ శాసనసభను నిర్వహించ లేరు. మన నిబంధనలో కేసు లా కూడా ప్రివిలేజు క్రింద వచ్చినప్పుడు శాసనసభలో వారి నిత్యకృత్యాలు అడ్డుకున్నప్పుడు, అభ్యంతరం పెట్టినప్పుడు తప్పకుండా అది ప్రివిలేజు అవుతుందని చెబుతున్నది. మేము సభ్యులమే కాదు. అధ్యక్షుల వారే వారి విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించడానికి వీలులేని నైతిక బరువును వేయడం జరిగింది. కనుక యే పరిస్థితిలోకూడా యీ శాసనసభ భరించడానికి వీలులేదు. కాబట్టి తక్షణమే మా విన్నపాన్ని ఆలకించి దీనిని ప్రివిలేజు కమిటీకి రిఫర్ చేయండి. అందులో చర్చించి నిజానిజాలు తెలుసుకొని అప్పుడు సభ్యులు చెప్పిన సమజాయిషీ విచారణ చేసి తగు నిర్ణయానికి వద్దాము. అక్కడ మన శాసన సభకు గౌరవం యినుమడింప చేసుకుందాము. కాని అది అట్లాగే వదిలివేస్తే యిక యీ శాసనసభకు మిగిలిన గౌరవం అంటూ యేమీ లేదు. కనుక మరొకసారి సభ్యుల అభిప్రాయాన్ని విని దీనిని ప్రివిలేజు కమిటీకి రిఫర్ చేయడం సముచితం అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఈ సభా గౌరవం మనము పాటించవలసిఉంటుంది. అదేవిధంగా ప్రజాస్వామ్య విలువలను పాటించవలసి ఉంటుంది. అట్లాగే స్పీకర్‌ను యీ సభలో యేకగ్రీవంగా ఎన్నుకున్నాము. అట్లా ఎన్నుకున్న తర్వాత గౌరవనీయులైన సభ్యులు రాజశేఖర రెడ్డిగారు పక్షపాత వైఖరి, డిక్టేటర్‌షిప్ అన్నదానికి ముందు మరొకటి కూడా ఆలోచించాలి. ఎందుచేతనంటే స్పీకరు తన వ్యాఖ్యలు తీసివేసినారు కనుక నేను ఆ విధంగా భావించి ప్రజలకు చెప్పవలసి వచ్చిందని అంటున్నారు. తమకు జ్ఞాపకం ఉండి ఉంటుంది. మొన్న నర్సింలుగారు ఇందిరా గాంధీగారి గురించి వ్యాఖ్యలు చేస్తే ఆ వ్యాఖ్యలలో తప్పు యేమీ లేదు. ఆనాడు ఏమి అన్నది కోడ్ చేస్తే అది కూడా స్పీకర్‌గారు తీసివేసినారు. అట్లాగే రాజశేఖర రెడ్డిగారు చెప్పిన దానికి పునశ్చరణ చేయడంకన్నా ఆదనంగా నేను చెబుతున్నది ఏమిటంటే రాజశేఖర రెడ్డిగారు ఉద్దేశపూర్వకంగానే చెప్పినారు. అది జనం దగ్గరకు పోవాలని చెప్పినారు. "నాకు శిక్ష వేసినా యేమి వేసినా జనమే వేయాలని నిర్ణయించుకున్నానని" చెబుతున్నారు. "నేను చెప్పింది వాస్తవం" అని సభ ముందు ఒప్పుకున్నారు, అట్లా అయినప్పుడు భాష విషయం వచ్చేప్పటికి "మా భాష ఏదో కొంత ఉంటుంది." అని అన్నారు భాషలో మాండలిక పదాలు ఉంటాయి. అది యెవరికి సందేహం లేదు. కాని మాండలిక పదాలకు మించిన పదాలు అప్పుడప్పుడు ఉపయోగించుకోవడం జరుగుతోంది. ఈ సభలో యిప్పటికే 2, 3 సార్లు అటువంటి

పద ప్రయోగం జరిగింది. తమకు తెలుసు. ఒక సందర్భంలో స్పీకర్ స్థానంలో సీతాదేవిగారు కూర్చున్నప్పుడు తల్లీ అన్నారు. తల్లీ అని అంటే, ఆ మిగతావారు తల్లీ అంటారు యేమిటని, స్పీకర్‌గారు అని అనండని అంటేతల్లీ అయినదీ, వెళ్లాం అయినది నాకు తెలుసు, తెలియకుండా లేదు, అని అన్నారు. ఆతర్వాత ఆంతకు ముందే ఒక సందర్భం లో మాట్లాడుతూ బుద్ధి ఉంగా, అనే పదం వాడినారు. ఇటు వంటివి తరచుగా వస్తున్నాయి. ఇది సభా గౌరవానికి అంత మంచిది కాదు. సభ యొక్క హుందాతనాన్ని నిలిపితే గాని సభా గౌరవం నిలబడదు. ఈ మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు ఎన్నుకున్న ప్రతినిధులు సభాధ్యక్షులుగా ఉన్నవారిని మనము శాసనసభ బయటకు పోయి ఆయనను పక్షపాత ధోరణి అని, నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని అన్న తర్వాత ఒక నిముషము కూడా ఉండడానికి వీలులేదు. ఆయన చెప్పిన దానికి ప్రొటెస్ట్ తెలిపే అధికారం ఉంది. వారి ఉద్దేశ్యాలు ఆపాదించడం సరియైనది కాదు. వారు పత్రికలకు చదివి వినిపించవలసిన అవసరం లేదు. "నేను అదీ ప్రజల ముందు పోవాలని చేసినాను" అని చెబుతున్నారు. కనుక యిది తప్పని ప్రివిలేజు కమిటీకి పోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర : అధ్యక్షా, యిది ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే మొట్టమొదటి ఘట్టం అని మన సభలో మన మధ్యన చర్చకు రావడంవల్ల తెలుస్తున్నది. బయట యేమి చేస్తున్నామనేది పత్రికలలో రానంతవరకు, బయట ప్రజానీకం మనస్సులో కాని, సభలోఉన్న సాంప్రదాయాలను పాటిస్తున్న నాయకులకు కాని కష్టంకలగదు. కాని ఈ సభలో జరిగే విషయం గురించి ఆంధ్రప్రదేశ్‌లో యావత్తు ప్రజానీకం- మనవైపు ఈనాడు చూస్తున్నది. ఆరుకోట్ల ప్రజలయొక్క సమస్యలమీద, వాటి పరిష్కారము కోసము, వారికి కావలసిన సదుపాయాలు సమకూర్చుకునేందుకు వసతులు మొదలైన విషయాలు మీద చర్చల ద్వారా మనం ఈ అసెంబ్లీలో చర్చించుకుంటూ ఉంటాము. అనుభవం కలిగిన పెద్దలు చెప్పారు-రాజశేఖర్ రెడ్డి గారు వారి ప్రవర్తన గురించి చెప్పినారు-సభలో ఈ ప్రభుత్వాన్ని సక్రమంగా సరియైన పద్ధతిలో తీసుకుని పోవలసిన ఈ సభ్యుల ప్రవర్తన - ఈ ప్రవర్తన ఎట్లాగు ఉందంటే మా అందరి సభ్యులయొక్క హృదయాన్ని పగులగొట్టే విధంగా ఉంది. ఇందాక సభ్యులు చెప్పారు-టిఫిన్లు, టీ పార్టీలు యిచ్చారు ఉదయం అని అంటున్నారు-ఆట్లాగు టీ పార్టీలకు, టిఫిన్లకు కక్కుర్తిపడేవాళ్లము కాదు-మీలాగ పదవులు కోసము పాదాక్రాంతులము అయ్యేవాళ్ళముము కాదు. ఇది బాధతో కూడిన పద్ధతి. హుందాగా నడపవలసిన సభలో నా ఉద్దేశ్యం అది కాదని త్రిప్పి మాట్లాడితే శోభిస్తుంది. కాంగ్రెసు పార్టి పరిపాలనలో 35 సంవత్సరాలుగా ప్రతిపక్షనాయకులెవరు అయినా ఈ విధంగా ప్రవర్తించారా అని అడుగుతున్నాను. వారిని చూసి

అయినా నేర్చుకోవలసిన అవసరం లేదా? రాజ్యాంగపరంగా పార్లమెంటరీ పద్ధతిలో నడుచుకోవాలి. లేకపోతే ఎవరూ క్షమించరు. దీనిని ప్రివిలేజ్ కమిటీకి రిఫరు చేయాలి. విధానసభ కార్యకలాపాల నిర్వహణలో స్పీకరు నియంతలా వ్యవహరిస్తున్నారని విలేఖరుల సమావేశములో శ్రీ వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారని అన్నారు. స్పీకర్ విశృంఖలంగా సభ్యుల హక్కులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక విలువలను కాలరాస్తున్నారని ఆయన విమర్శించారు. రాజేశ్వరరావు గారు సభ్యులకు సలహా యిచ్చారు. నియంతృత్వము అవలంబిస్తుంటే సభ్యులకు అర్థము వచ్చినట్లు తోస్తే అట్లాంటి స్పీకరుమీద నో కాన్ఫిడెన్సు ఏర్పడుతుంది అదిలేకుండా వాదించే శక్తి ఉంది. సభా సాంప్రదాయాలను పాటించి, క్రమశిక్షణతో నిలబడి వాదించే హక్కు ప్రతి సభ్యునికి ఉంది. లేదని కాదు. హక్కును పొందే పద్ధతిలో వాదించవలసినది పోయి దుడుసుతనంగా ప్రవర్తించడం, కించపరచడం వంటి పద్ధతులు చూస్తే-యావత్ ఆంధ్రులు బయట పిట్టకథలు చెప్పుకునే పరిస్థితులు వస్తాయి- దీనిని ప్రివిలేజ్ కమిటీకి రిఫరు చేయవలసిందిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ : అధ్యక్షా, గౌరవసభ్యులు రాజశేఖర్ రెడ్డి గారి వివరణ నిన్న చేసిన ప్రకటన నిన్న సాయంత్రమే ఆంధ్రపత్రికలో చూసాను. అందులో వచ్చిన పదజాలము వారు అంగీకరిస్తున్నప్పటికి నేను ఇక్కడ చదివి వినిపిస్తాను ఇది సభలో విషయం కాదు సభ బయట విలేకరులతో మాటాడిన విషయం శాసనసభలో శాసనసభ్యుల యొక్క ప్రమిస్వామిక హక్కులను స్పీకరు అణచి వేస్తున్నారని అంగీకరించిన పార్లమెంటరీ సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. అయితే స్పీకరు పక్షపాత ధోరణిలో తాను జవాబు యివ్వవలసిన అవసరం లేదని అన్నారని ప్రస్తుత నిబంధనల ప్రకారం ఈ విధంగా అనుమతి నిరాకరించడానికి ఆస్కారం లేదని తాము చెప్పినట్లుగా ఆయన చెప్పారు. స్పీకరు ఈ రకంగా నియంతగా వ్యవహరించలేరని, ఆయన ఏదైనా రూలింగు యిస్తే ఏ పరిస్థితులలో ఏ కారణాల వల్ల యిచ్చారో తెలుసుకునే హక్కు సభ్యులకు ఉందని తాము చెప్పామని రాజ్ శేఖర్ రెడ్డి గారు చెప్పారు. స్పీకర్ నియంతగా వ్యవహరించలేదని తాను చేసిన వ్యాఖ్యలు రికార్డు లోనికి వెళ్లకూడదని ఆదేశించారని ప్రజలు గమనించాలని వారు అన్నారు. సభలో ప్రొసీడింగ్సు విషయములో రూల్సు పెట్టుకుని వాటిని అందరూ అంగీకరించి స్థిరపడి పార్లమెంటరీ సాంప్రదాయాలకు అనుగుణంగా మాట్లాడవలసి వస్తుంది. ఆయా పార్టీలు వారి వారి విధానాల మీద మాట్లాడే విధానం, అనుసరించే పద్ధతి ఒక విధంగా ఉండగా, స్పీకరును ఉద్దేశించి మాట్లాడే భాష ఒక పద్ధతిగా ఉంటుంది. స్పీకరు అంటే వ్యక్తి. అది ఒక సంస్థ, అది ఒక ఇనిస్టిట్యూషను. సభా గౌరవాన్ని, తెలుగు జాతి అంతటా ప్రాతినిధ్యము వహించే ఈ సభకు గౌరవాన్ని కలిగించే సంస్థ. మనకు ఉన్న రాజ్యాంగములో

తెలుపబడుతున్నది. సభలో తెలిసో, తెలియకో అంటే వాటిని రికార్డ్సు నుంచి తొలగించి ఆ సమస్యను అక్కడితో సమాప్తము చేయడానికి అవకాశము ఉంటుంది సభలో మాట్లాడిన విషయాన్ని ప్రివిలేజ్ కమిటీ తీసుకోవడానికి వీలు లేదు. ఇక్కడ మాట్లాడిన సభ్యులు దాదాపు ఇదే పరిస్థితిని మాట్లాడం చూస్తే వారి భావములను రాజకీయ స్వభావాన్ని అర్ధము చేసుకోవడానికి తోడ్పడుతుంది. బయట మాట్లాడినప్పుడు స్పీకరు మీద ఆరోపణ క్షమించరానిది. ఈ సమస్య ప్రజల ముందుకు పోవాలి, ప్రజలు అర్థము చేసుకోవాలి అని అన్నారు. ఏమిటి ఈ సమస్య, ఇదే ఏదైనా కూలీల సమస్య అని ప్రజల ముందుకు పోవాలా? లేక భూముల సమస్య అని ప్రజల ముందుకు పోవాలా? ఫ్యాక్టరీ కార్మికుల సమస్య అని ప్రజల ముందుకు పోవాలా? ఇండస్ట్రియల్‌గా అభివృద్ధి కోసమేదైనా చేయాలని ప్రజల ముందుకు పోవాలా? తెలుగుదేశం ప్రభుత్వం ఫలానా విధానాన్ని ఆమోదించలేదంటే అర్థము చేసుకోవచ్చు. కాని స్పీకరు ప్రవర్తనను శంకించుతూ మాట్లాడడం అనేది సభను అవమానపరచడంలాంటిది, స్పీకరు స్థానమునకు డెరొగేటరీగా ఉన్నాయి. అట్లాంటి పరిస్థితులలో దీనిని వదలి పెట్టకూడదు. రాజేశ్వరరావుగారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. నేను 1972 నుంచి శాసన సభలో శాసన సభ్యుడిగా ఉంటున్నాను. నేను శాసనసభ్యుడిగా ఉన్న కాలములో నేను ఇప్పటి వరకు రెండుసార్లు ఇద్దరి మీద సభా హక్కుల తీర్మానం తెచ్చాను. ఒకటి ముఖ్యమంత్రిగారి మీద. రెండవది ఆర్థిక మంత్రిగారి మీద. ఎటువంటిది దాదాపు ఇంత వరకు శాసనసభలో జరుగలేదు, నేను మాట్లాడినదల్లా రికార్డ్సులోకి పోకుండా ఉంటే బయట మాట్లాడుతాను అంటే ఎట్లాగు? ఇక ఇట్లాగు బయట మాట్లాడే పద్ధతిలో సభ ఎందుకు? ఎలక్షన్స్ ఎందుకు? వారు దీనికి సంబంధించి ప్రకటించిన తీరు చూస్తే నేను చాలా బాధపడుతున్నాను. నేను ఆ పక్షానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. దేశము మొత్తం మీద కాంగ్రెసు ప్రభుత్వము ఏరిపాలిస్తున్నది. ఈ రాష్ట్రములో కాంగ్రెసు ప్రతిపక్ష పార్టీలో వుంది. దేశము మొత్తం మీద ఆదర్శవంతంగా వుండవలసిన వారు కాంగ్రెసు వారు. ఇక్కడ ఆదర్శవంతంగా వుంటే ఆంధ్రప్రదేశ్‌కే కాదు, భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో కేంద్రములో వాళ్ల పార్టీ కూడా సమర్థిస్తుంది. బహూశా వాళ్ల నాయకులు కేంద్రములో దీనిని ఎలా అర్థం చేసుకొంటారో తెలియదు. ఇది చాలా తీవ్రమైన విషయం. గౌరవ సభ్యులు ఎవరు కూడా ఈ విధంగా వ్యవహరించరు. ప్రయిమాఫేసీ కేసు నూటికి నూరు పాళ్లు వుంది. కనుక ఈ తీర్మానాన్ని సభా హక్కుల కమిటీకి పంపాలని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి : అధ్యక్షా, ఇది చాలా విచారకరమైన విషయం. తోటి

సోదర గౌరవసభ్యుడు వారు మేము ప్రతిపక్షములో వుండేవారమయినా, వారికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశము వచ్చినందుకు నాకు బాధగా వుంది. ప్రజల ఆదేశానుసారము ప్రజల చేత ఎన్నుకోబడి, ప్రజాప్రతినిధులుగా ఇక్కడకు వచ్చి ప్రజల సమస్యలను ఈ సభలో చర్చించి, పరిష్కార మార్గాలను కనుగొనవలసిన, ఆవసరముంది. దానికి మనం ఈ సభలో మనలోనే ఒక అధ్యక్షున్ని ఎన్నుకొని, వారికి అధ్యక్ష పీఠాన్ని అలకరింపజేసి, మనమందరం అదియొక అత్యున్నతమైన స్థానంగా గుర్తించి, ఆ స్థానం ద్వారా ఒక డిసిప్లిన్ ఈ సభలో ఏర్పరచుకొంటు న్నాము. అలాంటి సందర్భములో రాజశేఖర రెడ్డిగారు వారు మాట్లాడిన ధోరణిలో నాకు అర్థం అయిందేమిటంటే, వారు నిన్న మొన్న అధ్యక్ష పీఠాన్ని ఉద్దేశించి మాట్లాడిన తీరు సమంజసంగా లేదు. వారు మాట్లాడుతూ స్పీకర్ డిక్టేటరుగా వ్యవ హరిస్తున్నారు అనే మాటలు చాలా సమంజసమైనవే సేము అర్థము చేసుకొని చెప్పిన మాటలు, అందులో తప్పేమీ లేదు అని చెప్పడమే కాకుండా, వారు చేసిన పనిని ఇంకా గట్టిగా సమర్థించుకొంటున్నట్లుగా కనబడుతున్నది. వాస్తవంగా చెప్పాలంటే స్పీకర్ స్థానాన్ని గౌరవించలేక పోయినట్లయితే, ఇక సమావేశము నడవడం చాలా కష్టమయిపోతుంది. ప్రజలు మనలను ఏ బాధ్యతను అప్పజెప్పి, ఇక్కడకు పంపారో ఆ బాధ్యతను విస్మరించిన వాళ్లమవుతాము. రాజశేఖర రెడ్డి గారు నేను మాట్లాడిన మాటలు ప్రజలకు తెలవాలని మాట్లాడుతున్నాను అని చెప్పి, ఈ విధంగా వ్యవహరించడం బాగు లేదు. వారు మంత్రిగాను, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగాను, చాలా బాధ్యతాయుతమైన పదవులను అలంకరించారు. ఈ రోజు ఈ విధంగా అర్థము చేసుకొని వ్యవహరించారని అంటే అది ఎంత పొరపాటుతో, ఎంత తప్పుతో కూడుకొన్న విషయమో ఆలోచన చేయండి. ప్రత్యేకంగా వారు ఈ సమావేశములో చెప్పడమే కాకుండా బయట కూడా పత్రికలకు స్పీకర్‌గారు ఒక నియంతగా వ్యవహరిస్తున్నారని అంతేకాకుండా అనేక సందర్భాలలో వారు వ్యవ హరించిన తీరు, దురుసుతనం చాలా బాధాకరంగా వుంది. సభకె అగౌరవం. ఇదే పద్ధతి ఎవరయినా అవలంబిస్తే ఈ సమావేశాన్ని, ఈ సభను, నడపడానికి వీలవు తుందా? అది ముమ్మాటికి సరియైన పద్ధతి కాదు. రాజశేఖర రెడ్డిగారు తరచు స్పీకర్‌గారి పోడియం దగ్గరకు వెళ్లడం, సభా కార్యక్రమాలకు అంతరాయం కల్గించడం ఇవన్నీ మంచి పనులు కావు. వీటన్నిటిని మనసులో వుంచుకోవలెనని వారికి నేను సవినయంగా మనవిచేస్తున్నాను. వారి ప్రవర్తన సభా హక్కులకు అంతరాయం కల్గింది. కాబట్టి తమరు ఈ తీర్మానాన్ని ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయాలని కోర్తుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, మిగతా అసెంబ్లీలలో 'పోల్చినపుడు, మన అసెంబ్లీకి చాలా రెస్పెక్టు వుంది. గత సంవత్సరం నుండి దీనికి శనిపట్టినట్లు

అనిపిస్తున్నది. రోజు రోజుకు ఈ సభలో వాతావరణం దిగజారి పోతున్నది. ఈ సభలో గౌరవసభ్యుడికి ఈ రకమైన యాటిట్యూడ్ ఏర్పడడం ఎ. పి. అసెంబ్లీకే చెడ్డ పేరు వచ్చిందని మనవిచేస్తున్నాను. మాటాడేటప్పుడు భాషలో తేడా వుండ వచ్చు. తొందరపాటులో వేరే అనరాని మాటలు దొర్లవచ్చు. కనుక రాజశేఖర రెడ్డిగారు తాను వ్యవహరించిన తీరును తప్పుగా స్వీకరిస్తారని అనుకొన్నాను. కానీ ఆవిధంగా కాకుండా, సమర్ధించుకొనే ధోరణిలో వారు మాటాడారు, కొన్నిసారులు వారు మాటాడిన భాషలోని పదజాలం మర్యాదపూర్వాకమైనదిగా లేదు. మనం మర్యాద చేస్తున్నది ఆ స్థానంలో వున్న వ్యక్తి గురించి కాదు. ఆ స్థానంలో ఎవ రున్నా గౌరవించవలసిన నైతిక బాధ్యత మనందరి మీద వుంది. కొన్నిసారులు ముఖ్యమంత్రిగారిని సంభోధిస్తూ. ముఖ్యమంత్రి సొల్లు మాటలు అని అన్నారు. నిజంగా అది చాలా బాధ వేసింది. ఈ రకమైన పదాలు ప్రివిలేజి క్రిందకురావని అన్నారు. దేశములో చాలా ప్రివిలేజి కమిటీలు మిగతా అసెంబ్లీలలో వచ్చాయి. వాటినన్నిటిని క్రోడీకరించి సరియైన చర్యను తీసుకోవలెనని కోరుతున్నాను.

నిర్ణయం ఒకసారే తీసుకోలేము. ప్రయిమాఫేసీ కేను స్పష్టంగా వుంది. ప్రివిలేజి కమిటీకి పంపితే మిగతా విషయాలు ఆలోచన చేసి, ఇంతకు ముందు ఈ రకమైన ప్రివిలేజి పార్లమెంటు హౌస్‌లో ఎరైజ్ అయిందా లేదా వాటినన్నిటిని డిస్కషన్‌కు తీసుకోవచ్చు ప్రివిలేజి కమిటీ. ప్రజా సమస్యల గురించి ఈ హౌస్ డిస్కస్ చేస్తుంది. మా సమస్యలను ఏమి చర్చించారు అని ఆతృతతో ప్రజానీకం రోజు సాయంత్రం ఆరు గంటలకు రేడియో, టి.వి. ఎదుట కూర్చుకొంటున్నారు. కార్మికుల గురించి ఏమి మాటాడుతున్నారో వాటికి తెలుసుకోవాలని ప్రజలు వెయిట్ చేస్తూ వుంటే, అటువంటి యాంగ్జయిటీలో వున్న వారు, ఈరకమైన వార్తలురావడం చూస్తే, మా డబ్బులతో ఎలెక్టయి, మా డబ్బులు అసెంబ్లీలో ఖర్చు చేస్తూ, అసెం బ్లీలో ఎం.ఎల్.ఎ.లు ఈ రకమైన చర్చలు జరుపుతున్నారా, ప్రజల సమస్యలు వీరికి పట్టడం లేదా అనే భావన ప్రజలలో కలిగే అవకాశముంది. ప్రజల ఆలోచ నలకు అనుగుణంగా మనం ఇక్కడ వ్యవహరించాలి. ప్రజా ధనాన్ని వృధా చేయ కూడదు. ఈ తీర్మానాన్ని ప్రివిలేజి కమిటీకి పంపవలెనని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Sri K. Vidyadhara Rao · Mr. Speaker, Sir. I thank you very much for giving me this opportunity to raise the breach of privilege on Dr. Y.S. Rajasekhar Reddy. This is a very clear case of breach of privilege. The Member was given an opportunity to explain his stand. He has very clearly and emphatically, instead of denying or retreating or trying to say sorry, confirmed that just

because the Speaker has expunged certain remarks of his party leaders, he had no other alternative but to put it to press, so that the people would decide the issue.

I would like to make certain references, which the Member has already referred to, in this 'august House. We have been generally following the Practice and Procedure by Kaul and Shekdar. Please refer to Page 241 : "...reflections on the character and the impartiality of the Speaker in the discharge of his duty is a clear breach of privilege committed by the Member." I request the Hon'ble Speaker to take necessary action against the Member. There is a precedence also. In the Tamil Nadu Legislative Assembly, a Member quoting the British Parliamentary Practice which is generally being followed in the Country, said that as the Speaker's statement had been questioned and as the Speaker's prestige and that of the entire House was involved and requested all the Members of the House irrespective of party affiliations to refer the matter to the Committee of Privileges. The Speaker who was then in the Chair, considering the House as a supreme body, has referred the matter to the Committee of Privileges.

Therefore, there is no other alternative but to refer the issue to the Committee of Privileges as the Member himself emphatically agreed that he had cast as persions on the Speaker. Not only the Member cast as persions on the Speaker, but he referred the Speaker as a dictator. The House has heard the Hon'ble Member replying to go before the people who have elected him and he had no other alternative but to go the Press. The Hon'ble Member who had occupied the Treasury Benches once a senior Member in the House, and who is the Leader of the Congress Party which is ruling the the country, and hundred years history in our country, instead of setting an example to all Legislators, did not even hesitate to cast as persions on the supreme body of this House, the supreme Office of this House namely, the Speaker.

We have clearly seen, for the past few days, Members running upto the podium of the Speaker, and thumping the desk of the Speaker. Even then the speaker was patient enough to request them to take their chairs. But still the Member referred the Speaker as a dictator. I do not know waht he expected from the Speaker.

After considering his own remarks and the feelings of the learned, esteemed and experienced Opposition Leaders and also other Members of this House, I request the Hon'ble Speaker to refer this

issue to the Committee of Privileges so that the issue may be probed in detail and decided by the Committee of Privileges.

Thank you Sir.

శ్రీ సి హెచ్. వెంకటరామజోగయ్య (నరసపూర్) : అధ్యక్షా, స్పీకరు గారిపై శ్రీ రాజశేఖర రెడ్డిగారు చేసిన అరోపణ ఈ సభ యొక్క హక్కులను ఉల్లంఘించేదిగా ఉందని మనవిచేస్తున్నాను. వారు నిన్నటి రోజున సభా ప్రాంగణం బయట పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ శాసన సభ స్పీకరుగారు దురుసుతనంగాను పక్షపాతంగాను వ్యవహరించారు అని అన్నారు. వారు నియంతగా వ్యవహరించారు అని అన్నారు. వారి యొక్క పక్షపాత వైఖరిని ప్రజలకు చెప్పుకొడానికి ఈ ప్రాంగణం బయట పత్రికా ముఖంగా వారు ఈ విషయాలు చెప్పడం జరిగింది. ఈ రోజున ఈ శాసనసభలో కూర్చున్న ఈ శాసనసభ్యులు ఆరు కోట్ల ప్రజలు ఎన్నుకున్నటువంటి శాసనసభ్యులు. వీరందరు కూడా ఏకగ్రీవంగా ఎన్నుకొన్న స్పీకరు మన . సభాపతిగారు వారు పక్షపాత వైఖరిగా వ్యవహరించారు అని చెప్పి రాజశేఖర రెడ్డిగారు చెప్పిన దాంట్లో ఏ మాత్రం సబబు లేదు. మన గౌరవ సభ్యులు రెండు మూడు రోజుల క్రితము మన నర్సిములుగారు చేసిన వ్యాఖ్యలు ఇందిరాగాంధిగారి పైన స్పీకరుగారు ఆలోచించి చూసి అది మన రికార్డ్సు నుంచి తొలగించారు. అది మన అందరికి తెలుసు. అటువంటి నిష్పక్షపాత వైఖరిని మన స్పీకరుగారు అవలంభిస్తుండే వారు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు అని చెప్పి చెప్పడం ఏ మాత్రం కూడా సబబుగా లేదు అని మనవిచేస్తున్నాను. అంత మాత్రమే కాదు. ఈ శాసనసభలో ఈ శాసన సభను నడిపించడం గురించి కొన్ని రూల్సు నిబంధనలు మనం చేసుకున్నాము. అ నిబంధనల మేరకు సభాపతికి కొన్ని పవర్సు కూడా మనం ఇవ్వడం జరిగింది. దీంట్లో ఆ రూల్సుకి లోబడి వారికి అధికారానికి లోబడి ఈ సభ నిర్వహణ వారు చేపట్టడం జరుగుతోంది. మరి శ్రీ రాజశేఖర రెడ్డిగారు వారు ఆరోపణ చేసినప్పుడు, ముఖ్యమంత్రిగారి మీద ప్రవేశ పెట్టిన ప్రివిలేజి మోషనులో సభాపతిగారు రూల్సుకి వ్యతిరేకంగా చేశారని గాని లేకపోతే వారు సభాపతిగారు మీద అన్నటువంటి కొన్ని విషయాలను తొలగించడం విషయంలో గాని సభాపతిగారు రూల్సుకి వ్యతిరేకంగా వెళ్లలేదు అవి చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. రూలు 174 చూసినప్పుడు ప్రివిలేజి మోహన్ విషయంలో సభాపతికి సర్వహక్కులను దత్తం చేస్తూ అ రూలుని మనం ఫ్రేము చేసుకున్నాము. రూలు 174 ప్రకారం సభాపతికి అధికారం ఉంది. ఆ రూలుని వారు ఉపయోగించడం కూడా జరిగింది. అట్లాగే అన్‌పార్లమెంటరీ అనుకున్నప్పుడు ఆ మాటలు తొలగించే అధికారం కూడా సభాపతికి ఉంది. వారు ఆ రూల్సుకి లోబడి ఎటువంటి పక్షపాత వైఖరి లేకుండా నడచినటువంటి సందర్భంలో

మరి సభా ప్రాంగణం బయట వారు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సభాపతిని అగౌరవ పరచడమే కాదు, సభాపతిని అపహాస్యము చేయడమే కాదు అవమానించడం అని కూడా నేను అనుకుంటున్నాను. వారు ఈ సభని అపహాస్యం చేసినట్లుగానే భావించాలి. ఇటువంటి సభని అవమానపరచినటువంటి వ్యక్తి మీద తప్పని సరిగా ఏక్షను తీసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి ఇది ప్రివిలేజస్ కమిటీకి పంపించాలని చెప్పి నేను కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (సత్తుపల్లి) : అధ్యక్షా యీ రోజు ఎంతో గౌరవంతో ఎన్నుకొన్నటువంటి ఎంతో ఆశతో ఎన్నుకున్నటువంటి యీ సభలో సభ్యులు ప్రజల కోర్కెలకు వ్యతిరేకమైనటువంటి నిర్ణయాలు తీసుకొనే విధంగా చర్చలు జరుపుతున్నారు. ప్రజలయొక్క సమస్యలను పట్టించుకోకుండా మనం యిటువంటి విషయాలు చర్చించుకోవడం చాలా దురదృష్టకరం. అంతేకాకుండా మన సభాధ్యక్షులను గౌరవించకుండా మన సభాధ్యక్షులనే అగౌరవపరచడం చాలా దురదృష్టకరం. రాజశేఖర రెడ్డిగారు అన్నది ఏమిటంటే నేనేమైనా స్పీకరుగారిని అగౌరవపరిచే మాటలు వాడినట్లయితే ఏ శిక్ష వేసినా అనుభవించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ సభ కాదు వారిని శిక్షించవలసింది. ఈ రాష్ట్ర ప్రజలే వారిని శిక్షించాలి. ఎందుకంటే ప్రజలే యిక్కడ గౌరవసభ్యులను ఎన్నుకొని యీ సభకు పంపిస్తారు. వారు కొన్ని పర్యాయాలు ముఖ్యమంత్రిగారిని కూడా తమ మాటలతో దౌర్జన్యపూరితంగా ఉండే విధంగా మాటలాడుతారు. రాజశేఖర రెడ్డిగారు ప్రజలయొక్క ప్రతినిధిగా మాట్లాడాలి. ముఖ్యమంత్రిగారు ఎందుకు యీ సభకు రాలేకపోయారంటే మన మాజీరాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిగారిని చూడడానికి జ్వరంతో ఉన్నావారు వెళ్లారు. అట్లాగ వెళ్లడం వల్ల సభా గౌరవాన్ని యీ సభా నాయకులుగా నిలబెట్టారు కాని సభకు ఏ విధంగానూ భంగం కలిగే విధంగా ముఖ్యమంత్రిగారు ప్రవర్తించలేదని నేను భావిస్తున్నాను. కాబట్టి ముఖ్యమంత్రిగారిని యీ సభను నడిపే గౌరవ సభాపతిని అగౌరవపరుస్తూ మాట్లాడిన విధానాన్ని ఖండించడానికి గాను యీ తీర్మానాన్ని సభా హక్కుల సంఘానికి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు) : అధ్యక్షా, నిజంగా 6 కోట్ల ప్రజల యొక్క శ్రేయస్సు గురించి చర్చించవలసిన యీ సభ ప్రజలచే ఎన్నుకోబడిన సభ్యుల చేసే తప్పుల గురించి చర్చించవలసి రావడం, ఒక సభ్యుని యొక్క అహంభావం గురించి చర్చించవలసి రావడం చాలా దురదృష్టకరమైన విషయం ఈ విధంగా సభా గౌరవాన్ని భంగపరిచే విధంగా మాటాడడమనేది నీచమైన రాజకీయ విధానంగా నేను భావిస్తున్నాను. ఈనాడు ప్రజా సమస్యలు చర్చించ

వలసిన వ్యక్తులు యీ సభలో ఉంచి ఆ వ్యక్తులు చేసే తప్పులనే చర్చించవలసి రావడం కూడా చాలా దురదృష్టకరం. కేవలం స్పీకరుగారిని అగౌరవపరిచే పదాలు వాడడం ఈనాడు ఈ సభకే కాకుండా యావత్తు భారతదేశంలో ఈ సభ యొక్క గౌరవం ఏ విధంగా యినుమడిస్తుందో యిక్కడ సభ్యులు తెలుసుకుంటే మంచిదని అనుకుంటున్నాను. ఈ విధంగా చర్చలు జరుగుతూ ఉండడంవల్ల ఈ సభకే కాకుండా యావత్తు భారతదేశంలోని ప్రజాస్వామ్య సంస్థలకు కూడా చాలా అవమానకరమైన పరిస్థితి ఏర్పడినట్లు అయింది. కాబట్టి ఈ తీర్మానాన్ని సభా హక్కుల సంఘానికి నివేదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి : అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరమైన సంఘటనగా భావిస్తున్నాను. రాజశేఖర రెడ్డిగారు ఈ సభా అధ్యక్షులమీద పరుష వాక్యాలతో మాటాడడం చాలా దురదృష్టకరం. ఏదో వారికి కీర్తి వస్తుందనే భావంతో వారు ఈ విధంగా సభాధ్యక్షులను అగౌరవపరిచే విధంగా మాట్లాడేరేమో తెలియదు. ఇక్కడ అనేక మంది పెద్దలు మంచి చెడులు విషయం చర్చిస్తున్నారు కాబట్టి నేను వేరుగా చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను. రూలు 304లో యీ విధంగా ఉంది.

"301 (ix) shall not obstruct proceedings or interrupt and shall avoid making running commentaries when speeches are being made in the House."

ఆ రోజున స్పీకరు గారు బెల్లుమీద బెల్లులు కొడుతున్నాకాని రాజశేఖర రెడ్డిగారు అధ్యక్షులవారి ఆజ్ఞలను ఖాతరు చెయకపోవడం రూల్సును వయలేట్ చేసిన విషయం యిక్కడ అందరికి తెలుసు. ఈ విధంగా చేయడం రాజశేఖర రెడ్డిగారికి కొత్తకాదు. కాని యిక్కడ ఈ విధంగా సభాధ్యక్షులను ధిక్కరించడం అనేది సభా హక్కులకు భంగం కలుగుతుంది కాబట్టి ఆ స్థానానికి గౌరవం యివ్వడానికి గాను ఈ తీర్మానాన్ని సభా హక్కుల సంఘానికి పంపించాలి. రాజశేఖర రెడ్డిగారు స్పీకరుగారిని బెదిరిస్తూ మాటాడడం చాలా దురదృష్టకరమైన విషయం. ముఖ్యమంత్రిగారిని కూడా వారు అదే విధంగా మాట్లాడుతారు. ముఖ్యమంత్రిగారిని నువ్వు నువ్వు అని సంబోధించిన సందర్భాలు ఈ సభలో చాలా ఉన్నాయి. అంతేకాకుండా నాన్సెన్స్ అని సంభోధించడం రాజశేఖర రెడ్డిగారికి అలవాటుఅయిపోయింది వారు కాంగ్రెసు ఐ రాష్ట్రీ విభాగం ప్రెసిడెంటుగా కూడా పనిచేసారు. అటువంటి వారు ఈ విధంగా సభా గౌరవాన్ని తగ్గించే విధంగా మాటాడారు కాబట్టి యీ తీర్మానాన్ని సభా హక్కుల సంగానికి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎర్రం నాయుడు (హరిశ్చంద్రాపురం) : ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం ఎన్నుకున్న యీ శాసనసభలో గౌరవ స్పీకరుగారు యిక్కడ సభ్యుల హక్కు-

లను పరిరక్షించడంలో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నా కాని ప్రతిపక్ష సభ్యులు రాజశేఖర రెడ్డిగారు యీ సభలోనే కాకుండా సభ వెలుపల కూడా స్పీకరుగారిని అగౌరవపరిచే విధంగా స్టేటుమెంటులు చేయడం చాలా దురదృష్టకరమైన విషయం. ఈ విధంగా చేయడమే కాకుండా ఆయన ఐ యామ్ రడీ టు ఫేస్ ది కాన్‌సిక్వెన్సెస్ అని కూడా పత్రికా ప్రకటనలు చేయడం అంటే రాజశేఖర రెడ్డిగారి దూషణా ప్రవృత్తికి నిదర్శనంగా భావిస్తున్నాను.

అది సభలోపల జరిగింది. ఈరోజు సభలోనే కాకుండా సభ బయటకూడా గౌరవ స్పీకర్‌గారి గురించి ఇలాంటి విమర్శలు చేసారు అంటే ఇందులో ప్రైమా ఫెసీ కేసు ఉంది. కాబట్టి దీనిని సభా హక్కుల కమిటీకి ఖచ్చితంగా పంపాలని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో మరొక విషయం మనవిచేస్తున్నాను. శాసన సభ ఏర్పాటయినప్పటి నుంచి తీవ్రమైన పరిస్థితులలో ఎంతోమంది పెద్ద నాయకులు శాసన సభ నుంచి బయటకు వెళ్లిపోవడం జరిగేది. ఎంతో తీవ్రమైన పరిస్థితులలో తప్ప పోడియం వద్దకు వచ్చేవారు కాదు. కాని ఈనాడు గౌరవ స్పీకరు స్థానం వద్దకూ, పోడియం వద్దకూ వచ్చి చేతులతో గుద్దిన సంఘటనలు జరిగాయి. ఇంతకు పూర్వం రికార్డ్సులో చూస్తే ఇలాంటి సంఘటనలు ఏవో కొద్దిగా జరిగాయి. కాని ఇప్పుడు ప్రతిరోజూ పోడియం వద్దకు రావడంవల్ల ప్రతిపక్ష సభ్యులవల్ల శాసన సభ విలువ ఏ విధంగా దిగజారిందో మనవిచేస్తున్నాను. ఈ సంఘటనలో ప్రైమా ఫెసీ కేసు ఉంది కాబట్టి దీనిని తప్పనిసరిగా ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. బాగా రెడ్డి : ఈ విషయమై మాట్లాడడానికి మొట్టమొదట తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. తమరు అడ్వొకేట్ కాబట్టి తమకు తెలుసు, ఎక్కడైనా నేరం జరిగితే ఎవిడెన్స్ ఆక్టులో క్రిమినల్ ప్రొసీజర్‌లో కానీ ముఖ్యమైనా విషయం మోటివ్ అండ్ ఇంటెన్‌షన్. ఈ వేళ రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూనా ఇంటెంషన్ అది లేకుండె అని చెప్పారు. ఈ అసెంబ్లీ అంతా ఒక కుటుంబమని నేను భావిస్తున్నాను అలాంటప్పుడు ఒక గౌరవ సభ్యుడు తన ఇంటెన్‌షన్ అలా లేకుండింది అని అన్నప్పుడు మనమంతా రీకన్సిడర్ చేయవలసిన అవసరం ఉంది. మనమంతా ఒకే కుటుంబం మాదిరిగా వుంటున్నాం కాబట్టి రాజశేఖర్ రెడ్డిగారు తన ఉద్దేశం అది కాదని అన్నప్పుడు గౌరవ సభ్యులంతా దీనిని రీకన్సిడర్ చేయాలని నేను అప్పీలు చేస్తున్నాను. ఇలా చేసి మంచి ఎగ్జాంపుల్‌గా ఉండాలి.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) : అధ్యక్షా, నేను మాట్లాడడానికి అనుమతించినందుకు తమకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సంఘటన పట్ల గౌరవ

పెద్దలు ఎంతో మంది బాధపడ్డారు. మా పార్టీవారు గానీ, అటువైపు వారుకానీ రాజశేఖరరెడ్డిగారు వారి పరిధిని దాటారని ఆవేదన వెలిబుచ్చారు, ఎంతో బాధ పడ్డారు. మనం ఏ స్థితిలోకి వెడుతున్నాం, శాసన సభ మర్యాదలను వదలిపెట్టడం వల్ల ప్రజల ముందు తలవంచుకొనే పరిస్థితి వచ్చిందే అని ఎంతో మంది బాధ పడుతూ చెప్పారు. ఇది దురదృష్టమే, ఆరోజు కూడా మా సోదరులు కొంతమంది తమ సీటు వద్దకు వచ్చేటప్పుడు నేను వారిని వెనక్కు రమ్మన్ని కోరడం జరిగింది. అది తప్పని తోచే నేను వారిని రమ్మనమన్నాను అనుకొంటాను. అయితే నేను గత 7, 8 సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా వున్నాను కాబట్టి శాసనసభలో జరిగిన కొన్ని సంఘటనలు నాకు తెలుసు. గతంలో పుచ్చలపల్లి సుందరయ్యగారు సభలో సెక్రెటరీగారి ఎదురుగా వున్న టేబుల్ మీద ఎక్కి కూర్చున్న సంఘటన గుర్తుకు వస్తోంది. అట్లాగే పెద్దలు భాట్టం శ్రీరామమూర్తిగారు ఈ సీటుపై ఎక్కి డాన్స్ చేసిన విషయం కూడా నాకు గుర్తుకు వస్తోంది. అదే విధంగా లచ్చన్నగారు మైకు విరగొట్టి బయట పారవేసినట్టు గుర్తు. అప్పుడు రాఘవరెడ్డిగారు, నర్సింహారెడ్డి గారు కూడా శాసనసభ్యులుగా ఉన్నట్టు గుర్తు. ఈనాడు ఇక్కడ వున్న ప్రెస్ వారిలో చాలా మంది ఆనాడు కూడా ఉన్నారు. మేము శాసన సభకు ఉత్సాహంగా కొన్ని మంచి కార్యక్రమాలు చేయాలనే తపనతో మన ముఖ్యమంత్రిగారు ఏ తపనతో రాజకీయాలలోకి ప్రవేశించారో అలాగే కొన్ని మంచి పనులు చేయాలనే తపనతో శాసన సభకు వచ్చాం. అయితే ఆనాడు ఆ పరిస్థితిని చూసిన తరువాత సుందరయ్యగారినే అడిగాను ఇదేమిటని. అప్పుడు వారు ఏమన్నారంటే రాజుగారూ, మన కష్టసుఖాలు విననప్పుడు మనం శాసన సభ్యులుగా ఒక స్టేజికి ఆ రకంగా వెడతాం, కాని ఏదైనా మన హాలులోనే తప్ప బయటకు వెళ్లాక మర్చిపోతామని కూడా వారు చెప్పడం జరిగింది. అంటే అది సిట్యుయేషన్ సీరియస్‌నెస్ తప్ప బయట మనకు ఏ తగాదాలు ఉండవు నాయనా అని వారు చెప్పడం జరిగింది.

(అంతరాయము)

శ్రీ కె. వి. నారాయణరావు : సభను తప్పుదారి పట్టిస్తున్నారు. రిలవెంట్ పాయింట్స్ చెప్పండి.

శ్రీ కె. బాపిరాజు : ఇది రిలవెంట్ పాయింట్ కాదని చీఫ్‌విప్‌గారు అంటున్నారు. కొన్ని కష్టసుఖాలు, యదార్థాలు చెప్పుకొంటే కూడా అది రిలవెంట్ కాదనే భావం ఆయన వ్యక్తపరిచినందుకు నేను చాలా బాధపడుతున్నాను. ఇక సోదరుడు నరేంద్రగారు మాట్లాడుతూ పదవికోసం పైరవీ చేసే అలవాట్లు ఈ సంస్థకే చెడ్డ అన్నారు. పెద్దలు ఓంకార్‌గారు మన శాసనసభకే కాకుండా కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రానికీ, దేశానికి కూడా సమాధానం చెప్పుకోవలసిన బాధ్యత ఉందని

చెప్పారు. వారి యొక్క ఆందోళన, సానుభూతికి నా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను. కాని నాకు తెలిసినంతవరకు రాజశేఖర్ రెడ్డిగారు హృదయంలో చాలా చక్కటి మనిషి, ఆవేశపరుడు. ఈ ఆవేశమే దురదృష్టకరం. ఆవేశాన్ని సరిచేసుకొనడానికి మానవతా దృక్పథంతో ఆలోచిస్తామే కాని అదే అవకాశంగా తీసుకొని ఇన్ని జాలి మాటలు మాట్లాడి, ఇన్ని కత్తిపోట్లు పొడిస్తే నేను చాలా బాధపడుతున్నాను. ఎన్నో అవాంతరాలను తట్టుకొన్న మనం పెద్ద మనసుతో దీనిని గురించి పునరాలోచించి మానవతా దృక్పథంతో సరిపెట్టుకొనడానికి ప్రయత్నం చేయాలని హృదయ పూర్వకంగా తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

(నవ్వులు)

అట్లా ఎందుకు నవ్వుతున్నారు? నేను మాట్లాడినదానిలో తప్పేమిటో చెప్పండి.

చైర్మన్ : తప్పేమీ లేదు.

శ్రీ కె. బాపిరాజు : ఇందాక ఇంద్రసేనారెడ్డిగారు ఒక మాట అన్నారు. అదేమిటంటే ముఖ్యమంత్రి స్థానానికి, మంత్రి స్థానానికి ఒక గౌరవం వుంటుంది. మనకు ఇష్టం వున్నా లేకపోయినా గౌరవం పాటించాలని అన్నారు. కాబట్టి ఈ సెత్తు తక్కువ కాకుండా సంపూర్ణమైన గౌరవ మర్యాదలతో చెపుతున్నాను హృదయం మీద చేయి వేసుకొని చెప్పమనండి ముఖ్యమంత్రిగారిని. నాకు కూడా ఒక అపవాదు వచ్చింది. ఈయన ముఖ్యమంత్రిగారిని తిట్టడం లేదు. వీడు పార్టీ ఫిరాయిస్తాడేమోనని అనిపించుకోవలసిన ఖర్మ కూడా నాకు పట్టింది. నేను ఇంకా ఆ స్థితికి రాలేదు ముఖ్యమంత్రిగారిని గౌరవించడం నా ధర్మంగా భావిస్తున్నాను. మాజీ ముఖ్యమంత్రిగా కూడా వారిని గౌరవించాను, మళ్లీ ముఖ్యమంత్రిగా గౌరవిస్తున్నాను. వారు ఇంకా పెద్ద పదవిలోకి వెళ్లినా ఈర్ష్యలేదు. ఆయన ఆ రకంగా వెళ్లినా మాకు సంతోషమే. కాని నేను మనవిచేసేది ఏదైనా చెప్పుకొనే హక్కు, అవకాశం అందరికీ ఉంది. కాబట్టి దీనిని మానవతా దృక్పథంతో చూడాలనీ, మరొక రకమైన ఆలోచన కూడదనీ-ఇప్పుడు మాట్లాడిన పెద్దలందరూ కూడా ఒకసారి వెనక్కు తిరిగి వారియొక్క పొజిషన్ కూడా గుర్తు తెచ్చుకోవాలని మనవి చేస్తు సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం బాగారెడ్డి : అప్పీలు చేశాను. ఉపసంహరించుకునే అవకాశం వుందా? మంచి వాతావరణం నడిపించుకుందామని చెప్పాను. 12-00 Noon

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : అధ్యక్షా, రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ ఏమన్నారంటే, నా ప్రజలకు చెప్పడానికి పత్రికా ప్రకటన చేశారన్నారు. దురదృ

ష్టం అధ్యక్షా, ఈ రాష్ట్రంలో యీభారతదేశంలో యీ ప్రజాస్వామ్యవ్యవస్థలో రీకాల్ పద్ధతి లేదు. 5 సంవత్సరాల కొరకు ఒక ఓటరుని, ఓటు యిచ్చిన తరువాత ఆతను కోరినపుడు తిరిగి వాపసు చేసుకొనే పద్ధతి లేదు. వారు ఎన్నుకున్న సభ్యులు వారికి యిబ్బందిగా వ్యవహరించినట్లయితే రీకాల్ చేసే పరిస్థితి వుంది. ఈనాడు దయచేసి యీ రాజశేఖర రెడ్డిగారు ఏదో జరిగింది యిక మీదట వుండదని సభకు హామీ యిచ్చినట్లయితే సిద్ధంగా వున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి : రాజశేఖర రెడ్డిగారు యిపుడు సభలో కూడా, బయట స్టేట్‌మెంటు యిచ్చారు అనుకుంటే-బాగా రెడ్డిగారు దురదృష్టకరమని అన్నారు. అదే మాట కనుక రాజశేఖర రెడ్డిగారు అంటే విత్‌డ్రా చేసుకోవచ్చు ఎందుకంటే, యీ సంప్రదాయాన్ని మనం తప్పు అని చెప్పాలి. సభ్యుడు సరిదిద్దు కోవడం గాని యిక్కడ ఆ విధంగా రాలేదు. బాగా రెడ్డిగారు చెప్పడం సమంజసం గాదు.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి : నేను చెప్పింది ఏమిటంటే, నేను ప్రజలకు చెప్పవలసిన అవసరం వుందని చెప్పాను. నేను చేర్‌ను ఎప్పుడూ అగౌరవ పరచా లని ఉద్దేశం లేదు. యింతకు ముందు మనవిచేశాను. ప్స్లీ చెప్పడానికి అభ్యం తరం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : యిపుడు బాగా రెడ్డిగారు చెప్పినట్లుగా వారు యీ హౌను యొక్క మర్యాదలను, సంప్రదాయాలను పాటిస్తూ ఈ రకంగా ఈ మర్యాదలకు వ్యతిరేకంగా బయట కనుక చెప్పడం తప్పు అయనట్లయితే దాన్ని ఏదో రకంగా ఉపసంహరించుకోవాలి గాని ఆ విషయాన్ని ఫర్‌దర్‌గా పోవాలని లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు : అధ్యక్షా, గౌరవనీయ సభ్యులందరూ కూడా వారి వారి అభిప్రాయాలు వెలిబుచ్చారు, పవిత్రమైన ఈ శాసన సభ గౌరవాన్ని కాపాడడానికి వారు ఎంతో పవిత్రమైన భావంతో, భక్తితో వారి యొక్క క్రమ శిక్షణా విధానాన్ని వెలిబుచ్చినందుకు, యీనాడు జరిగిన దురదృష్టకరమైనటువంటి పరిస్థితికి వారు ఆందోళన తెలుపుతున్నందుకు, విధానసభ గౌరవం కాపాడడానికి వీరందరూ కూడా హృదయపూర్వకంగా వెలిబుచ్చినట్లయితే మా తెలుగుదేశం పార్టీ తరపున వీరందరికి కూడా హృదయ పూర్వక అభినందనలు వ్యక్తం చేస్తున్నాను. కాని నేను మనవిచేస్తున్నది, ఏదైనా సరే మానవుడు తప్పు చేయడం సహజం అని అనుకున్నప్పుడు, తప్పు చేసిన మానవుడు మానవతా దృక్పధంతో నిజంగా పశ్చా త్తాపపడి నేను తప్పు చేశాను యీ సభయెడల నేను పొరపాటుగా వ్యవహరించాను

కాబట్టి, మీరందరు కూడా నన్ను ఏ విధంగా సంకోచించవలసిన అవసరం లేదు. భవిష్యత్తులో గౌరవ ప్రదంగా మెలగుతాను, యిటువంటి సంఘటన మరొకసారి రానివ్వనని చిత్తశుద్ధి కలిగి మాటలతో కాకుండా చిత్తశుద్ధితో నిరంకుశమైన భావంతో, ధైర్యంతో వారు చెప్పగలిగినపుడు అటువంటి దాన్ని గౌరవించడంలో మన్నించడంలో మా తెలుగుదేశం పార్టీకి అభ్యంతరం లేదని నేను తమకు సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర : ఈ సభలో యింకొకటి మనవి చేయవచ్చు. ఏది ఏమైనా చర్చ యింత గంభీరంగా జరుగుతున్నపుడు ఏది మాట్లాడిన చప్పట్లుకొట్టే అలవాటు మాన్పించాలి. ఏమిటి? అర్థం కాకుండా వున్నది. ఎందుకు చప్పట్లు కొట్టాలి?

శ్రీ మహమ్మద్ రజబలి : అధ్యక్షా, యిపుడు ముఖ్యమంత్రిగారు చెప్పింది ఒకటి చాలా వాల్యుబుల్ సజెషన్ అనుకోండి. నేను, అసలు యిక్కడ వచ్చినటువంటి వ్యవహారం అది కూడా మన ఆంధ్రప్రదేశ్ శాసన సభ యొక్క ఔన్నత్యం, హుందాతనం గాయపరిచే విధంగా మిత్రుడు రాజశేఖర రెడ్డిగారు స్పీకర్‌పై చేసిన ఆరోపణలు అని తెలిసిపోయింది. సరే, వారు కొంత సంజాయిషీ యిచ్చారు. కాబట్టి యిపుడు నిర్బంధంగా ఎన్.టి.రామారావు చెప్పినట్టుగా యీ మతలబులతో నిమిత్తం లేకుండా యీ విషయాన్ని పరిష్కరించుకుని మనందరం కూడా గౌరవ మర్యాదలు కాపాడడానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవాలి. ఏది ఏమైనా ఒక పెద్ద బ్యాకు గ్రౌండు ప్రజాస్వామ్యం కలిగినటువంటిది. ఇదే శాసనసభలో 20 సంవత్సరాల నాడు నేను స్పీకరుకు వ్యతిరేకంగా యిలాంటి ఒక ఘటనను ఎదుర్కొవలసి వచ్చింది. ఆ ఘటన ఎదుర్కొన్నపుడు కూడా నెగొషియేషన్స్ జరుగుతున్నవి. పార్టీ నాయకులు విడివిడిగా చాంబరులో కూర్చుని స్పీకరుతో నెగొషియేషన్స్ జరుపుకున్నాం, జరిపిన తరువాత ఎవరిది లోపం, ఎవరిది ఏమి అనే విషయం కూడా ఆ రకంగా దాన్ని నివృత్తి చేసుకోవడం జరిగింది. అందుకని మానవుడు ఎవరైనా ఒకరు తప్పు చెయక తప్పదు. అయినా యీ సంజాయిషీలో నాకు వచ్చే అభిప్రాయం ఏమిటంటే ప్రజలు మనలను ఇక్కడికి పంపినపుడు ప్రజాస్వామ్యాన్ని నేను తలదన్నునని ఒక ఓతు తీసుకుని రావడం జరిగింది. యిక్కడికి వచ్చిన తరువాత ఫారమ్స్, నారమ్స్ పాటించాలి. మళ్లీ నేను ప్రజల దగ్గరికే పోతాను అనే భావన కరెక్టు కాదు. యిపుడే విద్యాసాగరరావుగారు చెప్పారు. రీకాల్ అనే విషయం మన పార్లమెంటు ప్రజాస్వామ్యంలో ఎక్కడా లేదు. అందువల్ల నేను పరిష్కారం చేసుకోవాలని మనవిచేస్తున్నాను. ఆ పరిష్కారం నిర్వంధంగా, సంజాయిషీలో పశ్చాత్తాపం వెలిబుచ్చడం, వ్యవహరించడం, యిక నుంచి భవిష్యత్తులో యిటువంటి పొరపాటు జరగకుండా చూసుకోవడం, మన ఔన్నత్యం

మనకున్న పార్లమెంటరీ విధానాన్ని యిక్కడ రిప్లెక్టు చేయడం జరుగుతుంది. అందుకు భిన్నంగా పోతే, తప్పు చేసినవారమవుతాము. క్షమా భిక్ష కోరిన వారు న్యూనతగా భావించకోకూడదని చెపుతున్నాను. దాన్ని హుందాతనంగా స్వీకరించి పరిష్కార మార్గాన్ని చూపించి, యిపుడు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు వ్యతిరేకంగా పోవలసిన అవసరం లేదు. కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయి. యికనుంచి జరగకుండా మనం చూడవలసిన అవసరం వుంది. అందుకు నిర్ద్వంధంగా పశ్చాత్తాపాన్ని చెపితే చాలా మంచిదని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, యిపుడు, అసలు యీ సమస్య ఎంప్లాయిస్‌కు సంబంధించి సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చిన గాని మీద వచ్చిందని మరచిపోకూడదు అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఓంకార్ : మేము ఒక నిర్దుష్టమైన సమస్య మీద ప్రివిలెజి మోషన్ పెట్టాము. దాని మీద స్పష్టంగా చెప్పిందేమిటంటే, సభకు బయట స్పీకరు మీద చేసినటువంటి ఆరోపణలు సభకు అవమానం, స్పీకరుకు అవమానం చాలా అప్రతిష్ఠకరమైనది. యిది మన పరువు, మర్యాదలు మంటకలుపుతున్నాయి. యిక్కడ రెండు సమస్యలు వున్నాయి. ఏదో జరిగిపోయింది నేను బేషరతుగా క్షమాపణ చెప్పుకుంటున్నాను. యికపోతే, ఎందుకు చెప్పాలి అని సమర్థించుకోవడం అది వేరే విషయం. ఒకే ఒక విషయం – ప్రివిలెజి కమిటీకి పంపడం, బేషరతుగా క్షమాపణ చెపితే డ్రాప్ చెయడం యిది మీ డిస్క్రిషన్‌పై ఆధారపడి వుంది. సమర్థించుకునే విషయంలో యింకా చర్చ కొనసాగించడం మంచిది కాదు

డా. వై. యస్. రాజశేఖర రెడ్డి : దయచేసి మీరు అవకాశం యివ్వాలి. ఈ రోజు మేము ముఖ్యమంత్రిగారి పైన యిచ్చిన ప్రివిలేజ్ మోషన్ మీద యిదే పద్ధతి ఈ హౌస్‌లో చర్చజరగవలసి వుంది.

(ఇంటరప్షన్)

వినే ఓపిక లేకపోతే నేను చెప్పడం మానుకుంటాను, ముఖ్యమంత్రిగారి పైన ప్రివిలేజ్ మోషన్ యిస్తే యిదే హౌస్‌తో ఆయన మెంబర్ కనుక ఆయన మాట్లాడడానికి అవకాశం యిచ్చి ప్రివిలేజ్ మోషన్ యిచ్చిన వారం కనుక మాకందరికి అవకాశం యిచ్చి అది ప్రివిలేజ్ అవునా కాదా అని నిర్ధారించవలసిన బాధ్యత స్పీకర్‌గారి మీద వుంది. దురదృష్టవశాత్తు మేము కాంగ్రెస్ వారము కనుక నో లేక ప్రతిపక్షపార్టీగా వుంతదమో, దీనికి కారణం ఏమిటో కాని దాన్ని గురించి మాట్లాడకుండా ఈ రోజు దాని తరువాత జరిగిన సంఘటన గురించి యింతసేపు ఈ హౌస్‌లో టైమ్ తీసుకోబడ్డది. ఏది ఏమయినప్పటికి కూడా ఆ ప్రివిలేజ్ మోషన్

సంగతి-మేము ముఖ్యమంత్రి మీద యిచ్చిన ప్రివిలేజ్ మోషన్ సంగతి తేల్చబడ లేదు. స్పీకర్‌గారు అన్నారు మీరు బాగా రెడ్డిగారు చాంబర్స్‌లోకి వస్తే దాని గురించి మీతో మాట్లాడతాను అని. నిన్న మేము ఛాంబర్‌లోకి వెడితే తరువాత మాట్లాడతామని అనడం జరిగింది. అంటే ఇంకొకరి మీద యిచ్చే ప్రివిలేజ్ మోషన్ అయితే తక్కువ ప్రయారిటీ, మా మీద యిచ్చేది అయితే ప్రయారిటీ, అధ్యక్షా, నా బాధను కూడా కొంచెం అర్థం చేసుకోండని మనవిచేస్తున్నాను. నాకు చైర్‌ను అగౌరవపరచాలనే వుద్దేశం లేదు, కానీ మా బాధను కూడా కొంచెం అర్థం చేసు కోవాలి. మేము మానవ మాత్రులము. మాకు బాధలు వుంటాయి. మేము ఈ హౌస్‌లో యింకొక విధంగా ట్రీట్ చేయబడకూడదనే వుద్దేశం మాకు వుంటుందని మీరు గుర్తు వుంచుకోండని మనవి. మొన్న దాదాపు 5 లేక 6 రోజుల క్రితం బహుశా గత సోమవారం అనుకుంటాను-ఇందిరాగాంధీ గారిని గురించి గౌరవసభ్యులు శ్రీ నర్సింహులుగారు మాట్లాడుతూ కొన్ని రిమార్క్స్ అలేజ్ చేసినప్పుడు, కొన్ని విషయాలను మాట్లాడిన్నపుడు మేము వాటిని ఎక్స్‌పంజ్ చేయండని అడిగితే, మేము దాన్ని గురించి హౌస్‌లో కొంత గట్టిగా డిమాండ్ చేసిన తరువాత స్పీకర్ గారు నేను తరువాత రూలింగ్ యిస్తాను, వెంటనే అవి ఎక్స్‌పంజ్ చేయవలసిన అవసరం వుంది లేనిదీ చూసి తరువాత రూలింగ్ యిస్తాను, మీరు దయచేసి మీమీ కుర్చీలలో కూర్చోండి అని చెప్పినప్పుడు మేము స్పీకర్‌గారిని ధిక్కరించకుండా సభా గౌరవమర్యాదలకు ఏ మాత్రం యిబ్బంది కలుగకుండా స్పీకర్‌గారి మాట విని కూర్చోవడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు 1. 1/2 గంటల ప్రాంతంలో ప్రెస్‌కు సంబంధించిన సోదరులు స్పీకర్‌ను అడిగినప్పుడు ఆ రిమార్క్స్ ఎక్స్ పంజ్ కాబడతాయా. లేదా? మేము వాటిని పబ్లిష్ చేయవచ్చునా, చేయకూడదా అని అడిగినప్పుడు స్పీకర్‌గారు నేను యింకా దాని గురించి టేప్‌లను వినలేదు.

(ఇంటరప్షన్)

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి : 1 1/2 గంటలనుండి ఇటువైపు సభ్యులు మాట్లాడినా, అటువైపు సభ్యులు మాట్లాడినా ఇంటరప్ట్ చేయడం జరుగుతోంది. ఇది ఏమి సభ?

శ్రీ ఎ. నరేంద్ర : మాట్లాడుతున్న సభ్యుని హక్కును ఎందుకు హరించాలి? వారిని మాట్లాడనివ్వండి అధ్యక్షా. చివరికి ఏమి చెప్పబోతున్నారో విని, తరువాత ఆలోచిద్దాము.

డా. వై. యస్. రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, ప్రెస్ సోదరులు ఆయన దగ్గరకు వెళ్ళి అడిగినప్పుడు స్పీకర్ గారు ఇంకా నేను టేప్‌లు వినలేదు. నేను

రికార్డ్సు పెరూజ్ చేయాలి, మీకు ఏది నమ్మకం అయితే అది చేయండి అని అన్నారు. మాకు యిబ్బంది వుంటుంది కదా. ఏదో ఒక నిర్ణయం త్వరగా చెబితే మంచిది అని కొందరు అడిగినప్పుడు స్పీకర్‌గారు అందులో థ్రిల్ ఏమి వుంటుంది, మీరు ఏది సమ్మతం అనుకుంటే అది చేయండి. ఏదీ లేకపోతే థ్రిల్ ఏమి వుంటుంది అనడం జరిగింది. నేను ఏవరిమీదా ఎలిగేషన్స్ ఆట్రిబ్యూట్ చేయడం లేదు. ఆ రోజు ఆల్టిమేట్‌గా జరిగింది ఏమిటంటే ఇందిగా గాంధీగారి మీద చేసిన ఎలిగేషన్స్, ఏట్రిబ్యూషన్స్, వాటెవర్ దె మే బి.

(శ్రీ యన్. నర్సింలు లేచి నిలబడ్డారు) (ఇంటరప్షన్)

చైర్మన్ : ప్లీజ్ టేక్ యువర్ సీట్.

డా. వై. యస్. రాజశేఖర్ రెడ్డి : ఆ రోజు పేపర్‌లో రావడం జరిగింది. తరువాత రోజు అవి ఏక్స్‌పంజ్ కాబడ్డవి. ఏ విధంగా దాని పర్పస్ సర్వ్ అయిందో దయచేసి మీరు ఒక్కసారి ఆలోచించండి అని మనవి చేస్తున్నాను. పర్పస్ ఆఫ్ ఎక్స్‌పంషన్ ఈజ్ అన్‌ఫార్చునేట్‌లీ నాట్ సర్వ్‌డ్ నేను ఈ రోజు యిక్కడ కూర్చొని మోటివ్స్ ఆట్రిబ్యూట్ చేయడంగానీ, ఇలాంటి, ఇలాంటి సంఘటనలు జరిగాయని చెప్పడం కానీ కాదు. నేను మాటలాడిన రిమార్క్సు కనీసం నాలుగు, ఐదు సార్లు ఎక్స్‌పంజ్ కావడం వల్ల మావి ఎక్స్‌పంజ్ ఆవుతాయి. ఇంకొకటి అయితే పర్పస్ సర్వ్ అయ్యాక ఎక్స్‌పంజ్ అవుతాయి. ఈ విధమైన పద్ధతిలో ఈక్వల్ ట్రీట్‌మెంట్ రావడం లేదనే వుద్దేశంతో నాకు కొంత కోపం వచ్చి నేను ఆవేశంలో చెప్పడం జరిగిందని మనవిచేస్తున్నాను. చెప్పిన వాస్తవాన్ని నేను కాదనడం లేదు. ఈ రోజు నా వైపు నుండి గానీ, చైర్ ప్రక్కనుండి గానీ గౌరవ సభ్యులు ఏ ఒక్కరి వైపు నుంచి గానీ, ఏ విధమైన తప్పులు లేకుండా హౌస్‌లో అందరము సమాన హక్కులు కలిగియుండి సత్‌సాంప్రదాయాలను ఈ హౌస్‌లో నెలకొల్పాలని దీని గురించి యిప్పుడు జరిగిన టేట్టల్ అన్‌ఫార్చునేట్ సిట్యుయేషన్‌కు అన్ని రకాలుగా అంతమంది కలిసి, ఈ అన్ని కారణాలవల్ల జరిగిన అన్‌ఫార్చునేట్ సిట్యుయేషన్‌కు గడచిన కొన్ని రోజులుగా జరుగుతున్న పరిస్థితులకు నేను సారీ అని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ యం ఓంకార్ : వారు క్షమాపణ చెప్పలేదు. అందరము తప్పులు చేస్తున్నాము సారీ అని చెప్పారు. ఇది క్షమించరానిది. నేరుగా ప్రివిలేజ్ కమిటీకి పంపించాలి. మేము అందరం తప్పులు చేశాము అనడం సరికాదు. వారి తప్పును వారిని ఒప్పుకోమనండి.

రెవిన్యూ శాఖామాత్యులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి : అధ్యక్షా, మేము, ఈ సభలో వున్న గౌరవసభ్యులమందరము ఏమంటే రాజశేఖర్‌రెడ్డిగారు జరిగిపోయిన దానికి చింతిస్తున్నాననే భావం చెబుతూ ఇకముందు జరుగకూడదని చెబుతారని ఊహించాము.

అటువంటిది జరగలేదు కదా స్పీకర్‌గారి మీద మరల ఆరోపణ చేసినారు ఇందిరాగాంధీగారిని ఎవరో ఏదో అంటే సకాలానికి దానిని ఎక్స్‌పంజు చేయలేదని మరల వేరే వేరే ఆరోపణలు చేస్తూ ఉన్నారు. ఇదే రాజశేఖరరెడ్డిగారు మీసము తిప్పిన సందర్భాలు ఉన్నాయి. శాసనసభలో తొడకొట్టిన సందర్భాలు ఉన్నాయి. పోడియమ్ దగ్గరికి వచ్చి గుద్దిన సందర్భాలు ఉన్నాయి. ఒక శాసనసభ్యురాలు ప్రిసైడ్ చేస్తూ ఉంటే తల్లి అని గర్జించిన సందర్భాలు ఉన్నాయి. వీటికి అన్నిటికి చింతిస్తున్నాను అని చెప్పకపోగా మరల స్పీకర్‌గారి మీద ఆరోపణలు మొదలు పెట్టారు. ఇంకా ఆరోపణలు చేయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. బయట అసలు ఎవరైనా ఇప్పటికి ప్రజాస్వామ్య వ్యవస్థ చరిత్రలో స్పీకర్ గారి మీద పత్రికలకు ఎక్కిన సందర్భాలు ఉన్నాయా అని నేను ప్రశిస్తున్నాను? అటువంటి సందర్భం క్రియేట్ చేసి స్వయంతగా సృష్టించి పక్షపాతముతో వ్యవహరిస్తున్నట్లుగా చాటించి మరి ఆరు కోట్ల ప్రజానీకానికి చాటి చెప్పిన రాజశేఖరరెడ్డిగారు కనీసం ఒక్క మాట – ఇది జరిగిపోయింది, నేను చింతిస్తున్నాను ఇక ఇటువంటివి జరగకుండా చూస్తాను అనే మాట అనకుండా మనందరము కలసి సారీ అనుకుందాము, మనమందరము కలసి మరచిపోదాము, మనమందరము కలిసి ఎదో చేద్దాము అంటే ఇక్కడ ఎవరు ఏమి తప్పు చేశారు? చేసిన తప్పు ఒప్పుకొని ఇప్పటికైనా అన్‌కండిషనల్ అపాలజీ ఇస్తే తప్ప ఏ పరిస్థితులలోను ఇది క్షంతవ్యము కాదు, ప్రివిలేజెస్ కమిటీకి రిఫర్ చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం బాగా రెడ్డి : సీనియర్ సభ్యులు గౌరవనీయ శ్రీనివాసుల్‌రెడ్డి గారు వారు లేచినప్పుడు కొంత హీట్‌ను తగ్గిస్తారని నేను ఎక్స్‌పెక్టు చేశాను. కాని వారి స్పీచ్ ఇంకా కొంత హీట్‌ను ఏడ్ చేసేటందుకు పని ఇచ్చింది. సారీ అని చెప్పిన తరువాత-మనది అంతా ఒక కుటుంబముగా ఉన్నప్పుడు సారీ అని చెప్పిన తరువాత కూడా దానికి ఇంకా ఏమి చెప్పాలి? ఏట్లా చేయాలో ఇంకా గౌరవసభ్యులు సలహాలు ఇస్తారు. ఏ విధంగా ఉంటుంది అన్నది మనందరము ఒక కుటుంబము కాబట్టి ఆలోచించాలే కాని తీవ్రతను పెంచేదానికి ఆలోచించాలి అంటే అవి చాలా ఉన్నాయి. దానికొరకు ప్రయత్నం చేద్దాము.

శ్రీ ఎం. బాగా రెడ్డి : ఇప్పుడు సారీ అన్న తరువాత కూడా...

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : గౌరవ ప్రతిపక్ష నాయకుల యొక్క ఆందోళనను దృష్టిలో పెట్టుకొని నేను మళ్లా ఒకసారి నా తరఫున, బహుశ సభ మొత్తం తరఫున చెపుతున్నాను. మిత్రులు రాజశేఖర రెడ్డిగారు ఏమాత్రం ఉపోద్ఘాతం లేకుండా

I regret for all that has happened

అని ఒక మాట అంటే ఇంతటితో మనము చర్చ ముగిద్దాము. ఇంక ఏమీ ఉపోద్ఘాతము అక్కరలేదు.

I express my regrets for what all that has happened

అనే మాట అనమనండి.

Dr. Y.S. Rajasekhara Reddy : I regret for all that has happened,

Chairman : Now let us close this issue - we will now go to Matters under rule 329.

## BUSINESS OF THE HOUSE

శ్రీ వి. శ్రీరాములు : గతములో మెదక్ జిల్లా మార్కెటింగ్ వ్యవస్థలో జరిగిన కుంభకోణం గురించి మిత్రులు విఠల్ రెడ్డిగారు మేమందరం ఒక క్వశ్చన్ వేశాము. ఎలా అయింది అన్నారు. 22 30 తేదీలు అన్నారు. అది వస్తుందా?

Chairman . It will come.

శ్రీ ఎ నరేంద్ర : ఇక్కడ మనం హవుస్‌లో ఇంతసేపు చర్చ చేశాము. ఈ రోజు అయిపోయింది దానితో. మూడు రోజుల క్రిందట అంటే సభ వాయిదా పడినా 329 తీసుకుంటామన్నారు. మావి 329లు ఉన్నాయి. ఆ రోజున విద్యార్థుల మీద పోలీసులు లారి చార్జి చేశారు. 329లు, సి.ఏలు పోస్టుపోన్ అయ్యాయి అవి తీసుకోవాలి.

చైర్మన్ : తప్పకుండా తీసుకుంటాము.

శ్రీ ఎ. నరేంద్ర : రేపు పెట్టండి.

చైర్మన్ : ఎర్లిగా చేస్తాము.

డా ఎం. వి. మైసూరా రెడ్డి : ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ సెక్రటేరియట్ వారు. ఒక బులిటిన్ ఇచ్చారు. అందులో ఆస్తుల వివరాలు 12 సెప్టెంబరు 1985 లోగా తెలుపమని ఇచ్చారు. నాకు ఒక క్లారిఫికేషన్ అవసరం. ఇప్పుడు నా దగ్గర

ఒక మేనల్లుడు ఉన్నాడు. నా భార్యకు ఆస్థి ఉంది ; నాకు ఆస్థి ఉంది. ఇప్పుడు నేను వారిద్దరి ఆస్థులు కలిపి తెలపాలా, మాది ఉమ్మడి కుటుంబము. మేము ముగ్గురం ఉన్నాము.

Chairman : Consult your Advocate and whatever he says you do. It is left to you. It is left to the Members to declare whatever assets they got. It is in your choice.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి : నాది ఒక్కడిది ఇన్‌ఫారమ్ చేయమంటారా?

Chairman : It is your individual matter, You can declare whatever you like. That is all.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి : నాకే కాదు. చాలా మంది ఉమ్మడి కుటుంబాల వారు ఉన్నారు. భూకమతాల చట్టాలు ఉన్నాయి. సభ్యులందరూ ఒకే రకంగా ఇవ్వాలి కదా అందుకు క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

చైర్మన్ : ఇండివిద్యుయల్ కేస్ట్ మీరు ఏమేమి డిక్లేర్ చేయాలో చేయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : మేనల్లుడు, మేనమామ ఇలా చెప్పవలసి వస్తే చాలా వస్తాయి. సభ్యుడి కుటుంబం వరకే పరిమితమై ఉంటుంది. కుటుంబం అంటే మీ భార్య, పిల్లలు, తల్లిదండ్రులు.

చైర్మన్ : మైసూరా రెడ్డిగారికి బాగా తెలుసు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : కుటుంబము అంటే జాయింట్ ఫామిలీ. జాయింట్ ఫామిలీలో ఎవరెవరు ఉంటారో వారంతా జాయింట్ ఫామిలీ క్రింద వస్తారు.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి : రికార్డులలో వేరే విధంగా ఉంటుంది.

## MATTERS UNDER RULE 329

**re ; Alleged rape of 18 year old girl by Police Constable on the night of 31st August, 1985 at Wattepalli under Shamsheergunj Police Station limits in Hyderabad.**

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా యాకుత్‌పురాలో వుంటున్న 18 ఏళ్ల **12-30 P.M.**
అమ్మాయి తల్లిదండ్రులు దుబాయ్ పిల్లవానితో ఈమెను ఇచ్చి పెళ్లి చేయాలనే ఆలోచన చేస్తూంటే రాత్రి 10 గంటలకు ఆ యింటి నుంచి బయలుదేరి చుట్టాల యింటికి

పోవడానికి బయలుదేరింది. చ్రతినాక ఎ సి పి ఆ పిల్లను ఆపి ఎక్కడకు వెడుతున్నావని అడిగితే ఆమె తన యింటికి వెడుతున్నానని చెప్పింది. రాత్రి భాగమని ఆమెను ఇంటి దగ్గర విడిచి రమ్మని ఆ ఎ సి పి ఇద్దరు కాన్‌స్టేబుల్స్‌ని కూడా వెళ్లి ఆమెను ఇంటిదగ్గర దిగబెట్టి రమ్మన్నాడు. కంచె చేను మేసినట్లుగా ఆ రక్షకభటుడు భక్షక భటుడైనాడు. ఆడపడుచులు అమావాస్యనాడు అర్థరాత్రివేళ ఒంటినిండా సొమ్ములు పెట్టుకొని సెకండ్ షో సినిమాచూసి యింటికి వెళ్లగలిగిన రోజు వచ్చినపుడు తెలుగుదేశ ప్రభుత్వ కాలములో రామరాజ్యము వచ్చినట్లు అవుతుందని ముఖ్యమంత్రిగారు అనేకసార్లు చెప్పారు, కాని ఈ రోజున ఎవరికి రక్షణ లేకుండా పోయింది. ఈ ప్రభుత్వ కాలములో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమైనాయి. ఎస్.ఐ.ని చంపివేశారు, మానభంగాలు ఇతరులు చేయడం వేరు. పోలీసు వారే చేయడం దారుణం. విజయవాడ హైవేలో పోలీసులు ఒక స్త్రీ మీద అత్యాచారం చేసిన సంగతి దృష్టికి వచ్చింది. పోలీసు కాన్‌స్టేబుల్ ఆ అమ్మాయిని ఆటోలో తీసుకువెడుతూ ఎందుకు, ఎక్కడకు వెడుతున్నావని అడిగితే ఆ అమ్మాయి తన బాధను కాన్‌స్టేబుల్‌కి చెప్పుకొనడం జరిగింది. ఆమె తల్లిదండ్రులు ఆమెను దుబాయివానికి యిచ్చి పెళ్లి చేయాలని ప్రయత్నిస్తున్నారని చెప్పింది. ఆ కాన్‌స్టేబుల్ ఆ అమ్మాయిని ఒక రహస్య ప్రదేశానికి తీసుకువెళ్లి మానభంగము చేసే సమయంలో ఆ అమ్మాయి పెట్టిన కేకలను విని ఆ ప్రక్కనే వున్న వారు వచ్చి ఆ కాన్‌స్టేబుల్‌ని పట్టుకొని పోలీసుకు అప్పగించడం జరిగింది. రాత్రి కాదు కదా, పగలే హైదరాబాదు నగరంలో ఒకరూ తిరగలేని పరిస్థితి ఏర్పడి, రోజురోజుకు దిగజారుతున్నది. ఉగ్రవాదుల చర్యలను ఆదుపుచేస్తామని ఇంతకుముందే హోమ్ మంత్రి గారు చెప్పివున్నారు. పోలీసుతే ఈ విధంగా మానభంగం చేయడానికి పూనుకొంటే ప్రజలను రక్షించేది ఎవరు? ఆ కాన్‌స్టేబుల్‌ని పట్టుకొని అక్కడున్న ప్రజలు పోలీసుకు అప్పగించారు. అతనిని రిమాండ్‌లో వుంచారు. ఆటో డ్రైవర్‌ను ఈ కాన్‌స్టేబుల్ వెంట వున్న మరొక కాన్‌స్టేబుల్‌ని పట్టుకొనడం జరగలేదు. ఎ సి పి ఈ అమ్మాయిని యింటివద్ద దిగపెట్టమన్ని చెబితే ఈ విధమైన దారుణాన్ని చేసిన కాన్‌స్టేబుల్స్‌ని రిమాండ్ చేయడం కాదు, సస్పెండ్ చేయడం కాదు డిస్మిస్ చేయాలని మనవిచేస్తున్నాను.

కఠిన శిక్ష విధించడానికి వీలుగా చార్జి షీట్ ఫైల్ చేయాలి. ఆదే పోలీసు స్టేషన్‌లో వున్న పోలీసువారి చేత చార్జి షీటు పెట్టిస్తే కొద్ది రోజుల తరువాత అతను తప్పు చేసినట్లు రుజువు చేయడం కష్టమవుతుంది. కాబట్టి ఈ కేసును సిబిసిఐడికి యిచ్చి తగిన శిక్ష పడే విధంగా చూడాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర : అధ్యక్షా, ఇది తీవ్రాతి తీవ్రమైన సమస్య. మేము చెప్పినదంతా మంత్రిగారు విని వారికి వచ్చిన రిపోర్టును చదువుతారు. ఆ అమ్మాయి ప్రవర్తన మంచిది కాదు, చెడు తిరుగుడు తిరిగే అమ్మాయి అంటారు. ఆడపడుచుల గురించి ముఖ్యమంత్రిగారు అనేకసార్లు మాట్లాడడం విన్నాం. వారికి ఏ విధమైన కష్టాలు లేకుండా రక్షణ కలుగచేసే బాధ్యత ప్రభుత్వం స్వీకరిస్తుందని అనేకసార్లు, ఎన్నికల సభలలో చెప్పి పత్రికలద్వారా అదే అభిప్రాయాన్ని కలుగచేశారు. ఈ రోజున సిగ్గుతో తలవంచుకొనే పరిస్థితి ఏర్పడింది. పత్రికలలో కార్టూనులు వేస్తున్నారు, వ్యంగ్యముగా కార్టూనులు వేస్తున్నారు. ఆడది ఎక్కడకు పోయినా రక్షణ కలుగచేయాలి అని అన్నగారు చెప్పారు. ఆడది ఒంటరిగా తిరుగుతున్నది. కాబట్టి ఈ విధమైన శిక్ష విధించాను అని కాన్‌స్టేబుల్ చెప్పినట్లుగా కార్టూన్ వేయబడివుంది. శిక్ష అంటే రేప్ చేయాడం అర్థరాత్రివేళ తిరిగేవారికి ఈ విధంగా రక్షణ కలుగచేయాలని తెలుగుదేశం ప్రభుత్వం పోలీసులకు చెప్పినదా? ఆ అమ్మాయి ఒక్కతే పోతూవుంటే ఎసిపికి అనుమానము వచ్చి యిద్దరు కాన్‌స్టేబుల్స్‌ని పిలిచి ఆమెను యింటి దగ్గర వదిలి రమ్మనమని చెప్పి పంపించారు. దారిలో ఎందుకు ఈ విధంగా చేశారు? ఇక రక్షణ ఎక్కడ వుంది అని ప్రతివారికి అన్పిస్తుంది. ఈమె అరుపులు విని ప్రక్కనే వున్న కొంతమంది ముస్లిమ్ సోదరులు సఫియా అనే ఈ అమ్మాయిని రక్షించడానికి పరుగెత్తారు. ఆ కానిస్టేబుల్ పారిపోవడానికి ప్రయత్నం చేశారు. వారితో వున్న ఇంకొక కాన్‌స్టేబుల్, ఆటో డ్రైవర్ తన దగ్గర వున్న గన్‌లో కాపలా కాస్తూ వుంటే ఈ కాన్‌స్టేబుల్ రేప్ చేసే ప్రయత్నం జరిగింది. వల్లిమా చేసుకొంటున్న కొంత మంది వ్యక్తులు కేకలు రావడంతో పరుగెత్తుకువచ్చారు. దానితో ఇంకొక కాన్‌స్టేబుల్ ఆ అమ్మాయిని రేప్ చేయడానికి అవకాశం రాలేదు. ఉద్దేశం ఉంది. ఇద్దరూ కలిసి చేయాలని ఉద్దేశ్యం వుంది. కేవలం 6359 నంబరు కాన్‌స్టేబుల్‌నే సస్పెండ్ చేశారు. తోడు వున్న నంబరు 7098 కాన్‌స్టేబుల్‌ని ఎందుకు సస్పెండ్ చేయలేదు? ఆటో డ్రైవర్‌ను ఎందుకు పట్టుకొనలేదు. వారు పారిపోవడం జరిగింది. ఆడవారు పోలీసులకు ఏవిధంగా ఆహూతి అవుతారో అర్థము కాకుండా వుంది. ఒక్కరే అర్థరాత్రిపూట వెళ్లే పరిస్థితి లేదనేది స్పష్టమైంది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎలాంటి పరిస్థితి ఏర్పడిందంటే ఎం.ఎల్.ఏలుగా వున్నవారము మొదము ఎత్తుకోలేని పరిస్థితి వచ్చింది. ఎం.ఎల్.ఏ క్వార్టర్స్ మీదుగా ఒక అమ్మాయి బిర్లా మందిరానికి వెళ్లిందట. ఆమె తండ్రి కూతురును పిలిచి ఎక్కడకు వెళ్లావు అని అడిగాడుట. బిర్లా మందిరానికి వెళ్లి వస్తున్నాని చెప్పిందట. ఎం.ఎల్.ఏ క్వార్టర్స్ మీదుగా

ఎందుకు పోయావు అన్నట్లు కార్టునులు వస్తున్నాయి అంటే ఎం ఎల్.ఎ క్వార్టర్స్‌లో వున్న ఎం.ఎల్.ఎ.లు అందరూ అదే మనస్తత్వంలో వున్నారనే భావం కలిగిన తరువాత ఎం.ఎల్.ఎ.లకు పరువుపోయిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో వుంది ఇంకొక కాన్‌స్టేబుల్ కూడా వుండగా ఇతనిని ఒక్కడినే ఎందుకు సస్పెంట్ చేశారు? అక్కడ ఎ సి పి ఈ అమ్మాయిని యింటి దగ్గర వదిలి రావాలని చెప్పారు. ఈ అమ్మాయిని ఆ ఎ సి పి నిర్లక్ష్యముగా ఎందుకు వదిలివెళ్లారు? వారు నిర్లక్ష్యముగా వదిలి ఈ ఇద్దరు కాన్‌స్టేబుల్స్‌కి అప్పగించడంవల్ల ఈ సంఘటన జరిగింది. ఆ ఎ సి పి మీద చర్య తీసుకొనవలసిన అవసరం వుంది. అధికారాలు ఎ సి పి కి అప్పగించాము. కాన్‌స్టేబుల్స్‌నే సస్పెండ్ చేయడం న్యాయం కాదు. అధికారులను వదిలిపెట్టి చిన్న వారిని పనిష్ చేస్తున్నాము. కట్టుదిట్టాలలో వుంచడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మన్ జానీ : అధ్యక్షా, ఈ సంఘటనను పోలీసు వ్యవస్థకే అవమానకరంగా పరిగణించవలసి వుంటుంది.

శ్రీ ఎం. ఓంకార్ : ఈ రోజు నాన్ అఫీషియల్ డే. ఇప్పటికే చాల టైము అయింది. మిగతా కొద్ది టైము ఇప్పుడు జరుగుతున్న ఐటమ్ అయిన తరువాత తీసుకోవాలని కోరుతున్నాను.

చైర్మన్ : 329 పోస్టుపోన్ చేయమంటారా?

శ్రీ ఎం. ఓంకార్ : అవసరమైతే చేయండి. అయితే ఇప్పుడు జరుగుతున్నది అయిన తరువాత నాన్ అఫీషియల్ బిజినెస్ తీసుకోండి.

شری ابراہیم بن عبداللہ مسقطی۔

جناب اسپیکر صاحب!

۳۰ اگست کی رات میں ایک لڑکی اپنے خاندان کے لوگوں کو دعوت دینے کیلئے جارہی تھی کیونکہ صبح میں جہانگیر پیراں کی درگاہ کو زیارت کیلئے جانے والے تھے۔ ایک طرف لڑکی کا والد دعوت دینے کے لئے گئے تھے۔ اور دوسری طرف یہ لڑکی دعوت دینے کیلئے نکلی تھی جو آٹو رکشا میں بیٹھ کر جارہی تھی اس لڑکی کی عمر ۱۸ سال تھی اس لڑکی کو راستے میں اے۔سی۔پی نے روک لیا اور اس بچی کو دو جوانوں کے حوالے کیا اور کہا کہ اس لڑکی کو پولیس اسٹیشن لے جائیں۔ ڈاکٹر چنا ریڈی صاحب چیف منسٹر تھے اس وقت پولیس کیلئے ایک سرکولر نکالا گیا تھا کہ اگر کسی عورت کو پولیس اسٹیشن لاتا ہو تو اے سی پی سے کم رینک کا عہدیدار نہیں لایا جاسکتا اس سرکولر کو نظر انداز کرتے ہوئے اس اے سی پی نے ۲ جوانوں کے حوالے کیا۔ یہ جوان اسی آٹو رکشا میں بیٹھ کر ونڈاپلی کے مقام پر لے گئے۔ ایک جوان اس کی عصمت ریزی کی اور دوسرا جوان نگرانی کر رہا تھا۔ اسکے گھر کے بازو گھر میں ولیمہ کی تقریب تھی۔ اس بچی کی چیخ و پکار سن کر لوگ جمع ہوگئے۔ جوان عصمت ریزی کیلئے پتلون بھی اتار دیا تھا۔ اسی حالت میں لوگ پکڑ لئے اور اسی حالت میں ناکہ کو لائے اس وقت ناکہ میں کوئی افسر نہیں تھا۔ جوان نے اس آٹو رکشا والے کو بڑا دیا۔ کیونکہ وہ آٹو رکشا والا یہ سب حالات کو اپنے نظروں سے دیکھا تھا۔ یہ ایک چشم دید گواہ تھا۔ اس لئے اس کو بڑا دیا گیا۔ اس لڑکی کو رات بھر ناکہ میں رکھا صبح میں اس کے والد کے گھر گئے اسکو ڈریا اور دھمکایا گیا کہ اگر پولیس میں کہا تو تیرے ساتھ برا سلوک کیا جائیگا۔

پولیس ڈرا کر غلط بیانی سے کام لیا ہے اس لڑکی کو عثمانیہ دواخانے جاکر معائنہ کیا گیا لیکن سرٹیفیکٹ اسی وقت نہیں لیا گیا میں اسی رات میں اے سی پی کو اور کمشنر کو ٹیلیفون کیا کہ شمشیر گنج پولیس سٹیشن والے صحیح اطلاع نہیں دے رہے ہیں۔ کمشنر نے اے۔سی۔پی کو فون کیا۔ اے سی پی نے مجھے اطلاع

دی کہ لڑکی کو گھر بھیج دیئے ہیں ۔ میں نے خود اس لڑکی کے گھر گیا اس لڑکی کے والد سے گفتگو کیا وہ سہما ہوا اور ڈرا ہوا تھا ۔ سب مہمان جمع ہوگئے تھے ۔ صبح میں جہانگیر پیرانؒ درگاہ کو جانے کیلئے ۔ لیکن درگاہ کو جانے کے بجائے اس گھر پر ایک ماتم ہوگیا ۔ کیونکہ اس لڑکی کی شادی مقرر کی گئی تھی ۔ یہ لڑکی بیر حلقہ میں دبیرپورہ دروازہ سنہار کی گلی میں رہتی تھی ۔ اس لڑکی کا نام صفیہ اسکے والد کا نام عبدالرحمٰن ہے میں اس واقعہ سے واقف ہونے کے بعد کمشنر پولیس کو فون کیا ۔ اور اے سی پی کو فون کیا تو اے سی پی نے مجھے فون پر کہا کہ اس جوان کو معطل کیا گیا اور اسے عدالت کی تحویل میں دے دیا گیا ۔ میں کہنا چاہتا ہوں کہ اس ناکہ کے افیسر نے جو کارروائی کر رہے ہیں میں اس سے مطمئن نہیں ہوں بلکہ اسکی تحقیقات انٹیلیجنس کے ذریعہ کروائی جائے ۔ اسی طرح کے کئی واقعات سٹی میں روز بروز ہوتے رہتے ہیں رات کے وقت کوئی عورت راستہ سے گذرنا ایک مصیبت ہوگیا ہے آٹو رکشا میں جانا بھی عذاب ہوگیا ہے ۔ ہر جگہ پر پولیس کے جوان روکتے ہیں ۔ ان جوانوں کو روکنے کی کیا ضرورت ہے جبکہ ان کا کوئی آفیسر انکے ساتھ نہیں ہوتا ۔ کیونکہ ہماری بہین اور مائیں دعوتوں اور شادیوں سے گھر واپس ہوتی ہیں تو ان لوگوں کو بھی روکا جاتا ہے ۔ اور ان کے ساتھ غلط گفتگو کی جاتی ہے اور پولیس کے الفاظ استعمال کئے جاتے ہیں ۔ لیکن پولیس والوں میں کوئی اخلاق نہیں ہے میں چاہتا ہوں کہ جس طرح سے تلگو دیشم ایم ایل ایز کو گنڈی پیٹ میں ٹرننگ دی گئی اسی طرح سے ان پولیس والوں کو بھی اخلاق سیکھانے کیلئے کلاس رکھیں ۔ یہ عورتوں کے ساتھ ایسا غلط سلوک کرتے ہیں جیسے کہ وہ کوئی عقیدت نہیں رکھتے اور جتنے لوگ سڑک سے گذرتے ہیں ان کے ساتھ بھی بڑا ہی غلط رویہ رہتا ہے انکے ساتھ گالی گلوچ کرتے ہیں راستہ گذرنا مشکل ہوگیا ہے ۔ اسی طریقہ سے میں ایک مرتبہ پولیس اسٹیشن چارمینار گیا تھا ۔ اس پولیس اسٹیشن میں کیا کیا دھندالیاں چلتی ہیں میں خود اپنے آنکھوں سے دیکھا کہ سنہار اور مارواڑی طبقہ کے لوگوں کو سٹہ کھیل رہے تھے اور ان لوگوں کو مار پیٹ کرنے کے بعد ننگا کیا گیا اور ناشائستہ حرکت کی گئی اس کی اطلاع میں نے ...سف منسٹر صاحب کو دی لیکن آج تک کوئی کارروائی نہیں کی گئی ۔

శ్రీ మహమ్మద్ జానీ : హైదరాబాదు నగరంలో ఆడపడుచులు ఆటోలలో తిరగడానికి వీలు లేని పరిస్థితి యిక్కడ వుంది. ప్రత్యేకముగా మగవారు తిరుగుతున్నా పట్టుకొంటున్నారు. అదృష్టమో, దురదృష్టమో నాకు ఒక అలవాటు వుంది. సినిమాలు చూసే అలవాటు. నేను సినిమా చూసి వస్తూ వుంటే ఆపితే నేను ఎం.ఎల్.ఏ అని చెప్పాను. గూండాలు తిరుగుతున్నారు అంటే నేను బాధ్యత గల మనిషిని ఎం.ఎల్.ఏని చెప్పాను. ఆగస్టు 31వ తేదీన సఫియా అనే అమ్మాయి ఆటోలో పోతూ వుంటే ఎసిపి జయరామి రెడ్డిగారు ఎందుకు ఆపవలసి వచ్చింది. ఆపినపుడు ఆమెను ఆమె ఇంటి వద్ద దించవలసిన బాధ్యత ఆయనకు వున్నదా లేదా? సఫియా అనే ఆ అమ్మాయిని ఎసిపి జయరామిరా రెడ్డి తీసుకొని వెళ్లి ఆమె యింటిలో అప్పజెప్పవలసిన బాధ్యత అయనకు వుండినది. దురదృష్టవశాత్తు ఆ బాధ్యతను ఆ జయరామి రెడ్డి విస్మరించారు. నాగేంద్ర, షెక్ ఖాజావలి అనే కానిస్టేబుళ్లకు ఆ బాధ్యతను అప్పగించి ఆమె యింటి వద్ద వదిలిపెట్టమంటే, వారు చేయవలసిన పని చేశారు యీ యిన్సిడెంట్‌లో. నేను హోం మినిష్టరు గారిని ప్రశ్నిస్తున్నాను. రక్షణ చేయవలసిన పోలీసు వారు ఇలాంటి పని చేశారు. దౌర్భాగ్యకరమైనటువంటి పోలీసు వ్యవస్థ యీ విధంగా వుందని నేను పోలీసు డిమాండు మీద మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థలో సమూలంగా మానసిక మార్పు తీసుకురావలసిన సమయం ఆసన్నమైందని చెప్పాను. ఇన్ని రోజుల నుండి చెబుతున్నాను. కన్సల్టేటివ్ కమిటీలో ప్రత్యేకంగా హోం మినిష్టర్ గారికి చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తు నేను చెప్పిన వాటి మీద చర్య తీసుకోలేదు. రాష్ట్రాన్ని పోలీసులు అధోగతి పాలు చేస్తున్నారు. ఏ విధంగా అరికడుతారు? ఈ జరిగే అరాచకాన్ని ఏ విధంగా అరికడుతారు? ఇప్పుడు జరిగిన యిన్సిడెంట్‌లో కేవలం నాగేంద్రను ఘరొకరిని సస్పెండ్ చేసినంత మాత్రానా యిలాంటి సంఘటనలు తగ్గవు. పూర్తిగా పోలీసుల ఆలోచనా విధానములోనే మార్పు తీసుకురావాలి. పోలీసుల సెలక్షనును పోలీసు వ్యవస్థను మార్చవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద వుంది. ఈ యిన్సిడెంటును ఒక ఉదాహరణగా తీసుకొని మొత్తం పోలీసు వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రిగారు హోం మంత్రిగారు చర్య తీసుకుంటారా అని ప్రశ్నిస్తూ, దీనికి జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, ఈ రోజు 329 క్రింద తీసుకువచ్చిన ఈ సంఘటన పట్ల నేను చాలా విచారాన్ని వ్యక్తపరుస్తున్నాను. 13-8-1985 తేదీనాడు జంటనగరాలలో వున్నటువంటి షంషీర్ గంజ్ పోలీసు స్టేషనుకు చెంది

నటువంటి యిద్దరు కానిస్టేబుళ్లు కె. నాగేంద్ర, షేక్ ఖాజీవలీలు జరిపినటువంటి విషయాలు పోలీసు వ్యవస్థకే తలవంపు చర్య అని భావిస్తున్నాను. అయితే మేము మాటలు చెప్పి సభను సంతృప్తిపరచడానికి మాట్లాడడం లేదు. బాధతో ఆవేదనతో మాట్లాడుతున్నాను. ఇక్కడ చాలామంది న్యాయవాదులు వున్నారు. 1984లో ఒక కొత్త ఐపిసి చట్టం వచ్చింది. ఇప్పటివరకు మన రాష్ట్రములో ఎవ్వరు ఎవరి మీద కూడ దానిని వుపయోగించలేదు. నాగేంద్ర మీద సెక్షను 376 క్లాజు (2)(ఎ) ప్రకారము అంటే యిట్లా పోలీసుస్టేషనులో గాని పోలీసు స్టేషనులో గాని పోలీసుల చేతగాని మానభంగం జరుపబడి, మానభంగం జరిపించడానికి ప్రయత్నం చేసినా ఐపిసిలోని ఆ సెక్షను ప్రకారము - నాట్ లెస్ ద్యాన్ 10 యియర్స్ శిక్ష విధించడానికి వీలైనటువంటి సెక్షనును పెట్టి అతని మీద కేసు రిజిస్టరు చేసి బేడీలు వేసి జైలుకు తీసుకువెళ్లడం జరిగింది. ఈ విషయములో ఏ మాత్రం అజాగ్రత్త వహించలేదు. మామూలుగా వూరుకోలేదు. అతి కఠినమైనటువంటి సెక్షనును వుపయోగించి కనీసం పది సంవత్సరాలకు తక్కువ గాకుండా శిక్ష పడే విధంగా వ్యవహరించి యితర పోలీసులకు గాని యితరులు గాని యిలాంటి అత్యాచారాలు చేయడానికి ప్రయత్నం చేస్తే ప్రభుత్వం వూరుకోదు, కఠినమైనటువంటి చర్య తీసుకుంటుందని తెలుపడం అయింది. సభ్యుల ఆవేదనలో, ఆందోళనలో అర్థం వుంది. వారితో ఏకీభవిస్తు, యీ కానిస్టేబుల్ మీద కఠినమైనటువంటి చర్య తీసుకున్నాము. ఇక ముందు యిలాంటిది జరుగకుండా చూస్తామని మనవిచేస్తున్నాను.

Sri Md. Mukarramuddin : There are two issues. No. 1 is there was a circular issued as far back as 1978-1979 that not less than the rank of Assistant Commissioner or Dy. Commissioner of Police should call a lady to the police station and arrest her. In this case, what has happened is that the Assistant Commissioner of Police arrested the lady and handed her over to the constables knowing fully well that such things can happen. The Assistant Commissioner of Police is culpable for this offence No. 1. No. 2 : We know that the offence is culpable and the minium imprisonment has been prescribed. But in all cases usually what the police did was that they delay the filling of the charge-sheets and the hospital authorities will delay in sending the medical reports - all these things are happening. The police people also tamper the evidence. I came to know that the police people are pursuading the father of the girl not to give evidence and he was very much frightened. These things should be checked. These things are going unchecked. Unless Government takes stern action such offences will not come to an end.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి : అధ్యక్షా, ఈ క్వశ్చన్ వేసన తరువాత ఏలూరు పట్టణం సమీపాన ముగ్గురు యువతుల మానభంగం జరిగిన విషయం ఆలోచిస్తే, బహుశ ముఖ్యమంత్రి రామారావుగారు అర్ధరాత్రి ఆడపిల్లలు ధైర్యంగా పోవచ్చునని అన్నందుకు, వారు పోతున్నందుకు, వారికి యిలాంటిది జరుగుతున్నదేమో ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. బహుశ ముఖ్య మంత్రిగారు అలా అనకుండా వుండి వుంటే ఆడపడుచులు వారి జాగ్రత్తలో వారు వుండేవారు. ఇకముందు అయినా యిటువంటి సంఘటనలు జరుగకుండా చూడాలి. హోం మినిష్టరుగారికి విజ్ఞప్తి చేసేదేమంటే - ముఖ్యంగా డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్సులో సర్కిల్ యినస్పెక్టరు, సబినస్పెక్టరు లెవల్సులో వున్నవారు ఎక్కువగా యిలాంటి కార్యక్రమాలకు పాలుపడుతున్నారు. అక్కడి లాడ్జెస్‌లో అలాంటి వారికి రూమ్ వుంటుంది. మంత్రిగారు గమనించి అలాంటివి జరుగకుండా చూడాలి. పోలీసు డిపార్టుమెంటు కర్రతో కాదు ప్రవర్తించవలసింది, బుద్ధితో ప్రవర్తించాలని మంత్రి గారే అన్నారు. అలా బుద్ధితో ప్రవర్తించడానికి తగిన యినస్ట్రక్షన్సు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు : అధ్యక్షా, నిజామాబాదు జిల్లాలో ఒకతను అమ్మాయిని సైకిల్ పైన తీసుకుపోతుంటే అపుజేసి రేప్ చేసిన విషయం పేపర్లో వచ్చింది. అ విధంగా రోజురోజుకు పోలీసు శాఖల్లో అత్యాచారాలు పెరిగిపోతున్నవి. అ శాఖలో 1983 కంటే ముందున్న పరిస్థితిలో మార్పు రాలేదు. ఆనాటి ప్రభుత్వములో రమీజా బీ, షకీలా కేసులు జరిగాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పరిస్థితిలో మార్పు వస్తుందని అందరికి ఆశ వుండినది. కాని మార్పు రాలేదు. పోలీసు స్టేషన్సులో కానిస్టేబుళ్లు చేస్తున్నటువంటి అఘయిత్యాలకు కఠినమైనటువంటి చర్య తీసుకోవాలి. హోం మినిస్టరుగారు చాలా ఆవేదనతో అనేక రకాల యినస్ట్రక్షన్సు యిస్తున్నట్లు కన్పిస్తున్నది. కాని క్రింది లెవెలులో అవి అమలు జరుగడం లేదు. రేప్ చేసిన కానిస్టేబులును సస్పెండు చేసి అలాంటివి ముందు ముందు జరుగకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : అధ్యక్షా, హోం మినిస్టరుగారు గట్టిగా అసెంబ్లీలో జవాబు యివ్వడం జరుగుతుంది. కాని పోలీసు అధికారుల వద్ద గట్టిగా మాట్లాడుతున్నారా లేదా అనే అనుమానం వేస్తున్నది. ఎసిపిగారు ఆ అమ్మాయిని ప్రశ్నించి సరైన సమాధానం చెప్పలేదని పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్లమని ఇద్దరు పోలీసు

లకు అప్పగించారు. ఆమెను ఆడపోలీసువారికి ఎందుకు హ్యాండోవర్ చేయలేదు.
5-00 P.M ఇందులో ఒక పోలీసు కానిస్టేబులును సస్పెండ్ చేసామని చెప్పారు, కాని రెండవ కానిస్టేబులు మీద, ఎసిపిగారు మీద ఎందుకు చర్య తీసుకోలేదు?

శ్రీ వసంత నాగేశ్వరరావు : నేను ఇందాక చెప్పాను. చర్య తీసుకున్నాము మేము చాలా కఠినమైన చర్యలు తీసుకోవాలని అనుకొంటున్నాము. ఇటువంటి సందర్భాలలో. వ్యవస్థ మారుతూ ఉంది, ఇంకా పూర్తిగా మారలేదు. ఇటువంటివి ఇప్పుడే కాదు ఎప్పుడూ జరుగుతూ ఉన్నాయి ఇంతకు ముందెప్పుడూ ఐ.పి.సి సెక్షన్ 376 ఉపయోగించలేదు. ఇప్పుడు మేము ఉపయోగించాము. ఈ విధంగా చర్యలు తీసుకొంటున్నాము. మేము విశ్వప్రయత్నం చేస్తున్నాము. శ్రీ ముకరముద్దిన్‌గారు ఒక విషయం చెప్పారు. ఆమె తల్లిదండ్రులను సాక్ష్యం చెప్పకుండా చేయడానికి ప్రయత్నం చేస్తారేమోనని అన్నారు. అటువంటిది జరుగకుండా చూస్తాము. రెండవ పోలీసు కానిస్టేబులు మీద ఎందుకు చర్య తీసుకోలేదని అంటున్నారు, అతని ఇంక్రిమెంట్సును కట్ చేయడం జరిగింది. ఇకముందు ఇటువంటివి జరుగకుండా కఠినమైన చర్యలు తీసుకుంటాము. ఈ కేసులో ఎక్కడా లోపం జరుగలేదు, జరుగకుండా చూస్తాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి : ఈవిధంగా ఆడపడచులకు అన్యాయం జరగడం అవమానం. రక్షక భటులుగా ఉండవలసిన పోలీసువారు ఈ విధంగా ప్రవర్తించడం అమానుషమని మనవిచేస్తున్నాను. ఇందులో నిందితుడయిన కె. నాగేందర్‌ను అరెస్టుచేసి రిమాండుకు పంపించామని మంత్రిగారు చెబుతున్నారు. రెండవ పోలీసు కానిస్టేబులు కూడా ఆమెను అనుభవించడానికి తయారైనవాడే. కాని జనం గుమిగూడడంవల్ల అతనికి ఆ అవకాశం దొరకలేదు. ఒక పోలీసు అఘాయిత్యం చేస్తూ ఉంటే అతనిని పట్టుకొని అరెస్టుచేసి తీసుకొని పోవలసి ఉంది. ఆ రెండవ పోలీసు ఆవిధంగా చేయలేదు. కనుక అతనిని కూడా శిక్షించవలసిన అవసరం ఉంది. అతనికి ఇంక్రిమెంట్సు ఆపామని మంత్రిగారు అంటున్నారు. ఆ శిక్ష సరిపోదు. కనుక అతనిని కూడా వెంటనే సస్పెండు చేయాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : ఇదే ఎంత తీవ్రమైన విషయమో అందరికీ తెలుసు. కాని మంత్రిగారు తమ సమాధానంలో చాలా చల్లగా నీరు కారుస్తున్నారు. ఈ విషయంలో మంత్రిగారు అమావాస్య రోజు అర్ధరాత్రి పూట ఆడవేషం వేసుకొని ఒంటరిగా వెళ్ళి పరిస్థితి ఏవిధంగా ఉంటున్నదో చూసి సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఒకవేళ నేను ఆ విధంగా వెళితే చెంగారెడ్డి ఏమైనా చేస్తాదేమో

(నవ్వులు)

శ్రీ ఎ. నరేంద్ర : ఒక స్త్రీ మానంపోయింది, పోలీసులవల్ల కూడా రక్షణ లేదనే విషయంమీద చర్చిస్తున్న సందర్భంలో ఆషామాషీగా సమాధానం చెప్పడం కన్నా మరొక దౌర్భాగ్యపు పరిస్థితి లేదని మనవిచేస్తున్నాను. అక్కడ ఒక స్త్రీ మానం పోయింది, ఎవరివల్ల? ఏ మంత్రి అయితే సమాదానం చెబుతున్నారో ఆ మంత్రి శాఖలో ఉన్నటువంటి వ్యక్తులవల్ల. ఒక పోలీసు కానిస్టేబులుమీద చర్య తీసుకున్నామని చెబుతున్నారు గొప్పగా. కాని ఇంకొక వ్యక్తిమీద తీసుకున్న చర్య లేమిటి? ఆ రెండవ పోలీసు కానిస్టేబులు కూడా ఆమెను అనుభవించాలని ఉన్నట్లు తెలియడం లేదా? అర్ధరాత్రి దాటిపోయింది. అర్ధరాత్రి దాటిన తరువాత 18 సంవత్సరాల అమ్మాయిని ఎసిపి పోలీసు కానిస్టేబుల్సుకు ఏ విధంగా అప్పగించాడు. అది నేరం కాదా? ఆయన జీపులో ఆమెను తీసుకొని పోవలసి ఉంది. ఆయన తరువాత పోలీసు స్టేషనుకు పోయాడు. అటువంటి పరిస్థితిలో ఆమెను ఆటోలో కూర్చోబెట్టి ఎందుకు తీసుకొని పోవలసి వచ్చింది? ఆయనమీద ఏమి యాక్షను తీసుకున్నారు? రెండవ పోలీసు కానిస్టేబుల్‌కు ఇంక్రిమెంట్సు ఆపామని అంటున్నారు. ఇంక్రిమెంట్సు ఆపితే శిక్షించినట్లేనా? ఆ చర్య సరిపోతుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాత్రిపూట పోలీసులు, ఎసిపి, డిసిపిలు నగరం అంతా గస్తీ తిరుగుతున్నారు. ఎసిపిగారు ఆ వైపుకు వెళ్లేప్పటికి ఆ బీటు కానిస్టేబుల్సు ఇద్దరూ డ్యూటీలో ఉన్నారని తెలుసుకొనడం జరిగింది. అదే సమయంలో ఒక ఆటోలో ఒక బాలిక అనుమానాస్పద పరిస్థితులలో వట్టేపల్లి వైపు వెళుతూ ఉండడం ఆయన గమనించారు. ఆటోను ఆపి బాలికను ఆటో డ్రయివరును ప్రశ్నించగా వారు సరైన సమాధానం చెప్పలేక పోయారు. వారిని విచారించి, వారిపై అవసరమైన చర్య తీసుకొనడానికి వారిని ఆ సర్కిల్ ఇనస్పెక్టరు ముందు హాజరు పరచవలసిందిగా ఆదేశాలు ఇచ్చి ఇద్దరు బీటు కానిస్టేబుళ్లకు అప్పగించడం జరిగింది. ఆ బీటు కానిస్టేబుళ్లు ఆ ఆటోలో అక్కడినుంచి బయలుదేరారు. పోలీసు అసిస్టెంటు కమీషనరు అక్కడ ఇతర బీట్లను తనిఖీ చేయడానికి వెళ్లిపోయారు. తరువాత ఈ సంఘటన జరగడం ఆ స్థానిక ప్రజలు ఈ విషయాన్ని గమనించి గుమిగూడారు. తరువాత ఆ ఎసిపి తిరిగి అక్కడకు వచ్చేప్పటికి వీరందరూ అక్కడ ఉండడం చూసి విచారించి ఆ

పోలీసు కానిస్టేబులువల్ల తప్పు జరిగిందని తెలిసిన వెంటనే అతనిని అరెస్టుచేసి
6.00 P సంకెళ్ళువేసి పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్లి కేసు పెట్టడం జరిగింది ఇంకొక పోలీసు కానిస్టేబులు కూడా ఉన్నాడు కదా, అతని మీద ఎందుకు యాక్షను తీసుకోలేదని అంటున్నారు అతనికి ఇంక్రిమెంట్సు ఆపడం జరిగింది. ఇంతవరకు ఎప్పుడూ పోలీసులమీద పెట్టని కేసులు పెట్టి 10 సంవత్సరాలు శిక్ష పడే సెక్షన్సు పెట్టి చేస్తున్నాము. మేము ఎక్కడా లోపం చేయలేదని మనవిచేస్తున్నాను. పొరపాటు చేస్తే వెంటనే చర్య తీసుకున్నాము. మేము ఎన్ని చర్యలు తీసుకున్నా గౌరవనీయులైన సభ్యులు అభినందించకపోవడం విచారకరం.

(ఇంటరప్షన్)

నేను జరిగిన సంఘటనకు విచారం వ్యక్తం చేసాను. ఎవరినీ వదిలిపెట్టే సమస్యలేదు. మేము యాక్షను తీసుకున్నాము. ఇకముందు జరుగకుండా యాక్షను తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఏ. నరేంద్ర : ఒక కానిస్టేబుల్ రేప్ చేస్తుంటే రెండో కానిస్టేబుల్ చూస్తూ ఉన్నాడు - అది కూడా నేరమే కదా - అతని మీద కూడా చర్య తీసుకుని సస్పెండ్ చేయాలి అలాగే ఆ ఏ.సి.పి. మీద తీసుకోబోయే చర్య ఏమిటో కూడా చెప్పాలి

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : జరిగిన సంఘటన చాలా బాధాకరమైన సంఘటన. రెండో కానిస్టేబిలు పైన ఏ సి.పి పైన కూడా చర్య తీసుకుంటే - మళ్లీ ఏ కానిస్టేబిలు గానీ ఏ.సి.పి గానీ ఇటువంటి పనులు చేయరు. ఆ రెండవ కానిస్టేబులు మొదటివాడికి రక్షణగా బయట నిలబడి ఉన్నాడు - ఆయన పైన ఎందుకు చర్య తీసుకోరు? ఆయనను కూడా సస్పెండ్ చేస్తే ఇతరులు ఎవరూ ఇలాంటివి చేయకుండా ఉంటారు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి : ఆ రెండవ కానిస్టేబిలును మంత్రి రక్షించడం బాగా లేదు. ఆయన ఏమీ చేయలేదని మంత్రికి ఉన్న భావన మంచిది కాదు. అతను కూడా మొదటి కానిస్టేబిలు నాగేంద్ర కంటే ఎక్కువ తప్పు చేశాడు. రేప్ చేస్తుంటే చూస్తూ రెండు తుపాకులు పట్టుకొని నిలుచున్నాడు-అతను కూడా బాధ్యుడే - అతని పైన కూడా చర్య తీసుకోవాలి.

శ్రీ ఎమ్. బాగారెడ్డి : ఇంతవరకు ఏక్షను తీసుకున్నదానికి మంత్రికి ధన్య వాదాలు. ఇకముందు ఏక్షను తీసుకోవలసిన అవసరాలు ఎన్నో ఉన్నాయి. అందరికి తెలిసిన విషయమే - రమిజాబీ విషయంలో జరిగిన సంఘటనలలో ఎంతోమంది చనిపోయారు. ఎన్నో ఇళ్లు తగలబడిపోయాయి. ఏమీ దోషం చేయనివారు కూడా ప్రాణత్యాగాలు చేయవలసి వచ్చింది. హైదరాబాదులో కమ్యూనల్ పరిస్థితి తెలియనిది కాదు. అటువంటివి జరిగితే వాటిని వాడుకునేవారు ఉన్నారు. కమ్యూనల్ టెన్షన్ రాకుండా చూసేందుకు గౌరవసభ్యులు చెపుతున్నట్లు కఠినమైన చర్య తీసుకోవాలి. ఒక కానిస్టేబుల్ పైన చర్య తీసుకున్నారు - రెండవ కానిస్టేబుల్ ఎబేట్ చేస్తూ ఉన్నాడు కాబట్టి అతని పైన కూడా చర్య తీసుకోవాలి. ఏ.సి.పి బాధ్యత నిర్వహించాడా లేదా చూడండి - ఆయనపై చర్య తీసుకోవాలేమో చూడండి. ఇది చాలా సెన్సిటివ్ విషయం-మనం ఈ కేసు నిర్లక్ష్యం చేస్తే పెద్దదై ప్రమాదం తెచ్చి పెట్టే పరిస్థితి ఉంది.

శ్రీ సి హెచ్. విద్యాసాగర్‌రావు : చర్చను బట్టి చూస్తే స్పష్టంగా ఏ.సి.పి.కి రెండవ కానిస్టేబిలుకి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గానీ సంబంధం ఉంది : మంత్రి బేడీలు వేసి తీసుకువెళ్తాము, పది సంవత్సరాలు శిక్ష పడుతుంది అంటే అది వీరి చేతిలో లేదు ఈ రెండు విషయాలు చెపుతూ అసలు విషయం దాటవేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఏ.సి.పి పైన రెండవ కానిస్టేబిలు పైన చర్య తీసుకుంటారా లేదా చెప్పాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు : ప్రతిపక్ష నాయకులు బాగారెడ్డిగారు, ఎమ్‌ఐఎమ్ సభ్యులు, నరేంద్రగారు చాలా ఆవేదన వ్యక్తం చేశారు. సెన్సిటివ్ పాయింట్ కూడా చెప్పారు. దీనిని అంతా దృష్టిలో పెట్టుకుని రెండవ కానిస్టేబిలును కూడా సస్పెండు చేయడానికి అంగీకరిస్తున్నాను. ఏ.సి.పి పైన కూడా చర్య తీసుకునే విషయం కమీషనర్‌ను విచారించమని చెపుతాను.

Chairman : Now the other 329 notices and Calling Attentions noitces are postponed. All the papers that are to be laid and included in the Agenda are deemed to have been laid.

(See Appendix)

Now, I will take up non-official resolutions.

శ్రీ మహమ్మద్ రజబలీ : నా 329 మోషన్ ఒకటి ఉంది - అది ఏమి చేశారు?

చైర్మన్ : 329 వాయిదా వేశాము.

శ్రీ సి హెచ్. విద్యాసాగర్ రావు : కాల్ ఎటెన్షన్స్ సోమవారం తీసుకుంటారా? వాటికి ప్రయారిటీ ఇచ్చి తీసుకోవాలని కోరుతున్నాను.

చైర్మన్ : టరన్ ప్రకారం వస్తుంది we will consider

శ్రీ మహమ్మద్ రజబలీ : నా 329 చాలా ముఖ్యమైనది - వర్షాలు లేక పంటలు పాడైపోతున్న విషయం.

Chairman : We will put them on Tuesday,

## NON-OFFICIAL RESOLUTION

re : Rejection of the proposals of the State Government to set up heavy Industries such as Railway Coach Factory, Ordnance Factory, Atomic Power Plant etc.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి : అధ్యక్షా, రాష్ట్రంలోని లక్షలాది ప్రజల ఆవేదనను ఈ తీర్మానంద్వారా కేంద్ర ప్రభుత్వానికి తెలపాలనే ఉద్దేశంతో ఈ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజక్టు రావాలన్నా కూడా అనేక సంవత్సరాలు తీవ్రంగా పోరాడితే గానీ మంజూరు రాని పరిస్థితి - మంజూరు అయినా కూడా పూర్తి స్థాయికి నిర్మాణం జరగకపోవడం జరుగుతున్నవి. విశాఖ పట్టణం ఉక్కు కర్మాగారానికి అనేకమంది ప్రాణాలు అర్పిస్తే గానీ తెచ్చుకోలేకపోయాము. మెదక్‌లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేసిన తరువాత తమిళనాడుకు కొంత భాగం తరలించడం జరిగింది. ఏ ప్రాజెక్టు ప్రతిపాదన అయినా పంపిస్తే వాటికి కావలసిన అనేక ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ ఫెలిసిటీస్ రాష్ట్రప్రభుత్వం కల్పించినా ఆ ఫ్యాక్టరీలు ప్రారంభించబడక పోవడం జరుగుతున్నది. అల్యూమినా ఫ్యాక్టరీ విశాఖపట్టణంలో నిర్మించడానికి కావలసిన ముడిసరుకు నిక్షేపాలు ఉన్నా, పరిశీలించకుండా లేట్ చేసినందువల్ల కోట్ల రూపాయలు దాని నిర్మాణానికి అదనంగా ఖర్చు చేయవలసి వస్తున్నది.

దీనికి యిప్పటికి ఒక రూపం దిద్దుకోబోతున్నామనేది కాదు. నాగార్జున సాగర్‌లో న్యూక్లియర్ ప్రాజక్టు కోసం యెన్నో సౌకర్యాలు కల్పిస్తామని ప్రపంచంలోనే ఉత్తమ స్థాయికిప్రవేశం పెట్టిన దీనిని యిక్కడ నిర్మించకుండా మరొక

చోటుకు తరలించాలనే ప్రయత్నం మన దృష్టికి వస్తున్నది. దీనివల్ల మన రాష్ట్రానికి తీరని అన్యాయం జరగబోతుంది. దీనిని కూడా కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంక్షన్ చేసి నాగార్జునసాగర్‌లోనే నిర్మించవలసిన అవసరం ఉంది. ఎన్నో సంవత్సరాలుగా విశాఖపట్టణాన్ని ఫ్రి ట్రేడ్ జోన్‌గా చేయమని కోరుతు న్నాము. కాని దురదృష్టవశాత్తు సదుపాయాలు అయితే యిస్తున్నారు కాని కేంద్రం లోని పెద్దలు యీ నాటివరకు దీనికి అనుమతి యిచ్చిన పాపానపోలేదు. ఎక్కడినో ఈస్ట్ బెంగాల్‌లో గనీఖాన్ చౌదరిగారు తన జిల్లాలో తనకోసం అక్కడ ఫ్రీ జోన్ ఇచ్చినారు, కాని యిక్కడ మన రాష్ట్రానికి అన్ని హంగులు ఉన్నా కూడా ఆ విశాఖ పోర్టు ప్రాంతానికి ఫ్రి ట్రేడ్ జోన్ యివ్వకపోవడం వల్ల అక్కడ ఎల క్ట్రానిక్ పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి అవకాశం లేకుండా పోతోంది. మన నిరసనను యీ విధంగా తెలియజేయవలసి ఉంది. కేరళ, బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు కేటాయింపు చేసినప్పుడు మన రాష్ట్రానికి యివ్వకపోవడం సమంజసం కాదు. ఈ విషయం మనము కేంద్రానికి నిరసనను తెలియజేయాలి. తమకు తెలుసు కాజీపేటలో వేగన్ వర్క్‌షాప్ వస్తుందని అనుకున్నాము. కాని దీనిని యీ పంజాబ్‌కో తరలించినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధానమంత్రిగారు అక్కడ శంకుస్థాపన చేసి వారికి హామీ యిచ్చి ఆ పని ప్రారంభించినారు. ఇక్కడ యెన్నో వేలమందికి ఉద్యోగాలు కాజీపేట వర్క్‌షాప్ ద్వారా వస్తాయని మనము ఆశిస్తే దీనిని అక్కడకు తరలించడం వల్ల మనకు తీరని నష్టం జరుగుతుంది. ఇతర రాష్ట్రాలలో ఫ్యాక్టరీలు స్థాపించవద్దు అని మనము కోరడం లేదు, మన రాష్ట్రానికి రావలసిన ఫ్యాక్టరీలు రావాలి. తమకు తెలుసు రాయలసీమ యెంతో వెనుకబడి పోయి ఉంది. అక్కడ సరియైన నీటి వనరులు లేక కొంత యిబ్బందిపడుతూ ఉంటే యీనాడు ఒక ఫ్యాక్టరీ కూడా ప్రారంభించబడలేదు. అక్కడ పెద్దలు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్యగారు, శ్రీ విజయభాస్కర రెడ్డి గారు ఉన్నా కూడా కేంద్రం అక్కడ ఒక ప్రాజక్టు కూడా రాయలసీమకు కేంద్ర ప్రభుత్వం ద్వారా యెంత అన్యాయం జరుగుతున్నదో ఆలోచించాలి. ఒక విషయం గుర్తు చేస్తున్నాను. బాంబే హై నుంచి గేస్‌పైప్‌లైన్‌ను ఉత్తరప్రదేశ్‌కు తరలిస్తే అక్కడకు పైప్‌లైన్‌ను చేయగల్గిన వారు కేవలం మహారాష్ట్ర ప్రక్కనేఆదిలాబాద్ జిల్లాకు వీరు పైప్‌లైన్ వేయగల్గితే పెట్రోల్ కెమికల్ యిండస్ట్రీస్ యీ రాష్ట్రానికి వచ్చి ఉండేది. ఎంతో సుదీర్ఘ ప్రాంతానికి వారు పైప్‌లైన్ వేయగల్గిన నాడు యిక్కడ మాత్రం పైప్‌లైన్ వేయని విధానాన్ని మేము ఖండిస్తున్నాము. మిగతా థర్డ్ స్టేజ్‌లో మాత్రం కృష్ణా, గోదావరి బేసిన్ నుంచి పైప్‌లైన్ యీ రాష్ట్రానికి

వేస్తామని అప్పుడు మాత్రం వస్తుందని చెబితే కనీసం 15,20 సంవత్సరముల తర్వాత కూడా యీ పైప్‌లైను మన రాష్ట్రంలో రాని విధానం ఉంది. అందుకే యీ గేస్ పైప్ లైన్ విషయంలో ప్రాధాన్యత యిచ్చి కృష్ణా, గోదావరి బేసిన్ నుంచి పైప్ లైన్ హైదరాబాద్‌కు కలపవలసిన అవసరం ఉంది. మనకు యిక్కడ ప్రత్తి విపరీతంగా పండుతోంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం స్పిన్నింగ్ మిల్స్‌కు అనుమతి యివ్వడానికి మొండిచేయి చూపిస్తున్నది. తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా మధ్యప్రదేశ్‌లో ప్రయివేటు సెక్టార్‌కు కేంద్రం అనుమతి యివ్వడం జరుగుతోంది. మన రాష్ట్రానికి వచ్చేప్పటికి మొండి చేయి చూపుతున్నది. తాడిపత్రిలో కృష్ణా సిమెంట్ ఫ్యాక్టరీకి లైసెన్స్ యివ్వడం జరిగింది. కాని వారికి ఫైనాన్స్ రిలీజ్ చేయడం లేదు. స్పిన్నింగ్ మిల్స్‌కు ఐ.డి.బి.ఐ క్లియరెన్స్ యివ్వకుండా మొండి చెయ్యి చూపిస్తున్నది. ఈ రాష్ట్రంలో పండే పంటలు ఉపయోగించకోవడం రాష్ట్రంలో ఉన్న ముడి సరుకులు ఉపయోగించుకొని, కావలసిన ఫ్యాక్టరీల కోసం సంవత్సరాల కొలది ఎదురు చూడవలసిన దౌర్భాగ్య పరిస్థితి మన రాష్ట్రంలో వస్తున్నది. వీటికి క్లియరెన్స్ యివ్వడంలో లోపం జరగకుండా కేంద్ర ప్రభుత్వం చూడాలి. రైల్వే లైను విషయంలో మన రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం తమకు తెలుసు. నడికుడి బీబీనగర్ రైల్వే లైను ప్రారంభించినారు. అది యే నాటికి అవుతుందో తెలియదు. ఏ ఒక క్రొత్త లైను ఆంధ్రరాష్ట్రంలో ప్రారంభించలేదు. మన స్టేట్‌లో ఒక క్రొత్త జాతీయ రహదారి కూడా ప్రారంభింపబడ లేదు. విజయవాడ దగ్గర కృష్ణానది మీద 4 లైన్ల బ్రిడ్జి కోసం అడిగితే వారు 2 లైన్ల కోసం అనుమతి యిస్తే యీనాడు యే విధంగా మనకు మేలు జరుగుతున్నదో అందరికి తెలుసు. అందువల్ల మనందరం సమిష్టిగా మన రాష్ట్రాభివృద్ధి కోసం ఈ ఫ్యాక్టరీలన్నిటికి వెంటనే లైసెన్స్‌లు యివ్వాలని, అల్యూమినం ప్రాజక్టు వెంటనే చేపట్టాలని, నాగార్జునసాగర్‌లో న్యూక్లియర్ ప్రాజక్టును ప్రారంభించాలని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని అక్కడనే ప్రారంభించాలని, అదేవిధంగా పోలవరం జాతీయ ప్రాజక్టుగా వారు అనుమతిస్తే మనము ప్రపంచ బ్యాంక్ ద్వారా ఆర్థిక సహాయం తీసుకొనే అవకాశం ఉంది కనుక వెంటనే పోలవరం జాతీయ ప్రాజక్టు క్లియరెన్స్ యివ్వాలని కేంద్రాన్ని కోరాలని మనవిచేస్తున్నాను. తెలుగుగంగ పథకానికి వెంటనే వారు, క్లియరెన్స్ యిచ్చి ఉన్నట్లే పని యింకా తొందరగా జరిగే అవకాశం ఉండేది. ఆ విధంగా యిచ్చి ఉంటే మన.రాష్ట్రానికి ఈ చిక్కులు వచ్చి ఉండేవి కాదు. మన రాష్ట్రానికి తగిన పర్మిషను యిచ్చి పారిశ్రామికంగా అన్యాయం జరగకుండా కేంద్రం చూడవలసిన అవసరం ఉంది. నేను ప్రస్తుతం అమెండ్ మెంట్స్‌తో ప్రవేశ.

పెట్టినటువంటి ఈ తీర్మానాన్ని ప్రభుత్వం తప్పనిసరిగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి మన బాధలు, పనిపాటు లేనటువంటి నిరుద్యోగులకు కన్నీటి గాధ తెలియ జేయడం నా ఉద్దేశం కనుక దీనిని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

"This House expresses its unhappiness at the attitude of the Union Government in delaying and rejecting some proposals of the State Government to set up heavy Industries such as Ordinance Factory, Railway Coach Factory, Atomic Power Plant etc , inspite of the Assurance from the State Government to provide all the requisite infrastructural facilities and urges the Government to vigorously pursue its efforts in the early establishment of such central projects."

ఇది మన సభ్యులందరూ రాష్ట్రానికి సంబంధించిన విషయం కాబట్టి మనకు న్యాయం జరగడానికి ఈ తీర్మానాన్ని తప్పనిసరిగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసిందిగా కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి : అధ్యక్షా, యిది చాలా ముఖ్యమైన రిజల్యూషన్ అని నేను భావిస్తున్నాను. నా ఉద్దేశ్యంలో ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఉంటే మంచిగా ఉండేది అని భావిస్తున్నారు. రాష్ట్ర డెవలప్‌మెంట్ యిండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కాని అగ్రికల్చర్ డెవలప్‌మెంటు కాని యే డెవలప్‌మెంటు అయినా కేవలం ప్రభుత్వంలో ఉన్నటువంటి పార్టీ మీద వలి అని నేను అనుకోవడం లేదు. ఇక్కడ ప్రజలు అన్ని పార్టీలు ఈ రాష్ట్రాల యొక్క డెవలప్‌మెంట్‌ను కాంక్షిస్తున్నాయి. డెవలప్‌మెంట్ కొరకు కోఆపరేట్ చేయాలనుకుంటున్నాయి అని అనుకుంటున్నాను. అయితే డెవలప్‌మెంట్ యెట్లా సాధించాలి? ఒక రిజల్యూషన్ పాస్ చేయడంతోనే మన పని అయిపోయింది, మనము యిక యేమీ చేయవలసిన అవసరం లేదు, మనము రిజల్యూషన్ పాస్‌చేసి పంపిస్తున్నాము కదా అనుకుంటే సరిపోదు దీనికొరకు మనము చేయవలసిన కార్యక్రమాలు యెన్నో ఉన్నాయి. Nature is very kind for Andhra Pradesh మనకు రిసోర్సెస్ నీళ్లు కాని, మినరల్ కాని బొగ్గు కాని దక్షిణ భారతదేశంలో యే రాష్ట్రంలో లేనటువంటి ఖనిజాలు ఉన్నాయి. లైమ్‌స్టోన్ విషయం చూసుకుంటే మొత్తం భారతదేశంలో దొరికే మూడవ వంతు లైమ్‌స్టోన్ మన రాష్ట్రంలో ఉంది. నీళ్లు ఉన్నాయి. అన్నిటికంటే ఏసెట్ యేమిటంటే మనకు ఎలక్ట్రిసిటీ కూడా ఉంది. దానితో పాటు యేదైతే ఉందో అది మహా రాష్ట్రతో కంపేర్ చేసుకుంటే చాలా ఇనిషిటెన్స్ డెవ్ లేబర్ ఉంది, ఇవన్నీ కూడా మనము యెట్లా వాడుకోవాలనేది మనందరం కలిసి ఆలోచించవలసిన విషయం అని భావిస్తున్నాను. నేనొక విషయం ప్రభుత్వ దృష్టికి తేదలచుకుంటున్నాను.

రెండు సంవత్సరముల క్రితం కేంద్ర యిండస్ట్రియల్ మంత్రి తివారీగారు ఇప్పుడు ఆయన యు.పి. ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారు వచ్చినప్పుడు నేను వారికి టీకి పిలిచినాను. వారొక మాట అన్నారు. మీ ప్రభుత్వం పోయిన తర్వాత మా తల నొప్పి తక్కువ అయిందని అన్నారు. ఎందుకు తక్కువ అయిందని అన్నాను.

کوئی بھی اگر تکلیف دینے والا نہیں ہے۔
گھڑی گھڑی بھرنے والا نہیں ہے۔
روز روز ستانے والا نہیں ہے اب ہم
منرے میں ہیں آندھرا پردیش سے۔
کیونکہ کوئی ستانے والا آدمی نہیں ہے۔
تو میں نے کہا کہ یہ ہماری بدقسمتی ہے۔
ہمارے منسٹرس سے کیونکہ کہ برابر
ستائیں نہیں تو ستانے کی ذمہ داری ہم پر
عائد ہوتی ہے۔

అంటే పర్స్యూ చేయవలసిన బాధ్యత మనపైన ఉన్నదని మనవిచేస్తు న్నాను. కొన్ని సజెషన్సు నేను హనెస్టుగా, సిన్సియర్‌గా ప్రభుత్వానికి మనవిచేయ దలచుకున్నాను. రాష్ట్రానికి ఏదైనా ఇండస్ట్రీ కావాలంటే రాష్ట్ర ప్రభుత్వము నుంచి కూడా కొంత కంట్రిబ్యూషను కావాలి. ఎలక్ట్రిసిటీ, భూమి, నీరు మనం యివ్వ వలసి ఉంటుంది. సెంట్రలు సెక్టారుకు రావలసి ఉన్న ఇండస్ట్రీస్‌ను చేపట్టాలి. ఈ ఇండస్ట్రీస్ రెండు పద్ధతులుగా డెవలప్ చేయవలసి ఉంటుంది. ఉన్న ఇండస్ట్రీ స్‌ను ఎక్స్‌పాన్షన్ చేసుకుంటూ, తరువాత రావలసినటువంటి క్రొత్త ఇండస్ట్రీస్ తెచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. మన రాష్ట్రానికి ఎన్నో ఇండస్ట్రీస్ రావలసి ఉన్నవి రాలేదు అంటే వాటి కోసము మనము అంతా స్ట్రగల్ చేయాలి. ఎక్కడ ఏమి జరుగుతున్నదో తెలుసుకోవాలి. నేను ఇండస్ట్రీ మినిష్ట రుగా ఉన్నప్పుడు ఒక పద్ధతి అవలంబించేవాడిని, సెంట్రల్ సెక్టారులో ఉన్న అధికారులను టీ మీద పిలిపించి ఎక్స్‌పెన్షన్ స్కీమ్సు ఏమేమి ఉన్నాయి? మీ ఎంప్లాయిమెంటు పొటెన్షియల్ ఏమిటి అనే విషయం కనుకుని వారికి ఏమైనా హర్డిల్స్ ఉంటే అవి తెలుసుకుని సెంట్రల్‌కు పోయి అక్కడ ఈ సంగతులు అన్నీ కూడా ఇండస్ట్రీ మినిష్టరుకు వివరిస్తూ ఉండేవాడిని. మీరు కూడా పిలవండి.

టీ మీద కాకపోయినా వారిని ఊరికే పిలిచి ఈ విషయాలన్నీ చర్చించండి. హిందూస్థాన్ కేబుల్స్ గురించి 1981 సంవత్సరములో ఇండస్ట్రీస్ మినిష్టరు తివారీగారు ఇక్కడ ఫౌండేషను స్టోను వేశారు. అది రు. 100 కోట్లు ఎక్స్పెండెచరు గల ఫ్యాక్టరీ దానికి ఫైనాన్స్ ఉన్నాయి. ఫౌండేషను స్టోను వేసిన తరువాత ఇప్పటి వరకు ఏమీ కాలేదు. అది ఎందుకు అట్లాగ అయిందో ఎప్పుడైనా సెంట్రల్‌తో ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్చించిందా? దీని గురించి ప్రభుత్వం ఒక్కనాడైనా ఆలోచించిందా? చర్చించవచ్చు కదా, ఇప్పుడైనా పోయి సెంట్రలుతో చర్చించండి. బి హెచ్ ఇ యల్, యచ్‌యంటి ఇండస్ట్రీస్ ఉన్నాయి. దీనికి బాధ్యత అందరూ వహించవలసి ఉంటుంది. రాష్ట్రప్రభుత్వము ఒక పోస్టాఫీసులాగ పని చేస్తే ఎట్లాగు? కేంద్ర ప్రభుత్వము డబ్బు యివ్వలేదని చెబితే సరిపోదు. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వము ఒక కన్‌స్ట్రక్టివ్ ప్రోగ్రాము తీసుకుని ఆవిధంగా వ్యవహరించాలి. మా అపొజిషను కోఆపరేషను తీసుకోండి. ఎప్పుడైనా మన రాష్ట్రములో పరిశ్రమలు ఇతర రాష్ట్రములలోని వాటితో పోల్చి ఎంత తక్కువగా ఉన్నాయో లెక్క అడిగారా? నేను ఇండస్ట్రీస్ మినిష్టరుగా ఉన్నప్పుడు అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలిసి ఎన్నో రాష్ట్రాలలో ఆర్డినెన్సు ఫ్యాక్టరీలు ఉన్నాయి, మా రాష్ట్రములో లేదు అని చెప్పేవాడిని. ఆమె దయవలన ఆర్డినెన్సు ఫ్యాక్టరీ 500 కోట్ల రూపాయలతో వచ్చినది. తరువాత దాని ఇంజను పోర్షను తమిళనాడుకు పోయిందని ప్రభుత్వం చెబుతున్నది దీని విషయంలో రష్యన్ ఎక్స్‌పర్టు వచ్చి ఇంజను విభాగం మాన్యు ఫ్యాక్చరింగు మద్రాసులో ఉంది కాబట్టి రెండు చోట్ల అయితే ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి ఇక్కడ వేరే ఓపెన్ చేయడం ఎందుకు అని రష్యన్ ఎక్స్‌పర్టు అభిప్రాయం యివ్వడంతో మద్రాసుకు ఇంజను విభాగాన్ని తరలించారు. దీనికి సబ్‌స్టిట్యూట్ చేస్తామని అప్పటి ఇండస్ట్రీ మినిష్టరుగారు ప్రోమిస్ చేశారు. రాష్ట్రానికి రావలసినటువంటి ఇండస్ట్రీస్ విషయములో మనం పర్స్యూ చేయవలసిన బాధ్యత ఉంది. అటువంటి కార్యక్రమాలకు ప్రభుత్వముతో పాటు ప్రతిపక్షాలు కూడా కోఆపరేట్ చేస్తాయని మనవిచేస్తున్నాను.

మన రాష్ట్రానికి ఉన్న రెసొర్సెస్‌ను పెంచుకోవాలి. ఎన్నో ఇండస్ట్రీస్ మన రాష్ట్రములో ప్రయివేటు సెక్టారులోను, పబ్లిక్ సెక్టారులోను ఉన్నాయి. కాని వీటి హెడ్ ఆఫీసులు మాత్రము కలకత్తాలోను, జైపూర్‌లోను ఉంటాయి. ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సు ఆయా రాష్ట్రాలలో కడతారు. ఇండస్ట్రీస్ మన రాష్ట్ర

ములో ఉంటాయి. మనకు రావలసినటువంటి టాక్సెస్ మనకు రాకుండా పోతాయి. నేను మినిష్టరుగా ఉన్నప్పుడు ఈ విషయములో వారికి నోటీసులు యిచ్చాను. కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రలకు కావలసినటువంటి ఇండస్ట్రిస్ వస్తున్నాయి, దానికి కారణాలు ఏమిటో వారికే తెలుసు. మనకు రావలసినటువంటి సేల్సుటాక్సు ఇన్‌కంటాక్సు రాకుండా పోతే ఒక ఆర్డరు యిచ్చాను. ఆ ఆర్డరు ఏమిటంటే మన రాష్ట్రములో ఉన్నటువంటి వస్తువులు కొనాలి, మన రాష్ట్రంలో దొరకకపోతేనే బయట రాష్ట్రలలో కొనాలని నేను ఒక ఆర్డరు యిస్తే మహారాష్ట్ర స్టేట్ అప్పటి చీఫ్ మినిష్టరు శ్రీ అంతూలే నేను బొంబాయి వెళ్లినప్పుడు మీరు నాతో ఇటువంటి ఆర్డరు యిస్తే ఇండియా పాకిస్తాన్ అనిమీ ఉద్దేశ్యమా? నేను మీ రాష్ట్రము పైనాన్షియల్‌గా సౌండ్‌గా ఉన్న రాష్ట్రము అని మా రిసోర్సెస్ పెంచుకోవలసిన అవసరం ఉంటే అని అంతూలే గారికి చెప్పాను. ఇక్కడ నుంచి ఇతర రాష్ట్రలకు సేల్సుటాక్సు పోతున్నది. మీరు అధికారములోనికి వచ్చి రెండు మూడు సంవత్సరాలు అయినది కదా, ఎప్పుడైనా అపొజిషను లీడర్సును పిలిచి ఇండస్ట్రీస్ విషయంలో చర్చించి మా సలహాలు ఏమైనా తీసుకున్నారా మమ్ములన్ని ఎప్పుడైనా అడిగారా? మీరు చర్చించి ఎప్పుడూ కూడా మిమ్ములన్ని అడిగిన పాపాన పోలేదు. రాష్ట్రఅభివృద్ధికి పారిశ్రామీకరణ కాకూడదనే విషయం ఎవరికీ లేదని మనవిచేస్తున్నాను. మంచి వాతావరణం క్రియేట్ చేసి రాష్ట్రన్ని అభివృద్ధి చేయవలసిందిగా అందుకు ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. మన రాష్ట్రములో బొగ్గు గనులు, ఎలక్ట్రిసిటీ, రా మెటరీయల్స్ ఎక్కువగా ఉన్నవి. వీటికి సంబంధించి ఇండస్ట్రీస్ పెట్టుకుంటామంటే లైసెన్సులు యివ్వడంలో ఎవరు అడ్డు వడుతున్నారు? ప్రతి రెండు మూడు నెలలకు అధికారులతో సమావేశమై చర్చించాలి. కేవలం అధికారుల మీద ఆధారపడితే కాదు. నిర్ణయం తీసుకునే బాధ్యత మనపైన అధికారులపైన ఉంటుందని మనవిచేస్తున్నాను మన రాష్ట్రనికి ఎటువంటి సహాయం రావడం లేదని అంటున్నారు. అనంతపురం, ఆదిలాబాదు, మెదక్, శ్రీకాకుళం జిల్లాలకు న్యూక్లియర ప్లాంటులు శాంక్షను చేస్తూ 200 కోట్ల రూపాయలు ఈ ఇండస్ట్రిస్‌కు క్రియేట్ చేసేందుకు యిచ్చారు. రాం కె వేషా, జయభారత్ రెడ్డి, తాతారావుగారితో ఒక కమిటీని వేసి ఆ కమిటీ ఈ ప్రాంతాలు తిరిగి 36,000 మందికి ఎంప్లాయిమెంటు అవకాశం ఉంటుందని చెప్పారు.

అటువంటి స్కీము తయారైన తరువాత దాని క్రింద కొందరు ఆఫీసర్లను కూడా ఎపాయింట్ చేయడం జరిగింది. నేను మెదక్ జిల్లాలో చూచాను. ఒక్కొక్క

ప్లేస్‌లో 800 ఎకరాలు భూమిని కూడా ఎక్వైర్ చేశారు. వారికి పేమెంట్ కూడా చేశారు. నలుగురు అసిస్టెంట్ డైరెక్టర్లను కూడా ఎపాయింట్ చేశారు. మరి ఏ కారణంవల్లనో, ఏ రాజకీయమో, మెదక్‌లో డ్రాపు చేశారు. నేను జెడ్.పి.లో రెజొల్యూషన్ కూడా పాస్ చేయించాము. దానికి ప్రభుత్వం నుండి కారణాలు ఏమీ రాలేదు. ఆదిలాబాదు సెలెక్టు చేశారు. సంతోషమే. మాకు అభ్యంతరం ఏమీ లేదు. రాష్ట్రములో వెనుకబడిన ఏ జిల్లా అయినా డెవెలెప్ అవుతున్నదంటే సంతోష కరమైన విషయమే. ఏదయినా సెంట్రల్ నుండి ఆగిపోతే ఎందుకు ఆగిపోయిందో సభ్యులకు తెలియజేయాలి. మా సహకారం తీసుకోవాలి. అనంతపురంలో 36 వేల ఉద్యోగాలు వస్తాయంటే మంచిదే. చెడ్డదని నేను అనను. అనంతపురంలో న్యూక్లి యస్ ప్లాంట్ వచ్చి, 10–20 యాన్సిలరీస్ శ్రీకాకుళంలో వచ్చినా, మెదక్‌లో వచ్చినా, ఆదిలాబాదులో వచ్చినా చెడ్డ విషయమని నేను అనను. తప్పకుండా రావలసిందే. అటువంటి వాతావరణం క్రియేట్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. రెజొల్యూషన్ పాస్ చేశాము, మా బాధ్యత అయిపోయిందని అనుకోవడం బాగులేదు. ముఖ్యంగా రెజొల్యూషన్ వల్ల వచ్చే లాభం ఏమీ లేదు. అందరమూ కలిసి ప్రయత్నం చేయాలి. ఈ రెజొల్యూషన్ వల్ల సభ అభిప్రాయాన్ని తెలుపుతాము మనకిప్పుడు కేంద్రంతో మంచి సంబంధాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యమంత్రి గారి ఆలోచన కూడా అదే వుందని నేను అనుకొంటాను. ఎక్కువ అవకాశాలు తీసుకొని ఎక్కువ పరిశ్రమలు తెచ్చుకోడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

అన్నిటికంటే పెద్ద పరిశ్రమ స్టీలు ప్లాంటు వచ్చింది. 3,500 కోట్లు విలువ కలిగిన పరిశ్రమ అది. పది సంవత్సరాలు ఇంకా ప్రయత్నం చేసినా అంత పెద్ద పరిశ్రమ రాదు. లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వున్నాయి అక్కడ. అయితే యాన్సిలరీస్ విషయంలో ఏమి చేస్తున్నారు? నేను పరిశ్రమల ఆఫీసర్లను, ఇంజ నీర్లను రూర్‌కేలా, దుర్గాపూర్, భిలాయికి పంపి, అక్కడ యాన్సిలరీస్ ఎట్లా వున్నాయి? ఎట్లా స్టార్టు అయినాయి? వాటి ఎస్టిమేట్స్ ఎంత? ఎంటర్‌ప్రెన్యూర్ ఎంత ఇవ్వాలి వీటి అన్నిటిపైన ఒక బుక్‌లెట్ తయారుచేసి వుంటిని. విశాఖపట్ట ణంలో వచ్చిన స్టీలు ప్లాంటు కొరకు ఎన్ని యాన్సిలరీలు తయారు చేయాలో బుక్ లెట్ క్రింద వుంది. దానిని గౌరవ సభ్యులకు ఇస్తే మన రాష్ట్రములో వున్న చిన్న చిన్న ఇండస్ట్రియలిస్టులకు ఉపయోగకరంగా వుంటుంది. దరఖాస్తు ఎలా పెట్టుకో

వాలో తెలుస్తుంది. లేకపోతే ఎవరో బయట నుండి వచ్చి ఇక్కడ యాన్సిలరీస్‌ను పెట్టడానికి వీలు ఏర్పడుతుంది. వేరే రాష్ట్రాల వారికి యిచ్చే బదులు, మన రాష్ట్రం వారికి ఇస్తే ఎంప్లాయిమెంటుకు అవకాశాలుంటాయి. దీనికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

స్టీలు ఫ్యాక్టరీ కంప్లీటు అయిన తరువాత, దానికి నీరు యిచ్చే బాధ్యతమన దున్నది. దీనికి ఈ సంవత్సరం 12 కోట్లు రూపాయలు పెడుతున్నాము. ఇంకా 100 కోట్లు కావలెను. ఎట్లా చేకూర్చుతాము? స్టీలు ప్లాంటు పూర్తి అయి ఆపరేషన్‌లో ఎచ్చేటప్పటికి నీరు యిచ్చే పరిస్థితిలో మనం లేమని అంటే ఎంత అధ్వాన్నంగా వుంటుందో ఆలోచించండి. దానికి ఏమి చేస్తున్నారు? ఏలేరు ప్రోజెక్టుకు రు. 10-12 కోట్లు ఎరియర్స్ వారికి యిచ్చివుంటే వుండవచ్చు. కాని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వుంటుంది చేతులు ముడుచుకొని ఇంజనీర్సు అక్కడ వుండాలి, డబ్బు లేకపోతే, కేవలం కేంద్రాన్ని తిట్టినంత మాత్రమున లాభం వుండదు. దీనిని ఆలోచించవలసిన ఆవసరం వుంది. ప్రాజెక్టులను ఉపయోగించు కోవాలి. ఒక సామాన్య మానవుడికి యాన్సిలరీస్ పెట్టే విషయంలో తగిన నాలెడ్జి సంపాదించేటందుకు తగిన స్కీములు తయారుచేసి, అందుకు శాసనసభ్యులను ఇన్‌వాల్వు అయ్యేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది.

లైంస్టోన్ విషయంలో మన రాష్ట్రములో ఎక్కువ అవకాశాలు వున్నాయి. ముఖ్యంగా ఇవన్నీ కావలసినది మనుషులకు. మనది అగ్రికల్చరల్ స్టేట్. ఇక్కడ ఆగ్రో పరిశ్రమలను ఎక్కువగా పెడితేనే మన ప్రాబ్లం సాల్వు కాదు.

కేంద్రం ఎక్స్‌పోర్టు కొరకు లిబరలైజుడు స్కీములను తీసుకొంది. హైదరాబాదులో ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్ట్ చేస్తున్నదని ఈ మధ్యన ఎం.పి.లు ప్రయిమినిష్టరును కలిసినపుడు, వారు చెప్పినట్లు పేపర్లో వచ్చింది. ఇక్కడ అక్టోబరు, నుండి ఇతర దేశాలకు కార్గో ఫ్లయిట్ పోతుందని అంటున్నారు. అయితే అది ఎట్లా వాడుకుంటారో నేను చెబుతాను. నేను ఇక్కడ నుండి స్టడీ చేయడానికి అరబ్ దేశాలతో, ఇతర దేశాలలో అక్కడ రేట్లు ఎలా వున్నాయో చూచివచ్చాను. అక్కడ ధరలు విపరీతంగా వున్నాయి. తెల్లఉల్లిపాయలు కె.జి. రు. 70-80 లు వుంది. ఇక్కడ మనం క్వింటాల్ రు. 70 లకు అమ్ముతాము. పండ్లు, కూరగాయలు, చికెన్, మాంసం ఇక్కడ నుండి ఎక్స్‌పోర్టు చేసి, చాలా సంపాదించే అవకాశము వుంది.